

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 354, పేజీలు : 10+4 వెల : 6.50



నేటి నుంచి జెఇఇ మెయిన్ పరీక్షలు

నేడు కొండగట్టుకు పవన్ కల్యాణ్

3లో





## వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

### కొలువులకు భారీగా కోత పెట్టిన బడా సంస్థలు

### అమెజాన్ నుంచి 18 వేలు, గూగుల్ ఆల్ఫాబెట్ నుంచి 12 వేల మంది తొలగింపు

### అదే బాటలో మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, మెటా

**హైదరాబాద్, జనవరి 23:** ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలన్నీ కూడబలుక్కున్నట్లుగా తమ ఉద్యోగులకు షాకిస్తున్నాయి. ఇ కామర్స్ దిగ్గజం అమెజాన్ మొదలుకొని గూగుల్, మైక్రోసాఫ్ట్‌లాంటి టెక్ కంపెనీలు భారీగా ఉద్యోగుల తొలగింపును ప్రకటిస్తున్నాయి. దాంతో, ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. తమ సంస్థ నుంచి 18,000మందిని తొలగిస్తున్నట్లు అమెజాన్ ఇటీవలే ప్రకటించింది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ నుంచి 12,000 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇప్పటికే 11,000మందిని తొలగించింది. ఆ సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఇది 13 శాతానికి సమానం. ఈ తొలగింపులు అమెరికాలో వెంటనే అమల్లోకి వచ్చాయి. మిగతా దేశాల్లో మాత్రం స్థానిక చట్టాల ప్రకారం తీసివేతలుంటాయని చెబుతున్నారు. ఐటి దిగ్గజం మైక్రోసాఫ్ట్ 10,000మంది ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. అయితే, వారందరినీ ఒక్కసారే తొలగించకుండా దశలవారీగా ≫2

# రాజ్, ప్రగతి భవన్ల మధ్య మరింత దూరం!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** రాజ్‌భవన్‌కు, ముఖ్యమంత్రికార్యాలయానికి మధ్య దూరం పెరిగిందా? గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎడ మొహం, పెడమొహంగానే ఉంటున్నారా? ఇద్దరి మధ్య విభేదాలు ముదురుతున్నాయా? రోజురోజుకూ గ్యాప్ పెరుగుతోందా? తాజా పరిణామాలు చూస్తే అవుననే అనిపిస్తోంది. గణతంత్ర వేడుకలపై ఇప్పటి వరకు రాజ్‌భవన్‌కు ప్రభుత్వం సమాచారం ఇవ్వలేదు. దీంతో గవర్నర్ తమిళిసై ఈసారి కూడా రాజ్‌భవన్‌లోనే రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహించాలని భావిస్తున్నారు. రాజ్‌భవన్‌లో ఉదయం జెండా ఆవిష్కరణ, సాయంత్రం ఎట్ హోమ్ నిర్వహించేందుకు గవర్నర్ సన్నద్ధమయ్యారు. గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్ మధ్య విభేదాలు ముదురుతున్నట్లే కనిపిస్తోందని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

- గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్ మధ్య పెరుగుతున్న అంతరం
- ఈసారి కూడా రాజ్‌భవన్‌లోనే రిపబ్లిక్ డే వేడుకలు
- ఉదయం జెండా ఆవిష్కరణ, సాయంత్రం ఎట్ హోమ్
- గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు!

గత ఏడాది రాజ్‌భవన్‌లో జరిగిన 73వ గణతంత్ర వేడుకలకు కెసిఆర్ హాజరు కాలేదు. ప్రగతి భవన్‌లోనే ఉన్నప్పటికీ కూతవేటు దూరంలోని రాజ్‌భవన్‌కు రాకపోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. కెసిఆర్ ప్రగతి భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లోని అమర జవానుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఈసారి కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యేలా ఉంది. ఫిబ్రవరి 3 నుంచి అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించే అవకాశం లేదు. 2022లో కూడా బడ్జెట్ సెషన్ ప్రారంభంలో గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసగించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించలేదు. ఈసారి కూడా గవర్నర్ అసెంబ్లీకి వచ్చే అవకాశం లేదు. గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.
సికింద్రాబాద్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిశీలించే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడంతో గత రెండేళ్లుగా తెలంగాణ సిఎం కెసిఆర్,గవర్నర్ తమిళసై సౌందరాజన్ మధ్య వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. జనవరి 26. ఏ రాష్ట్రమైనా గవర్నర్ సెరిమోనియల్ పరేడ్‌ను పరిశీలించడం, ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం రోజున ముఖ్యమంత్రి గౌరవ వందనాన్ని స్వీకరించడం ఆనవాయితీగా ఉంది. అయితే ఇతర రాష్ట్రాల్లో అలాంటి ఆంక్షలు లేనప్పటికీ ఒమిక్రాన్ భయం కారణంగా కోవిడ్-19 ≫2




## హైదరాబాద్‌లో 'అమెజాన్ ఎయిర్' సేవలు

### ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 23,ప్రభాతవర్త:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో ఆమెజాన్ ఎయిర్ సేవలు ప్రారంభించింది. ఇందులో భాగంగా వస్తువులను త్వరగా డెలివరీ చేయడానికి గానూ కార్గో విమానాలను వినియోగించుకోనుంది. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ఈసేవలను అమెజాన్ ప్రారంభించింది. ఈసందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ 'అమెజాన్ ప్రపంచపు అతిపెద్ద ప్రాంగణానికి హైదరాబాద్ కేంద్రం. ఆమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి 4.4 బిలియన్ డాలర్లు ఇక్కడే పెడుతుంది. ఆసియాలోనే అతిపెద్ద లాజిస్టిక్ కేంద్రం కూడా హైదరాబాద్‌లోనే ఉంది. ఉత్తర అమెరికా, ఐరాపా అవతల అమెజాన్ ఎయిర్‌ను భారత్‌లో ప్రారంభించడం.. అందుకు హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకోవడం సంతోషంగాఉంది. హైదరాబాద్‌తో ≫2

## ప్రభుత్వ ఉద్యోగులకు 2.73% డిఎ పెంపు

2లో

# 27 నుంచి టీచర్ల బదలీలు



### ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం

### 36 రోజుల పాటు కొనసాగింపు

### షెడ్యూలు ప్రకటించిన పాఠశాల విద్యాశాఖ

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదలైంది. ఈనెల27 నుంచి బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 4తో ప్రక్రియ ముగియనుంది. మొత్తంగా 36 రోజులపాటు బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాలవిద్యాశాఖ సోమవారం జారీ చేసింది. సంక్రాంతి పండుగ రోజున ఉపాధ్యాయ సంఘాలతో మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులపై చర్చించిన సంగతి తెలిసిందే. ఒకటి, రెండు రోజుల్లో ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. మీటింగ్ జరిగిన తరువాత 8 రోజులకు షెడ్యూల్‌ను విడుదల చేశారు. జనవరి 27న అన్ని కేటగిరీలకు చెందిన ఖాళీలు, సీనియారిటీ లిస్టు ప్రకటిస్తారు. జనవరి 28 నుంచి 30 వరకు బదలీల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. ఇందుకు సంబంధించిన హార్డ్ కాపీలను జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 లోపు సంబంధిత అధికారులకు సమర్పించాలి. దరఖాస్తుల హార్డ్ కాఫీలను సంబంధిత అధికారులు(ఎంఈవోలు) పరిశీలించి ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు డీఈవోలకు సమర్పిస్తారు. ఫిబ్రవరి 7న డీఈవో, ఆర్‌జేడీ వెబ్‌సైట్లలో బదలీ పాయింట్లతో ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాలను మరియు పదోనన్నతుల సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. ఫిబ్రవరి 8 నుంచి 10 వరకు ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 11, 12 తేదిల్లో తుది సీనియారిటీ జాబితాలను, ప్రధానోపాధ్యాయుల బదలీలకు వెబ్ ఆప్షన్ల నమోదకు అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 13న మల్టీజోన్‌లో ప్రధానోపాధ్యాయులు వెబ్ ఆప్షన్లకు ఎడిటింగ్‌కు అవకాశం కల్పిస్తారు. ఫిబ్రవరి 14న ఆర్‌జేడీలతో ప్రధానోపాధ్యాయుల బదలీల ఉత్తర్వులు విడుదల. ఫిబ్రవరి 15న బదలీల అనంతరం మిగిలిన ఖాళీల ప్రకటన. ఫిబ్రవరి 16 నుంచి 18 వరకు అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్స్‌కు ప్రభుత్వ జిల్లాపరిషత్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పదోన్నతుల కౌన్సెలింగ్. ఫిబ్రవరి 19, 20 తేదిల్లో సబ్జెక్ట్ వారీగా స్కూల్‌అసిస్టెంట్స్ ఖాళీల ప్రకటన మరియు బదలీ ఆప్షన్స్ నమోదు.
ఫిబ్రవరి 21న ఆప్షన్ల సవరణకు అవకాశం. ఫిబ్రవరి 22, 23 తేదిల్లో ≫2



## అండమాన్ దీవులకు వీరుల పేర్లు

### నామకరణం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం అండమాన్ నికోబార్‌లోని 21 దీవులకు పేర్లు పెట్టారు. 21 మంది పరమ్‌వీర్ చక్ర గ్రహీతల పేర్లు వీటికి పెట్టారు. పరాక్రమ్ దివస్‌ను పురస్కరించుకొని పేర్లు లేని వాటికి తాజాగా పేర్లు పెట్టారు. అలాగే నేతాజీ గౌరవార్థం ఒకజాతీయ స్మారకం నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు. ఈ అండమాన్ గడ్డ మీదే మొదటిసారి మన త్రివర్ణపతాకం రెపరెపలాడింది. స్వతంత్ర భారత్‌కు చెందిన ప్రభుత్వం మొదట ఇక్కడే ఏర్పాటైంది. సోమవారం నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జయంతి. ఈ రోజును దేశం పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తోంది. ఈ 21 మందికి దేశమే అన్నింటికంటే ముఖ్యం. ఈ పేర్లు పెట్టడం ద్వారా వారి తీర్మానం ఎప్పటికీ నిలిచిపోయింది. అలాగే అండమాన్ ≫2

# ముంచుకొస్తున్న విద్యుత్ ముప్పు!

### గరిష్ట స్థాయికి విద్యుత్ డిమాండ్

### వేసవిలో 240 గిగావాట్లకు చేరుకునే అవకాశం



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ మళ్లీ రికార్డు స్థాయికి పెరగడంతో, తమ మొత్తం అవసరాల్లో 6 శాతం వరకూ బొగ్గును దిగుమతి చేసుకుని నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలను (జెన్‌కో) ఆదేశించింది. 6శాతం దిగుమతి చేసుకున్న బొగ్గును వినియోగించే విషయంలో ఈ ఆదేశాలను పాటించని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు దేశీయ బొగ్గు సరఫరా చేసే విషయంలో నియంత్రణ (ప్రొ రేటా) ప్రాతిపదికన పరిమితం చేయాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ప్రస్తుతం బొగ్గు కంపెనీలు, పవర్ ప్లాంట్ల వద్ద తగినంత బొగ్గు స్టాక్ ఉంది. అయితే విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఇది మరింత పెరగనున్న దృష్ట్యా, అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు అడుగంటి సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉందని గుర్తించిన విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది మే 5వ తేదీన దేశంలో విద్యుత్ డిమాండ్ అకస్మాత్తుగా పెరిగిపోయి, థర్మల్ పవర్ ప్లాంట్లు పూర్తిగా నడపడానికి దేశీయ బొగ్గు సరిపోనప్పుడు, విద్యుత్ మంత్రిత్వ శాఖ విద్యుత్ చట్టం సెక్షన్ ≫2

## చికాగో కాల్పుల్లో విజయవాడ విద్యార్థి మృతి

### హైదరాబాద్ విద్యార్థి సాయిచరణ్‌కు గాయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** ఆమెరికాలో మరోసారి కాల్పుల ఘటన చోటు చేసుకుంది. ఉన్నత చదవుల కోసం చికాగో వెళ్లిన తెలుగు విద్యార్థిలపై అక్కడి నల్ల జాతీయులు కాల్పులు జరిపారు. గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్న కొప్పాల సాయి చరణ్, విజయవాడకు చెందిన విద్యార్థి దేవాన్ష్,మరో విద్యార్థితో కలిసి వాల్‌మార్ట్‌కు వెళ్తుండగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. దేవాన్ష్ అనే విద్యార్థి మృతి చెందారు. సాయిచరణ్ తీవ్రంగా గాయపడ్డారు. అతని ≫2






సోమవారం న్యూఢిల్లీలో రిపబ్లిక్‌డే రిహార్సల్‌ను నిర్వహిస్తున్న దృశ్యం





రిహార్సల్స్‌లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన శకటం

# ప్రభుత్వ ఉద్యోగులకు 2.73% డిఎ పెంపు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరువు భత్యం (డిఎ) పెంచుతూ తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగులు, పింఛనర్లకు 2.73 శాతం చొప్పున కరువు భత్యం పెంచుతూ సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ పెంపు 2022 జూలై 1వ తేదీ నుండి వర్తింప చేస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో వెల్లడించింది. ప్రస్తుతం 18.29 శాతం కరువు భత్యం ఉండగా, దాన్ని 20.02 శాతానికి పెంచింది. దీని వల్ల 4.40 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, మరో 2.88 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుంది. కాగా ఈ పెరిగిన కరువు భత్యాన్ని పెన్షనర్లకు జనవరి నెల పెన్షన్‌తో కలిపి ఫిబ్రవరిలో ఇవ్వనుంది. 2021 జూలై నుండి 2022 డిసెంబరు నెలాఖరు వరకూ బకాయిలను ఎనిమిది విడతల్లోన చెల్లించనుంది.

# 27 నుంచి టీచర్ల బదలీలు

డీఈవోలచే స్కూల్ అసిస్టెంట్స్ బదలీల ఉత్తర్వులు. ఫిబ్రవరి 24న స్కూల్ అసిస్టెంట్స్ బదలీల అనతరం ఏర్పడిన ఖాళీల ప్రకటన. ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు ఎస్‌జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులకు కోర్టు కేసులు లేని సబ్జెక్టులకు మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 1, 2 తేదీల్లో ఎస్‌జీటీ పోస్టుల ఖాళీల ప్రకటన మరియు వెబ్ ఆప్షన్ల నమోదు. మార్చి 3న ఆప్షన్ల సవరణకు అవకాశం. మార్చి 4న ఎస్‌జీటీ ఉపాధ్యాయుల బదలీ ఉత్తర్వులు విడుదల. మార్చి 5 నుంచి 19 వరకు డీఈవో ఇచ్చిన బదలీ ఉత్తర్వులపై అప్పీల్స్, అభ్యంతరాలను ఆర్‌జేడీకి.. ఆర్‌జేడీ ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్స్, అభ్యంతరాలను పాఠశాల విద్య డైరక్టర్‌కు పంపుకోవడానికి అవకాశం. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన అప్పీల్స్, అభ్యంతరాలను సంబంధిత అధికారులు 15 రోజుల్లోగా పరిష్కరించాల్సి ఉంటుంది. ఇలా జనవరి 27న ప్రారంభమయ్యే ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ మార్చి 4తో 36 రోజులపాటు కొనసాగనుంది.

# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి

తొలగించనున్నట్టు ఆ సంస్థ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి వరకల్లా ఆ తొలగింపులుంటాయని తెలిపింది. లేఆఫ్ పద్ధతిలో తొలగింపుల ప్రక్రియను చేపట్టింది. అయితే, మైక్రోసాఫ్ట్‌లో తొలగిస్తున్న ఉద్యోగుల సంఖ్య 5 శాతానికి తక్కువేనన్నది గమనార్హం. తొలగింపునకు గురయ్యే ఉద్యోగులను ఊరడించేందుకు ఆ సంస్థ భారీ ప్యాకేజీలను ప్రతిపాదిస్తోంది. అమెరికాలో తొలగించే ఉద్యోగులకు 60 రోజులముందే నోటీస్ ఇస్తుంది. అంతేగాక పలు సౌకర్యాలను ఆరు నెలలపాటు వారికి కల్పిస్తుంది. ఇతర దేశాల్లో తొలగించే ఉద్యోగుల విషయంలో ఆయా దేశాల కార్మిక చట్టాలను అనుసరిస్తామని ఆ సంస్థ పేర్కొంది.

అమెజాన్ సంస్థ తొలగిస్తున్న ఉద్యోగులకు ఐదు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. కాగా, ఇటీవల రిక్రూట్ చేసుకున్నవారికి ఇచ్చిన ఫుల్‌టైం ఉద్యోగ ఆఫర్లను ఆ సంస్థ ఉపసంహరించుకుంది. మెటా సంస్థ కూడా ఉద్యోగ ఆఫర్లను రద్దు చేసింది. దీంతో, ఈ ఏడాదిలోనూ ఈ సంస్థల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నెమ్మదిగా సాగేలా కనిపిస్తోంది. ఇక ఎలాన్‌మస్క్ సారధ్యంలోని ట్విట్టర్ మాత్రం తొలగించే ఉద్యోగుల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి పరిహారాన్నీ ప్రకటించలేదు. ప్రస్తుత ఉద్యోగులకు కూడా జీతాల్లో కోత విధిస్తోంది. కాగా, ట్విట్టర్ ఇండియా మాత్రం తొలగించిన ఉద్యోగులకు రెండు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. కరోనా మహమ్మారి కథ దాదాపు ముగిసినప్పటికీ..ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టం నుంచి చాలా దేశాలు ఇంకా తేరుకోలేదు. శ్రీలంక, పాకిస్థాన్‌లాంటి దేశాలది కొంత స్వయంకృతం కూడా ఉంది. ఇదే సమయంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపింది. దాంతో, త్వరలోనే ప్రపంచం మరో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కూడా ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలు తమ ఉనికికి ప్రమాదం రాకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించాయా..? అన్నది కూడా మరికొన్ని రోజుల్లో స్పష్టం కానున్నది.

# రాజ్, ప్రగతి భవన్ల మధ్య మరింత దూరం

ఆంక్షల పేరుతో రిపబ్లిక్ డే నాడు జెండా ఎగురువేత,ఇతర ఆచారాలను రాజ్‌భవన్‌కు మాత్రమే పరిమితం చేయాలని గత సంవత్సరం గవర్నర్‌ను కోరారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సంవత్సరం కూడా. అయినప్పటికీ తమిళిసై గణతంత్ర వేడుకలను రాజ్‌భవన్‌కు పరిమితం చేయాల్సి వచ్చింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఎవరూ ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఆగస్టు 15న సిఎం కెసిఆర్ గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా, భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. కోవిడ్-19 పరిమితుల కారణంగా గణతంత్ర వేడుకలను రాజ్‌భవన్‌కే పరిమితం చేయాలని తెలంగాణ ప్రభుత్వం గవర్నర్‌కు మరోసారి తెలియజేసినట్లు సమాచారం. అయితే ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ ప్రోటోకాల్‌ను ఎందుకు నిరాకరిస్తుందని తమిళి సై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. లక్షల మంది హాజరైన ఖమ్మంలో కెసిఆర్ బహిరంగ సభకు అలాంటి కోవిడ్-19 ఆంక్షలు లేనప్పుడు రిపబ్లిక్ డేపై ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారని గవర్నర్ ప్రశ్నిస్తున్నారు. ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించే ప్రోటోకాల్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. అక్టోబర్ 8,2021న వాయదా పడిన రాష్ట్ర సెంబ్లీ ఎనిమిదో సెషన్‌లో నాలుగో సమావేశం అంటూ తాజాగా అసెంబ్లీ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అసెంబ్లీ సమావేశాలో ప్రోరోగ్ కానందున, ఇది పాత సెషన్‌కు కొనసాగింపుగానే పరిగణిస్తున్నారు. ఇదంతా గవర్నర్ ప్రసంగాన్ని నివారించడానికే అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.



సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం పార్లమెంటులో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాన మంత్రి మోడీ

# ముంచుకొస్తున్న విద్యుత్ ముప్పు!

11 అత్యవసర నిబంధనను అమలు చేసింది. విదేశాల నుండి విధిగా బొగ్గు దిగుమతి చేసుకోవాలని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు విజ్ఞప్తి చేసింది. ఈ అనుభవాన్ని, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతుండడంతో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ముందస్తుగా అప్రమత్తం అయింది. గత వారం దేశం యొక్క గరిష్ట విద్యుత్ డిమాండ్ 200 గిగావాట్ల మార్కును దాటింది. సిఇఎ రూపొందించిన నివేదిక ప్రకారం వచ్చే ఏప్రిల్ నెలలో విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. గత ఏప్రిల్ నెల కన్నా 9 శాతం అధికంగా డిమాండ్ నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏప్రిల్‌లో దేశ వ్యాప్తంగా 230 గిగావాట్ల నుండి 239 గిగావాట్ల వరకూ విద్యుత్ డిమాండ్ పెరగవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 215 గిగావాట్లు విద్యుత్ వినియోగం జరిగిందని నివేదికలో పేర్కొంది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 210 గిగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇందుకు అనుగుణంగా బొగ్గు నిల్వలను అందుబాటులో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. మరోపక్క రోజువారీ బొగ్గు వినియోగం, దేశీయ బొగ్గు రాక మధ్య లోటు ప్రస్తుతం రోజుకు 1.5 లక్షల టన్నుల నుండి 3 లక్షల టన్నుల వరకూ ఉంటుందని లెక్కకడుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలలకు థర్మల్ పవర్ ప్లాంట్లలో 24 మెట్రిక్ టన్నుల బొగ్గు కొరత ఏర్పడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందుకు అనుగుణంగానే అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు బొగ్గు వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇటీవల కాలంలో విద్యుత్ డిమాండ్, వినియోగం పెరగడం వల్ల బొగ్గు ఆధారిత ఉత్పత్తి వాటా పెరిగిందని వివరించింది. అయితే అన్ని వనరుల నుండి బొగ్గు సరఫరా పెరిగినప్పటికీ అది థర్మల్ పవర్ ప్లాంట్ల (టిపిపి) అవసరాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇంధ డిమాండ్ పెరుగుతున్నందున, బొగ్గు సరఫరా పెరుగుదల దేశీయ అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో, బ్లెండింగ్ ప్రయోజనాల కోసం దిగుమతి చేసుకున్న బొగ్గు నిల్వలను వినియోగించాల్సిన అవసరం ఏర్పడింది. దిగుమతి చేసుకున్న బొగ్గును కలపకుండా దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్లలో ఉన్న నిల్వలను వినియోగించినట్లయితే క్రమంగా అవి సున్నా స్థాయికి పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది దేశంలో విద్యుత్ సరఫరా స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరించింది. కాగా జాతీయ మైనర్ కోల్ ఇండియా (సిఐఎల్)కు చెందిన అన్ని బొగ్గు కంపెనీలు రాబోయే వేసవి సీజన్‌లో తమ లక్ష్య ఉత్పత్తి కంటే ఎక్కువ బొగ్గు నిల్వలను కలిగి ఉన్నాయని బొగ్గు కార్యదర్శి అమృత్‌లాల్ మీనా చెబుతున్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం మార్చి నాటికి ఇప్పుడున్న 34 మిలియన్ టన్నుల నుండి 65 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలకు చేరుకోవాల్సి ఉందని తెలిపారు.

# చికాగో కాల్పుల్లో విజయవాడ విద్యార్థి మృతి

శరీరంలోకి పలు బుల్లెట్లు దూసుకెళ్లాయి. సాయిచరణ్‌ను చికాగో యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన దేవాన్ష్ స్వస్థలం విజయవాడ. బిహెచ్‌ఈఎల్ ఎల్‌ఐసి కాలనీలో నివాసం ఉంటున్న సాయిచరణ్ తల్లిదండ్రులకు అతడి స్నేహితులు ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందించారు. తమ కుమారుడు కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డారని తెలియడంతో సాయిచరణ్ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. సాయిచరణ్ త్వరగా కోలుకుని స్వదేశానికి తిరిగి రావాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం బహెచ్‌ఈఎల్ ఎల్‌ఐసి కాలనీకి చెందిన శ్రీనివాసరావు లక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు సాయి చరణ్, చికాగోలోని గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. సోమవారం ఉదయం చికాగోలో నల్ల జాతీయులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా సాయిచరణ్ గాయపడ్డారు. అతని ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని, ప్రాణప్రాయం ఏమీ లేదని సాయిచరణ్ స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. తమ కుమారుడ్ని ఆరోగ్యంగా స్వదేశానికి తీసుకురావాలని సాయిచరణ్ తండ్రి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అయితే, దేవాన్ష్, సాయిచరణ్ నిందితులు ఎందుకు కాల్పులు జరపారన్నది తెలియరాలేదు.

# కడప ఎంపి అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

## వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత బాబాయ్, మాజీ మంత్రి వైసీపీ కీలక నేత వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ సోమవారం సాయంత్రం కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. విచారణ నిమిత్తం 24న(మంగళ వారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి రావాలని నోటీసు ఇచ్చింది. వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డిని సిబిఐ ప్రశ్నించబోతున్నట్లుగా తెలుస్తోంది. సోమవారంనాడు కడపలో ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి(అవినాష్ తండ్రి) నివాస పరిసరాలను పరిశీలించిన తర్వాత కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి నోటీసులు ఇవ్వడం గమనార్హం. ఈ మేరకు సిబిఐ అధికారులు పులివెందులలో అవినాష్‌రెడ్డి పిఏకు నోటీసులు అందజేశారు. కాగా, సిబిఐ నోటీసులపై అవినాష్‌రెడ్డి స్పందించారు. తాను సిబిఐ విచారణకు అన్ని విధాలా సహకరిస్తానని వెల్లడించారు. పులివెందులలో బిజీ షెడ్యూల్ ఉన్నందునే ఇప్పుడే విచారణకు రాలేనని తెలియజేశారు. 4,5 రోజుల సమయం కావాలని, విచారణకు మరో తేదీ తెలియజేయాలని కోరారు. ఈ మేరకు సిబిఐకి లేఖ రాశారు.

# దీవులకు వీరుల పేర్లు

అభివృద్ధి దిశగా ఎనిమిదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అండమాన్ దీవుల్లో పేరులేని పెద్ద దీవికి మొదటి పరమ్ వీర్ చక్ర గ్రహీత మేజర్ సోమ్‌నాథ్ శర్మ పేరుతో నామకరణం చేశారు. ఆయన నవంబర్ 3, 1947లో శ్రీనగర్ విమానాశ్రయం వద్ద పాక్ చొరబాటుదారులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇలా మొత్తం 21 దీవులకు పేర్లు పెట్టారు. రియల్ లైఫ్ హీరోలకు సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. దానికి అనుగుణంగానే పేర్లు లేని 21 దీవులకు పరమ్ వీర్ చక్ర గ్రహీతల పేర్లు పెట్టాలని నిర్ణయించారు అని ప్రధాన మంత్రి కార్యాలయం వెల్లడించింది. 2018లో మోడీ, రోజ్ ఐలాండ్స్‌కు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ ద్వీప్‌గా పేరుపెట్టిన సంగతి విదితమే. ఇక్కడే ఇప్పుడు జాతీయ స్మారకాన్ని నిర్మించేంది. అలాగే నీల్ ఐలాండ్, హేవ్‌లాక్ ఐలాండ్‌కు షాహీద్ ద్వీప్, స్వరాజ్ ద్వీప్‌గా పేరు మార్చిన విషయం విదితమే.

# 'అమెజాన్ ఎయిర్' సేవలు

అమెజాన్ ప్రేమబంధం మరింత బలోపేతమైంది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే, మరిన్ని వస్తాయని ఆశిస్తున్నాను" అని కెటిఆర్ అన్నారు. అమెజాన్ ప్రతినిధి అఖిల్ సక్సేనా మాట్లాడుతూ మాట్లాడుతూ అమెజాన్ ఎయిర్ వల్ల సుమారు 11లక్షల మంది సెల్లర్లకు మేలు చేకూరనుందని తెలిపారు. డెలివరీ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసేందుకు మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్లోబల్ ఎయిర్ వైస్ ప్రెసిడెంట్ సారా రోడ్స్, అభినవ్ సింగ్, చేతన్ కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:23/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 435841
2nd Prize Rs.7000/- 99443
3rd Prize Rs.3500/-
06360 07866 20642 31620 35387
37299 50651 56326 82762 90447
4th Prize Rs.200/-
1795 3690 4379 5303 5684 6639 7151
7792 8813 9970
5th Prize Rs.100/-
0907 2087 2423 3992 4482 5070 5239
5625 7521 8618
6th Prize Rs.50/-
0023 1822 3076 4018 5435 7240 8584
0080 1922 3085 4039 5485 7300 8675
0110 2046 3209 4082 5542 7445 8687
0132 2097 3216 4132 5606 7489 8806
0168 2119 3244 4182 5750 7490 8886
0408 2122 3277 4658 6064 7574 8962
0546 2126 3295 4771 6213 7626 9040
0554 2175 3352 4844 6249 7697 9388
0567 2180 3404 4921 6268 7834 9613
0646 2340 3528 5036 6399 8072 9754
0703 2387 3548 5108 6402 8204
1036 2523 3603 5143 6467 8268
1473 2686 3694 5145 6936 8319
1488 2693 3855 5191 7025 8416
1796 3068 3899 5364 7208 8505

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 362326
2nd Prize Rs.7000/- 96042
3rd Prize Rs.3500/-
32747 34026 36937 44583 49757
55417 60322 69283 72034 92672
4th Prize Rs.200/-
2492 2704 4646 4782 5139 5475 6348
7635 7848 9230
5th Prize Rs.100/-
0325 1350 4124 6374 6949 7717 7834
7930 8460 9819
6th Prize Rs.50/-
0017 1990 3765 5206 6592 7823 9315
0113 2135 3903 5223 6707 7826 9341
0121 2139 4096 5721 6940 8008 9343
0447 2675 4101 5817 6988 8020 9634
0494 2925 4257 5871 7136 8088 9681
0526 2960 4400 5924 7141 8161 9768
0536 3032 4411 5926 7181 8296 9791
0821 3056 4466 5967 7186 8398 9879
1029 3072 4577 6010 7234 8611 9886
1121 3171 4630 6077 7341 8616 9937
1183 3386 4773 6225 7401 8739
1214 3387 4833 6270 7536 8937
1241 3418 4970 6285 7548 9022
1417 3464 5020 6450 7652 9118
1862 3488 5175 6475 7802 9224

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:23/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 145872
2nd Prize Rs.7000/- 71446
3rd Prize Rs.3500/-
10536 45465 45918 49918 52473
58745 63730 73443 73823 85062
4th Prize Rs.200/-
0961 1618 1802 2233 2571 2763 4287
6024 7270 8363
5th Prize Rs.100/-
2239 3903 4097 4100 5740 7326 8043
8273 9470 9481
6th Prize Rs.50/-
0078 1954 3327 4964 6482 7480 9203
0095 1981 3378 5123 6515 7489 9338
0576 2068 3647 5251 6746 7576 9379
0760 2130 3676 5325 6850 7745 9485
0790 2187 3783 5499 6891 8235 9635
0849 2218 3856 5572 6953 8272 9789
1010 2312 3868 5856 6965 8344 9820
1061 2465 3907 5888 6967 8642 9886
1141 2484 3956 5997 6983 8675 9937
1175 2595 3986 6095 7029 8850 9952
1215 2627 4268 6099 7113 8867
1357 3249 4286 6208 7174 8993
1370 3297 4369 6244 7202 9127
1611 3305 4763 6304 7379 9159
1941 3308 4913 6347 7465 9167

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 939568
2nd Prize Rs.7000/- 93720
3rd Prize Rs.3500/-
07451 11656 18631 19298 23247
39816 52731 53027 75737 94674
4th Prize Rs.200/-
1209 1651 1687 5861 6188 6516 6944
7462 9297 9892
5th Prize Rs.100/-
0948 1814 2025 3740 4471 4500 4845
5307 8561 9654
6th Prize Rs.50/-
0032 0910 1991 3598 5144 6161 8145
0083 0947 2014 3677 5211 6243 8652
0119 0955 2107 3693 5329 6244 9443
0122 1094 2135 3775 5425 6250 9504
0161 1111 2555 3804 5456 6348 9522
0403 1197 2751 3869 5500 6373 9583
0455 1227 2866 3907 5586 6395 9624
0566 1238 2908 4061 5623 6645 9642
0646 1370 2919 4224 5710 6909 9678
0666 1490 2960 4236 5869 6980 9783
0796 1601 2966 4300 5877 7086
0809 1619 3132 4368 5934 7317
0839 1678 3242 4641 6036 7671
0855 1754 3295 4832 6104 7795
0863 1983 3435 5042 6153 7955

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:23/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 575493
2nd Prize Rs.7000/- 55454
3rd Prize Rs.3500/-
14981 24955 33667 36248 50905
66613 66729 82901 87294 96676
4th Prize Rs.200/-
0196 0728 2710 2820 3002 4183 4817
5269 8303 8980
5th Prize Rs.100/-
2401 2475 2742 2838 3369 3561 7538
8220 9787 9806
6th Prize Rs.50/-
0003 2312 3869 4965 6544 7780 8933
0195 2436 3918 5214 6565 7913 8937
0429 2542 4010 5251 6617 7925 9132
0606 2555 4132 5284 6661 8124 9300
0695 2591 4172 5295 6751 8184 9326
0822 2624 4208 5358 6774 8194 9330
0898 2641 4237 5426 6806 8239 9333
0924 2686 4329 5462 6973 8267 9651
1245 2844 4459 5600 7027 8334 9923
1396 2864 4586 5616 7124 8407 9950
1646 2905 4593 6133 7178 8528
1817 2954 4598 6149 7353 8585
1972 3477 4740 6167 7481 8620
2069 3653 4847 6309 7612 8726
2231 3775 4895 6520 7655 8782

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 214685
2nd Prize Rs.7000/- 43476
3rd Prize Rs.3500/-
00656 07601 20678 22862 39582
40185 58216 75620 80687 96214
4th Prize Rs.200/-
1926 4036 4895 4915 5222 6068 7094
8705 9366 9626
5th Prize Rs.100/-
0174 1136 1263 2142 3245 4170 4730
5740 9139 9536
6th Prize Rs.50/-
0074 1667 3375 5432 6530 7439 8910
0086 1801 3522 5470 6541 7440 8976
0219 1806 3535 5591 6674 7532 9025
0270 1828 3564 5669 6696 7636 9159
0375 1850 3567 5766 6701 7739 9208
0702 2171 3612 5815 6714 8052 9261
0748 2244 3672 5919 6752 8066 9493
0795 2306 3771 6087 6905 8143 9733
0854 2394 4071 6100 6946 8318 9749
1168 2512 4271 6149 6986 8333 9857
1234 2649 4293 6158 7100 8467
1452 2948 4434 6166 7101 8760
1588 2971 4585 6168 7124 8806
1591 3019 5080 6512 7148 8850
1627 3056 5190 6526 7149 8852

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:23/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 329343
2nd Prize Rs.7000/- 49212
3rd Prize Rs.3500/-
08756 34577 40686 55729 59168
69183 79208 83627 86711 98381
4th Prize Rs.200/-
0906 1003 3529 5207 6495 8024 8094
8288 8905 9926
5th Prize Rs.100/-
0266 1424 1961 2945 3814 4132 5734
7353 7755 7993
6th Prize Rs.50/-
0009 2024 3068 4704 6092 7686 8853
0413 2446 3172 4827 6129 7707 8959
0781 2451 3295 4837 6329 7772 9128
0796 2519 3332 4850 6369 7813 9409
0881 2568 3353 5024 6504 7952 9614
1022 2613 3514 5083 6721 8090 9681
1174 2624 3691 5204 6743 8239 9710
1334 2633 3860 5267 6764 8312 9740
1359 2637 3964 5339 6979 8335 9748
1526 2703 3971 5578 7016 8342 9805
1563 2831 4389 5582 7230 8425
1803 2871 4461 5759 7282 8479
1914 2891 4511 5979 7304 8538
1934 2979 4646 5985 7365 8771
1995 3020 4696 6056 7370 8812

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 546821
2nd Prize Rs.7000/- 48692
3rd Prize Rs.3500/-
02263 15827 33192 47519 57441
70612 77385 80432 99297 99786
4th Prize Rs.200/-
0829 1065 1201 2673 3863 4347 7599
8680 9191 9975
5th Prize Rs.100/-
0276 1788 2350 4175 5410 5776 6957
7299 8051 8457
6th Prize Rs.50/-
0077 2587 3925 5435 6878 8083 9055
0141 2658 3971 5470 6939 8098 9060
0465 2675 4100 5508 6940 8154 9412
0723 2848 4145 5599 6955 8283 9417
0740 2863 4229 5791 6998 8331 9426
1116 2865 4307 5798 7006 8443 9557
1348 3067 4329 6090 7082 8464 9612
1506 3082 4395 6108 7220 8493 9634
1620 3163 4398 6219 7295 8551 9711
1811 3212 4576 6352 7430 8605 9957
1851 3390 4604 6394 7684 8611
1959 3540 4973 6605 7692 8632
1998 3557 5065 6619 7773 8731
2070 3775 5088 6843 7835 8815
2293 3783 5418 6867 7941 9050

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:23/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 627745
2nd Prize Rs.7000/- 33172
3rd Prize Rs.3500/-
02160 03407 07329 33885 34755
54048 62477 78921 86755 99963
4th Prize Rs.200/-
1339 1455 1616 1849 3873 5242 7838
9059 9467 9889
5th Prize Rs.100/-
1604 1919 2076 2581 3727 6626 7412
7573 9213 9785
6th Prize Rs.50/-
0033 1400 2901 4942 6431 7738 9245
0235 1461 2988 4956 6622 7847 9276
0506 1510 3226 4962 6669 7863 9326
0509 1552 3468 5133 6687 7887 9393
0559 1682 3475 5235 6716 8099 9454
0583 1819 3499 5305 6800 8117 9469
0683 1854 3500 5344 6805 8372 9558
0729 1880 3594 5464 6861 8453 9633
0788 1959 3611 5550 6917 8692 9892
0846 2280 3856 5796 7053 8763 9908
0890 2444 4013 6247 7318 8791
1186 2528 4348 6276 7459 8846
1296 2599 4529 6281 7615 8884
1302 2733 4577 6371 7644 8888
1328 2852 4893 6427 7718 9217

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 134541
2nd Prize Rs.7000/- 52342
3rd Prize Rs.3500/-
05002 22604 38685 42564 43086
59393 67598 77286 84080 98157
4th Prize Rs.200/-
0558 1990 2364 4147 4492 4796 4955
5301 7080 9886
5th Prize Rs.100/-
1547 2138 2876 3934 4042 4978 5151
5968 9479 9973
6th Prize Rs.50/-
0200 2304 3964 5210 6640 7875 9545
0234 2440 3993 5286 6645 8304 9608
0442 2470 4007 5441 6710 8395 9619
0606 2485 4039 5495 6717 8502 9684
0741 2494 4077 5544 6793 8575 9694
0812 3039 4190 5557 6795 8584 9733
1011 3324 4259 5586 6940 8608 9743
1415 3392 4357 5618 7060 8655 9850
1479 3432 4411 5632 7149 8891 9887
1680 3448 4697 5666 7281 9032 9986
1708 3489 4705 6225 7449 9059
1860 3718 4815 6365 7455 9102
1996 3883 4871 6366 7667 9117
2071 3894 4940 6397 7759 9320
2163 3910 5113 6573 7857 9437

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:23/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 952828
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
17638 28710 39903 41528 52311
63334 74138 74715 85421 96534
4th Prize Rs.200/-
0124 1533 1672 3620 4457 4885 5222
7393 7781 9990
5th Prize Rs.100/-
0130 0546 0654 0830 2143 2724 3732
4257 9605 9920
6th Prize Rs.50/-
0200 1357 2493 4522 6508 7712 9097
0401 1690 2605 4613 6630 7835 9123
0488 1699 2829 4706 6653 7968 9249
0555 1783 3034 4711 6787 8177 9308
0589 1784 3052 4768 6808 8351 9366
0634 1796 3174 4901 6926 8365 9375
0693 1894 3296 5005 7001 8393 9395
0869 1911 3397 5434 7068 8555 9399
0882 2011 3731 5487 7097 8557 9705
0973 2090 3751 5710 7112 8687 9773
1011 2107 3780 5810 7214 8722
1154 2216 4157 5899 7379 8856
1155 2328 4244 6251 7466 8870
1285 2349 4346 6384 7482 8925
1332 2477 4514 6423 7545 9030

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 638557
2nd Prize Rs.7000/- 95742
3rd Prize Rs.3500/-
16951 27679 38206 38859 49279
49731 51597 62886 73973 84417
4th Prize Rs.200/-
1073 1771 2848 3502 3619 4907 6184
6634 8387 8478
5th Prize Rs.100/-
1179 1181 1626 3602 3833 4709 4758
4770 6877 7373
6th Prize Rs.50/-
0089 1864 3320 4509 6191 7315 8736
0256 1936 3445 4658 6210 7449 8759
0523 1946 3530 4823 6541 7497 8882
0593 2222 3673 4824 6567 7518 9302
0635 2315 3717 4856 6622 7702 9305
0639 2409 3734 4878 6785 7817 9375
0699 2473 3754 5018 6788 7891 9573
0801 2532 3760 5168 6809 7965 9630
1026 2660 3974 5335 6892 8183 9650
1339 2673 4028 5377 6935 8204 9961
1341 2690 4135 5408 7155 8268
1516 2896 4184 5643 7174 8461
1534 2971 4271 5895 7179 8484
1633 3042 4353 6055 7218 8575
1742 3168 4412 6186 7226 8667



సోమవారం జమ్మూలో నిర్వహించిన భారత్‌జోడో యాత్రలో రాహుల్‌గాంధీ

# అమ్మ.. నానమ్మ గుణాలున్న అమ్మాయి దొరికితే పెళ్లికి ఓకే

## మనసులో మాట చెప్పేసిన రాహుల్

**న్యూఢిల్లీ, జనవరి 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన పెళ్లి గురించి మరోసారి తన మనసులో మాట చెప్పేశారు. తాను కోరుకున్న విధంగా దొరికితే పెళ్లికి తాను సిద్ధమేనని రాహుల్ అన్నారు. ఫుడ్ అండ్ ట్రావెల్ ఛానల్ కర్లీ టేల్స్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రాహుల్ తన పెళ్లిపై జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. పెళ్లికి తాను వ్యతిరేకం కాదని రాహుల్ స్పష్టం చేశారు. అయితే, తమ అమ్మానాన్నలది ప్రేమ వివాహమని, వారు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని రాహుల్ గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలో తన అంచనాలు కాస్త ఎక్కువగానే ఉంటాయన్నారు. తనను ప్రేమించే వ్యక్తి, తెలివైన అమ్మాయి దొరికితే తప్పకుండా పెళ్లి చేసుకుంటానని రాహుల్ తెలిపారు. మీ సందేశం ఇప్పుడు ఎంతోమందికి వెళ్తుందని జర్నలిస్ట్ కొంటెగా కామెంట్ చేయడంతో రాహుల్ కాస్త ఇబ్బంది పడ్డారు. గతంలోనూ రాహుల్ తన పెళ్లి గురించి అభిప్రాయాలు వెల్లడించారు. తన తల్లి సోనియా, నానమ్మ ఇందిరాగాంధీల గుణాల కలబోత ఉన్న అమ్మాయి దొరికితే కచ్చితంగా వివాహం చేసుకుంటానని రాహుల్ అన్నారు.

# వారం - వర్జ్యం

**24-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
తదియ రా.08-18; శతభిషం తె.03-08
వర్జ్యం ఉ.11-20 ల 12-50
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. చర్చలు వాయిదా.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** తీర్థయాత్రలు చేస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృధా ఖర్చులుంటాయి.

**కన్య:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకంగా వుంటాయి.

**వృశ్చికం:** స్త్రీలకు శుభ యోగం. ఆదాయానికి మించిన ఖర్చులు. సహనం అవసరం.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

## ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు

## కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాల



నర్సాపూర్‌లో బిజెపి అధ్వర్యంలో జరిగిన వివిధ కుల సంఘాల సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుశోత్తం రూపాల తదితరులు

**నర్సాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వ హాయాంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుశోత్తం రూపాల అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ సమీపంలోని ఓ పంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి వివిద కుల సంఘాల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అధ్యక్షతనలో నిర్వహించగా ముఖ్య అతిథిగా కేంద్ర మత్య శాఖ మంత్రి పురుశోత్తం రూపాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిద కుల సంఘాల నాయకులతో ఆయన మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూప్రదాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో భారత దేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని ఆయన గుర్తు చేశారు. అయోధ్య మందిర నిర్మాణం, 370 అర్టికల్, కాశీలో నెలకొన్న సమస్యల పరిష్కారం వంటి సమస్యలను పరిష్కరించారని అన్నారు. నరేంద్ర మోడి రెండవ సారి అధికారంలోకి వచ్చాక కరోనా విపత్తు సంభవించగా దానిని అరికట్టడంలో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. భారతదేశ ప్రజలకు ఎటువంటి ప్రాణహాని కలుగకుండా ఉచితంగా కరోనా వాక్సిన్ ఇచ్చిన ఘనతప్రధాన మంత్రి నరేంద్ర మోడి కే దక్కిందన్నారు.మన దేశంలో తయారు చేసిన కరోనా వాక్సిన్ ఇతర దేశాలకు పంపించడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం దేశంలో కరోనా ప్రభావం ఎంత మాత్రం లేదన్నారు కాగా ఇప్పటికిచైనా దేశంలో కరోనా విజృంభిస్తుందని ప్రజలు ఆసుపత్రులలో పట్టడం లేదన్నారు. ఈమేరకు దేశంలో బిజెపి పార్టీ పటిష్టవంతం కోసం బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా అధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో రానున్న రోజుల్లో బిజెపి అన్ని రాష్ట్రాల్లో భలోపేతమయ్యి అధికారం చేజిక్కిం చుకుంటుదన్నా ఆశాబావం ఆయన వ్యక్తం చేశారు.అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పె మాటలన్ని అబద్దాలేనన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా సిఎం కెసిఆర్ మోసం చేశాడని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజకిచ్చిన హామీలు నేరవేర్చని ఈ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పేరుతో ఢిల్లీకి వెళ్లడం ఎంత వరకు సమసంజసమని అన్నారు.ప్రస్తుతం బిజెపి పార్టీ పటిష్టవంతంగా తయారవుతుందని అన్నారు దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలోకాషాయం జెండా ఎగురవేయడం తో పాటు రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నా దీమాను ఆయన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోబిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నర్సాపూర్ నియోజ.కవర్గ పాలక్ కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ గంగిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, బిజెపి సీనియర్ నాయకులు సింగాయిపల్లి రాంచందర్‌రావు,సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్,నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి సురేశ్, కన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, రాజేందర్, యాదగిరి, నాయకులు బాల్‌రెడ్డి , బిజెపి మండల అధ్యక్షులు నరసింహారావు నాయక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు వివిద కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జెఇఇ మెయిన్ పరీక్షలు

## ఫిబ్రవరి 1 వరకు కొనసాగింపు

## తెలంగాణ నుంచి 50 వేలమంది దరఖాస్తు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ఐఐటీల్లోని ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్ మొదటి విడత పరీక్షలు నేటి(మంగళవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1 వరకు పరీక్షలు కొనసాగుతాయి. మొదటి విడత మెయిన్ పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. దేశ వ్యాప్తంగా జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలకు 9 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ నుంచి సుమారు 50వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. జెఇఇ మెయిన్ రెండో విడత పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించ నున్నారు. మొదటి విడత సెషన్‌లో ఈ నెల 28న బీఆర్క్, బీప్లానింగ్ పరీక్షను నిర్వహిస్తారు. రెండు విడతల్లో వచ్చిన మార్కుల యావరేజ్ ఆధారంగా విద్యార్థులకు ర్యాంక్‌లను ప్రకటిస్తారు. జేఈఈ మెయిన్ ర్యాంక్ ఆధారంగా జూన్‌లో జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనికి 2 గంటల ముందు నుంచే అనుమతించనున్నారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.

# నేడు కొండగట్టుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్

## అంజన్నను దర్శించుకుని ప్రచారరథం 'వారాహి'కి పూజలు

**మల్యాల, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ నేడు ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి రానున్నారు. ఈమేరకు జనసేనని పర్యటన షెడ్యూల్ ఖరారు కావడంతో పాటు వారాహికి వాహన పూజల ఏర్పాట్లు చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హైదారాబాద్ నుండి నేరుగా కొండగట్టు కు ఉదయం 11 గంటలకు చేరుకుని శ్రీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం జనసేన అధినేత ప్రత్యేకించి ఏర్పాటు చేసుకున్న వారాహి వాహనంకు పూజలు జరపించనున్నారు. కొండగట్టు కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అనంతరం కోడిమ్యాల మండలం పరిధీలోని నాచుపల్లి లో గల బృందావన్ రిసార్ట్‌లో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులతో కలిసి రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించే వ్యూహాలు చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చిస్తారు. అక్కడి నుండి ఆయన 32 రోజుల నరసింహ ఆలయాల సందర్శన యాత్రను ప్రారంభిచేందుకు మొదట ధర్మపురి కి చేరుకుని శ్రీ నరసింహ స్వామిని దర్శించుకుని మిగిలిన 31 నరసింహ ఆలయాల సందర్శన ప్రారంభిస్తారు.



వారాహితో పవన్ కల్యాణ్

### పవన్ పర్యటనపై పోలీసుల భద్రత ఏర్పాట్లు

కాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆలయానికి రాక సందర్భంగా పెద్ద ఎత్తున ఆయన అభిమానులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్, మల్యాల సిఐ రమణామూర్తి ఆధ్వర్యంలో కొండగట్టు ఆలయ పరిసరాలలో పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. కొండగట్టుకు మంగళవారం భక్తులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు సోమవారం కొండగట్టులో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పర్యటనకు సంబంధించిన భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

# అన్ని పోలీసు స్టేషన్లలో మహిళా హెల్ప్‌డెస్క్‌లు

## డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని పోలీసు స్టేషన్‌లలో మహిళా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. ప్రస్తుతం 750 పోలీసు స్టేషన్‌లలో ఇవి వున్నాయని త్వరలో మిగతా వాటిలో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. డిజిపి కార్యాలయంలో సో మవారం నాడు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం కార్యకలాపాలపై డిజిపి సమీక్షించారు. ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్, డిఐజి సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలతో పాటు బాలల భద్రత విషయంలో మహిళా భద్రతా విభాగం చేస్తున్న కృషిని, చేబడుతున్న వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మహిళల భద్రతకు తెలంగాణ అత్యంత సురక్షిత స్థానం వుందని ఆయన అన్నారు. అయితే మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్‌లలో మహిళా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మహిళల భద్రతకు సంబంధించి ఇప్పటికే సంస్థాగతంగా వున్న వ్య వస్థను ఒకే ప్లాట్ ఫారమ్ కిందకు తీసుకు రావడం ద్వారా మహిళలపై జరిగే నేరాలను మరింత సమర్థవంతంగా నివారించవచ్చని ఆయన సూచించారు. మహిళా భ ద్రత విభాగానికి అందే పిర్యాదుల పరిష్కారంపై పిటిషనర్ల స్పందనను తెలుసుకునేందుకు స్వతంత్రంగా 24 గంటలు పనిచేసే కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డి జిపి తెలిపారు. దీనివల్ల పోలీసుల పనితీరు ఎలా వుంద నేది తెలుసుకునే వీలుంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం 12 యూనిట్లలో భరోసా కేంద్రాలున్నాయని, మి గిలిన చోట్ల కూడా నిర్ణీత గడువులోగా వాటిని అందుబాటులో తెస్తామని డిజిపి అన్నారు. ట్రై కమిషన రేట్లతో పాటు ఇతర కమిషనరేట్లలో గృహ హింస బాధితులకు కౌన్సిలింగ్ సేవలను చేబట్టేందుకు మహిళా సాధికారత కేంద్రం అభివృద్ధి త్వరలో ప్రారంభించ నున్నట్లు అంజనీ కుమార్ తెలిపారు. భరోసా కేంద్రాల ద్వారా లైంగిక నేరాల కేసుల విచారణను పర్యవేక్షించడం వల్ల 2022లో 23 కేసుల్లో నేరారోప ణలను నిర్ధారించడం జరిగిందని ఆయన తెలిపారు. మొత్తం 30 పోలీసు యూనిట్ల యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు హాట్ స్పాట్‌లను గుర్తించడం, ఒకటికి మించి నేరాలకు పాల్పడే వారి డేటాను ప్ర త్యేకగా రూపొందించాలని ఆయన ఆదేశిం చారు. ఈవ్ టీజింగ్ నివారణలో మహిళా భద్రతా విభాగం చేస్తున్న కృషిని డిజిపి కొనియాడారు.



మహిళా భద్రత విభాగం కార్యకలాపాలపై సమీక్షిస్తున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో ఆ విభాగం అదనపు డిజి శిఖా గోయల్, డిఐజి సుమతి ఉన్నారు

# ఇద్దరు పిల్లలుసహా తల్లి గోదావరిలో దూకి ఆత్మహత్య

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర గోదావరి నది వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన గోల్ హనుమాన్ పెద్ద బజారుకు చెందిన మానస, బాలాదిత్య, భవ్యశ్రీలుగా పోలీసులు గుర్తించారు. భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందడంతో మృతురాలు నిజామాబాద్‌ఓని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తు ఇద్దరు పిల్లని చదివాస్తూ జీవనం సాగిస్తుంది. భర్త మృతి చెందినప్పటి నుండి తన అన్న ఇంటి వద్ద పిల్లతో కలిసి ఉంటుంది. స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు జరుపుతున్నారు. మృతికి సంబందించి కారణాలు తెలియాల్సి ఉంది.

# ఒక శాతం చందాతో నగదురహిత వైద్యం అందించాలి

## మంత్రి హరీశ్‌రావుకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఒక శాతం చందాతో కూడిన నగదు రహిత వైద్య సహాయాన్ని ఏర్పాటు చేయాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం, పీఆర్‌టీయూ-టీఎస్, రాష్ట్ర నాలుగోతరగతి ఉద్యోగులు సంఘం వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేం దర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, పీఆర్‌టీయూ- టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ సోమవారం మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నగదురహిత వైద్య సదుపాయాన్ని అమలు చేయడం కోసం ఒక శాతం మూలవేతనంలో చందా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సంఘాల నేతలు మంత్రికి తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా తన వాటాగా నగదును ట్రస్ట్‌కు చెల్లించాలని కోరారు. 317 జీవో అమలులో భార్యాభర్తల బదలీల కేసుల పరిష్కారం చేయాలన్నారు. ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని..పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ పీఆర్‌సీ జీవోలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సంఘాల నేతలు మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి హరీశ్‌రావు ఈహెచ్ఎస్ అమలు చేయడం కోసం హెల్త్ సెక్రటరీ రిజ్వీకి ఆదేశాలు జారీ చేసి .. వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారని సంఘాల నేతలు తెలిపారు.

ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదలీలు, పదోన్నతుల కోసం షెడ్యూల్‌ను జారీ చేయడం పట్ల పీఆర్‌టీయూ టీఎస్ హర్షం ప్రకటించింది.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పొంగులేటి

# అధికార మదంతో ఇబ్బంది పెడుతున్నారు

## మూల్యం చెల్లించక తప్పదు

## ఇల్లెందు ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి విమర్శ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** అధికార మదంతో ఇబ్బంది పెడుతున్నారని దానికి మూల్యం చెల్లించక తప్పదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఇల్లెందు నియోజకవర్గం స్థాయి పొంగులేటి, కోరం అభిమానుల ఆత్మీయుల సమ్మేళనం ఖమ్మం జిల్లాలోని ఓ మామిడి తోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో రాజకీయ రంగ ప్రవేశం చేశామని, ఆ తర్వాత వైఎస్ఆర్ నుంచి పోటీ చేసి ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రతీ ఎన్నికల్లో తమ తరుపు వారే గెలిచారన్నారు. రెండున్నర ఏళ్ల తర్వాత అందరి అనుమతితో టీఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. చేరినప్పటి నుంచి తమ వారికి ఎవరికీ ఏమీ దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యుల్ని బుజ్జగిస్తూ కాలం వెళ్లబుచ్చారని, 2018 ఎన్నికల్లో ఖమ్మం రాజకీయ పరిస్థితుల్లో అదే తీరు జరిగిందని, 2019 ఎన్నికల్లో ఒక పార్టీ అధ్యక్షునిగా ఉన్న తాను, సిట్టింగ్ ఎంపీనైనా అప్పటికప్పుడు టీఆర్ఎస్‌లో చేరిన వ్యక్తిని తీసుకొచ్చి ఎంపీ స్థానంలో పోటీకి నిలబెడితే పార్టీ ఆదేశంతో కట్టుబాటుతో ఆయన గెలుపునకు కృషి చేశామని గుర్తు చేశారు. కేటీఆర్‌తో ఉన్న పరిచయాలతో ఏపార్టీకి వెళ్ల కుండా వేలాది మంది గుండెల్లో శీనన్న గూడు కట్టుకొని ఉన్న వారు నామినేషన్ వేయమన్నా వేయ లేదన్నారు. వాగ్దానాలు నమ్మినా, నన్ను మాత్రం వదిలేశారని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ శాఖ
టెండర్ ప్రకటన

Rc.No.1045/D1/PTO/2022-23, తేది: 19.01.2023, టెండర్ ప్రకటన: పోలీస్ శాఖకు చెందిన వివిధ వాహనాలకు బ్యాటరీల సరఫరా నిమిత్తం అధీకృత డీలర్లు మరియు ఉత్పత్తిదారుల నుండి రేట్ కాంట్రాక్ట్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ దాఖలు ముగింపు తేది: 07.02.2023 ఉ.11.00 గం.వద్ద, ప్రిక్వాలిఫికేషన్ బిడ్ తెరుచుట: 07.02.2023 ఉ.11.30 గం. వద్ద టెక్నికల్/స్పెసిఫికేషన్ తెరుచుట: 10.02.2023 ఉ.10.30 గం.వద్ద, ప్రైస్/ఫైనాన్షియల్ బిడ్ తెరుచుట: 10.02.2023 మ.02.00 గం.వద్ద. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in పై అందుబాటులో ఉన్నాయి. (సంప్రదించాల్సిన నం: 8712656302).

సం/- డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (P&L) HFAC యొక్క పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ TS, హైదరాబాద్

DIPR.No.3253-DP/CL/Advt/1/2022-23, తేది: 23.01.2023



తెలంగాణ ప్రభుత్వం
ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ ఫార్మసీ (యునాని) కట్టేదాన్, హైదరాబాద్
ఇ-టెండర్ ప్రకటన

నం. 14/టెండర్లు/P/GIMP/U/2022 తేది: 23.01.2023

ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ ఫార్మసీ (యునాని) ఆయుష్ విభాగం, TS, హైదరాబాద్-500 077 నుండి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యునాని ఆసుపత్రులు మరియు ఔషధశాలల సరఫరాకు కాంపౌండ్ మందుల ఉపయోగానికి ముడి మందుల సరఫరా నిమిత్తం ఇ-టెండర్ కోరబడుతున్నది. ఇ-టెండర్ వివరాలు సవరణ టెండర్ డాక్యుమెంట్లు నుండి డౌన్‌లోడ్ చేసుకొని వెబ్ https://tender.telangana.gov.in నుండి పొందవచ్చును. (2) టెండర్ షెడ్యూల్ పై వెబ్ నుండి పొందవచ్చును. (3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 24.01.2023 ఉ.10.0గం. (4) డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 02.02.2023 మ.3.00గం. (5) బిడ్స్ కాపీల స్వీకరణకు చివరి తేదీ, సమయం: 02.02.2023 సా.5.00గం.

సం/-. చీఫ్ సూపరింటెండెంట్ GIMP(U) కట్టెదాన్, హైదరాబాద్.

DIPR.No.3245-DP/CL/Advt/1/2022-23 తేది: 23.01.2023


## ఫాంహౌస్ కుట్ర కేసు

# బిఎల్ సంతోష్, తుషార్‌కు సిట్ నోటీసులపై హైకోర్టు స్టే మరో ఆరువారాల పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో నిందితులుగా పేర్కొనబడిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన తుషార్‌లకు సిట్ జారీ చేసిన తాఖీదులపై హైకోర్టు ఇచ్చిన స్టే మరో ఆరు వారాలు పొడిగించబడింది. ఈ మేరకు హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది అక్టోబర్ నెల 26వ తేదీన వెలుగు చూసిన ఈ కేసుకు సంబంధించి రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు అరెస్ట వడం తెలిసిందే. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి బిఎల్ సంతోష్, తుషార్ సహా అనేక మందికి తాఖీదులు జారీ చేసింది. ఇందులో నందకుమార్ సతీమణి, న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్ తదితరులు విచారణకు హాజరై తమ వాంగ్మూలం ఇచ్చారు.

అయితే బిఎల్ సంతోష్, తుషార్ సహా మరికొందరు హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారు. ఈ స్టే ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి బదిలీ చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను సర్కారు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా అక్కడ దీనిపై విచారణ జరుగుతోంది. మరో వైపు బిఎల్ సంతో ష్, తుషార్‌లకు సిట్ నుంచి అందిన తాఖీదులపై హైకోర్టు గతంలో ఇచ్చిన స్టే గడువు సోమవారంతో ముగియడంతో వారి తరపు న్యాయవాది కోర్టుకు హాజరై స్టేను మరికొంత కాలం పొడిగించాలని వేడుకున్నారు.

దీనిపై విచారించిన న్యాయమూర్తి మొదట రెండు వారాల గడువు ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే ఈ కేసుకు స ంబంధించి హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై సర్కారు డివిజన్ బెంచ్‌లో పోరాడుతున్న విషయాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించిన విచారణ పూర్తయ్యేసరికి మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. దీంతో బిఎల్ సంతోష్, తుషార్‌లకు అందిన తాఖీదులపై వున్న స్టేను మరో ఆరువారాల పాటు పొడిగించి కేసు విచారణను అప్పటికి వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

# అనాథలు సర్కారు బిడ్డలే .. హామీ నిలబెట్టుకోవాలి

- 30న ఇందిరాపార్క్ వద్ద అనాథల హారిగోస
- మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్, జపనవరి 23, ప్రభాతవార్త:** అనాథలకు సరైన ఆదరణ లేక అన్ని రంగాల్లో అణిచివేతకు వివక్షకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని మహజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అనాథ హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో అనాథల హక్కుల విషయంలో ప్రభు త్వం ఇచ్చిన హామీలు, మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదనలు గుర్తు చేస్తూ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ హరగోపాల్, కాంగ్రేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లురవి, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, టిడిపి నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ అనాథలు సర్కారు బిడ్డలేనని ప్రభుత్వం మాట ఇచ్చి మరిచిపోయిందన్నారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల మద్దతు పెరిగితేనే అనాథల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నాడు సిఎం కెసిఆర్ యాదగిరి గుట్టలో అనాథలకు రెసిడెన్షియల్ స్కూల్ కట్టిస్తామని ఏడు సంవత్సరాలు అవుతుందన్నారు. అనథలకు గురుకులాలు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, సరూర్‌నగర్‌లో ప్రత్యేక భవనం నిర్మించి ,కేజీ టు పిజీ ఉచిత విద్య అందించాలన్నారు. అనాథలకు ప్రోత్సాహకాలు ఇచ్చి ఆదుకోవడంలో పాటు అనాథలకు విద్యాఉద్యోగ అవకాశాలల్లో ఐదుశాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న ఇందిరాపార్క్ వద్ద అనాథల హరిగోశ పేరిట దీక్ష చేస్తామని ప్రకటించారు.




వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విష ఫలితాలను లక్షలు, కోట్ల మంది ప్రజలు అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# పోలవరానికి మోక్షమెప్పుడు?


ఆంధ్రప్రదేశ్ ప్రజల కలలపంట లక్షలాది ఎకరాల సాగునీరుతోపాటు మరెన్నో ప్రాంతాలకు తాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు ఏ ముహుర్తాన శ్రీకారం చుట్టారోకానీ అన్నీ అడ్డంకులే. ప్రారంభించినప్పటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉంది. దాన్ని అధిగమించేసరికి మరొక అడ్డంకి. ఇలా అడ్డంకుల మీద అడ్డంకులు దాటుకుంటూముందుకు వెళ్తున్నా అడ్డంకులు ఆగడం లేదు. ఇలా దశాబ్దాల తరబడి ఆటంకాలతో నత్తనడక నడుస్తున్నది. ఈ అడ్డంకులు దాటుకొని ఎప్పటికి పూర్తవుతుందో ఇతిమిథంగా తెలియని పరిస్థితి. కేంద్రానికి కూడా ఈ విషయంలో పూర్తి స్పష్టత లేదని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. కానీ ఆనాటి నుండి ఏదోఒక అడ్డంకి వస్తూనేఉన్నది. ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఐదువందల కోట్లరూపాయల వ్యయంతో తాడిపూడి, పుష్కరం, ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదని అనుకున్నారు. పోలవరం ఆయకట్టులోని దాదాపు ఏడులక్షల ఇరవైవేల ఎకరాల్లో పుష్కరం, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరుఅందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టి ఆగమేఘాలపై పూర్తి చేశారు. పోలవరం నిర్మాణం పరిశీలనలో ఉన్నప్పుడు ఆ రెండు ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ఏమాత్రం సమంజసం కాదని ఇంజినీరింగ్ అధికారులు అప్పట్లో స్పష్టంగానే చెప్పారు. పోలవరం నిర్మాణం జరిగి ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించే పరిస్థితులు ఈ రెండుఎత్తిపోతల పథకాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని అప్పట్లో ఇంజినీర్లు వాదించారు. కానీ కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒకరిద్దరి అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పోలవరం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా ఆనాటి పాలకులు ఆ రెండు ఎత్తిపోతల పథకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇందుకు రాజకీయాలు కూడా పెద్ద కారణంగా చెప్పొచ్చు. తెలంగాణలో దేవాదుల ఎత్తిపోతల పథకం చేపడుతున్నాం కనుక అక్కడ ఆంధ్రప్రాంతాల్లో ఈ రెండు ఎత్తిపోతల పథకాలు చేపట్టకపోతే ప్రాంతీయ విబేధాలు ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని, పాలకులను భయపెట్టి భంగపడి వీటిని మంజూరు చేయించారు. ఇందులో కొందరు కాంట్రాక్టర్ల హస్తం కూడా ఉందని చెప్పొచ్చు. అంతటితో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. కానీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలవరానికి మళ్లీ ప్రాణం పోశారు. చాలావరకు అడ్డంకులు దాటించారు. ఢిల్లీలో తనశక్తియుక్తులు అన్నీ ఉపయోగించి అనుమతులు తెచ్చారు. అప్పుడూ, ఇప్పుడు ప్రధానంగా ఉన్నది ముంపు సమస్యే. ఆ ముంపులో నష్టపోతున్నది ఎక్కువగా గిరిజనులే. మామూలు పౌరుల జీవనానికి, గిరిజనులజీవనానికి చాలా తేడాఉన్నది. తొంభైశాతంపైగా నిరక్షరాస్యులు. అమాయకత్వం మూర్తీభవించిన అడవి బిడ్డలు. అడవితోనే వారి జీవనం పెనవేసుకుపోయింది. తరతరాలుగా ఆ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ఆ ప్రదేశాలను వదిలి ఎక్కడికో వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోవడం అంటే ఒడ్డుకు విసిరివేసిన చేపపిల్లల వలే విలవిల్లాడిపోతారు. మన రాష్ట్రాలకు సంబంధించేకాదు ఈ సమస్య. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉంది. దేశంలో అత్యధికభూమి ముంపునకు గురయ్యేది, నిరాశ్రయులయ్యేది ఇక్కడే. దాదాపు మూడువందల డెబ్భైమూడు గ్రామాలకుపైగా లక్షాఐదువేల కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇప్పటి వరకు పదిహేను, ఇరవై వేల కుటుంబాలకంటే పునరావాసం పూర్తికాలేదనే చెప్పొచ్చు. వీరు కోల్పోయిన భూమికి పరిహారంగా గిరిజనులకు ప్రత్యామ్నాయభూమి ఇవ్వడం తోపాటు పునరావాసకాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. పునరావాస కాలనీలకు దాదాపు తొమ్మిదివేల ఎకరాలకుపైగా భూమిని సేకరించాల్సి ఉండగా సగం కూడా పూర్తయినట్లు లేదు. ఇక భూసేకరణ పునరావాసానికి దాదాపు ముప్పైఐదువేలకోట్ల రూపాయలు అంచనా వేస్తే ఇప్పటివరకు పదివేల కోట్లకు కూడా మించలేదనే చెప్పొచ్చు. 2022లోగా అన్ని పూర్తి చేసి ప్రాజెక్టునుండి నీటి విడుదల చేస్తామనేమాటలు కాగితాలకే పరిమితమైపోయాయి. మరొకపక్క ప్రాజెక్టునిర్మాణ వ్యయం కూడా పెరిగిపోతున్నది. కేంద్రవనరుల మంత్రిత్వ శాఖ 2017-18 ధరలప్రకారం ఆమోదం తెలిపిన యాభై ఐదువేల ఆరువందలయాభైఆరు కోట్లతోపాటు 2013-14 ధరలప్రకారం ముప్పైవేల ఏడువందల పెద్దనిమిది కోట్లకు సంబంధించిన వివరాలను కూడా కేంద్రం పంపింది. ఈ అంచనాలను పరిశీలించడానికి కేంద్ర ఆర్థికశాఖ మరొక కమిటీని నియమించింది. ఈ కమిటీ 2017-18 ధరలను నలభైఏడువేల కోట్లకుతగ్గించింది. తాగునీటి సరఫరా, విద్యుత్ బ్లాక్ నిర్మాణానికి అయ్యేఖర్చును వేరు చేశారు. మొత్తానికి ఇలా వ్యయ అంచనాలను తగ్గిస్తూ కేంద్రం చర్యలు తీసుకుంటుండడంతో ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకలో పడింది. దీనికితోడు మొన్నటి వర్షాలుకూడా ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకాలేకాదు నష్టాలు కూడా కలిగించాయి. ఇదే పరిస్థితికొనసాగితే పోలవరం నిర్మాణం మరోదశాబ్దం పట్టే అవకాశాలున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విభజన చట్టంప్రకారం కేంద్రం చొరవ తీసుకొని ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులుకేటాయించడమే కాదు ముంపునీటి సమస్యను మూడురాష్ట్రాల ప్రతినిధులతో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయంతీసుకొనిప్రాజెక్టును పూర్తిచేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

> ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

> మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### గ్రామీణ వలసలను నిరోధించాలి

నానాటికి మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానికసంస్థల బకాయినిధులు విడుదల చేయకపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు, సాగునీరు, ఉపాధిసక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణరైతులు, రైతు కూలీలు పట్టణబాట పట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి. ఇక పట్టణాలు, నగరాలు వలసల ప్రవాహంతో కిక్కిరిసి మురికివాడలు, జల, వాయు, కాలుష్యాల వంటి ఎన్నో సమస్యలకు తోడు కొత్తగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలతో పౌర సేవలను సక్రమంగా అందించలేక స్థానిక యంత్రాంగాలు సతమతమవుతున్నాయి. ఇకనైనాఅసంపూర్తిగా మిగిలిపోయినహంద్రినీవా, నగరి కాలేరు, వెలుగొండ, అన్నమయ్యవంటి చిన్న తరహా నీటి ప్రాజెక్టులనైనా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-తిరుమలశెట్టి, సాంబశివరావు, నరసరావుపేట

### కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి మోక్షమెప్పుడు?

కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనకు ఇప్పటికి 43 సంవత్సరాలు గడిచినా దానికి మోక్షం లభించకపోవడం బాధాకం. కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని1980లోనే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ వాగ్దానం చేశారు. తర్వాత 14 ఎపి పునర్విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరిచినా ఇప్పటికీఏఒక్క బడ్జెట్‌లోఆమోదం లభించలేదు. విభజన చట్టంలోని హామీలను ఆరునెలల్లోపు అమలుచేయాల్సి ఉండగా రాజకీయ కారణాలవలన కేంద్రం పక్కన పడేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచిత్రంగా 2021 జూన్ నెలలో ఇప్పుడున్న కోచ్ ఫ్యాక్టరీలతోనే దేశ అవసరాలు తీరుతాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

ప్రజలకు రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసాలేకుండాపోయింది. ఇటీవల ప్రారంభించిన వందే భారత్ రైలు కూడా డబ్బులున్నవారి కోసమే అన్నట్టుగా ఉంది. తమది పేదలపార్టీ అంటారు. చేస్తున్న పనులేమో ధనవంతుల కోసమే అన్నట్టుగా ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### కరోనా మింగిన విద్యాప్రమాణాలు

మనదేశంలో ప్రాథమిక విద్యాప్రమాణాలపై ఎప్పటికప్పుడు సర్వే చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ ప్రథమ్ తాజాగా విడుదల చేసిన తాజా గణాంకాలు విద్యపై కరోనా దెబ్బ ఎంతబలంగా ఉందో తెలియచేస్తున్నాయి. రెండేళ్ల తర్వాత ఆరు వందల జిల్లాల్లో ఏడు లక్షల మంది విద్యార్థుల్ని పరిశీలించి తయారు చేసిన ఆ నివేదిక ప్రకారం విద్యార్థుల్లో అభ్యసనం, గణితంలో ప్రతిభా సామర్థ్యాలు దశాబ్దకాలం నాటి స్థితికి దిగజారి వెనుకబడ్డాయి. రెండేళ్ల కరోనా కారణంగా మూతపడిన బడులు, అటకెక్కిన చదువులుఈదుస్థితికి కారణం. అయితే విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో పెరగడం శుభసూచకం. ఇప్పుడు అన్ని రాష్ట్రప్రభుత్వాలూ విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి. కోల్పోయిన విద్యాప్రమాణాలు త్వరగా సాధించేందుకు ప్రమాణాలు పెరిగేటందుకు కృషి చేయాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### డిగ్రీ తర్వాత నేరుగా పిహెచ్‌డి!

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఇక నుండి పిహెచ్‌డిలో ప్రవేశం పొందవచ్చని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రకటించింది. అయితే సంప్రదాయ కోర్సులైన బి.ఎ. బి.కామ్, బియస్సీ లాంటి డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వారికి ఈ అవకాశం ఉందా? లేదా? యూజీసీ ప్రకటించిన దాంట్లో దీని ప్రస్తావన లేదు. పిహెచ్‌డి కార్యక్రమాన్ని లోపరహితంగా తయారు చేయాల్సిన బాధ్యత యూజీసీ అధికారులపై ఉంది. యూజీసీ ప్రకటించిన దానిప్రకారం బిఈ, బిటెక్, ఆనర్స్ గ్రీ, బీ ఫార్మసీ, ఫార్మా-డీ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో విద్యార్థులు పీజీతో నిమిత్తం లేకుండానే పిహెచ్‌డికోర్సుల్లో చేరేందుకుఅర్హులని ప్రకటించింది. అయితే పీజి లేకుండా పిహెచ్‌డి చేసిన అభ్యర్థులు లెక్చరర్ పోస్టుకుఅర్హులేనా? అన్న విషయం కూడాయూజీసీ అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

### అన్నారంలో బస్టాండ్ నిర్మించాలి

వరంగల్ జిల్లా పార్వతీగిరి మండలంలో అన్నారం గ్రామంలో ఉన్న దర్గా దర్శనంకోసం ప్రతిరోజు ప్రయాణికులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వస్తుంటారు. ప్రయాణికుల, యాత్రికుల, భక్తుల, సౌకర్యార్థం అన్నారంలో తప్పనిసరిగా బస్టాండ్ నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడి నుండి బస్సులు వరంగల్, వర్ధన్నపేట, తొర్రూర్, నర్సంపేట, బస్సుడిపోలకు వివిధమండలాలు వివిధ గ్రామాలనుండినడుస్తున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వస్తుంటారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోర్టులు ప్రాంతీయ భాషల్లోనే నడవాలి..

**జిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రొసీడింగ్స్ తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం, రాజ్యాంగ ఆశయాలు, శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహన ఉండాలి.**



తడకమళ్ల మురళీధర్

ప్రామిసరీ నోటు విలువ మూడేళ్లు మాత్రమే ఉంటుంది. అంటే అప్పు పత్రం మీద రాసిన డబ్బు వడ్డీతో సహా తిరిగి చెల్లించకపోతే డబ్బు రాబట్టుకోవడానికి మూడేళ్లలోపుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. ఒక్క రోజు ఆలస్యమైనా దావా వేసే హక్కు కోల్పోతారు. ఒకవేళ గడువు చివరి రోజు న్యాయస్థానానికి అధికారిక సెలవు లేదా వేసవి కాలం సెలవులు లాంటివి ఉన్నట్లయితే తదుపరి పనిదినం రోజు దావా వేసుకునే అవకాశం ఉంది. ప్రామిసరీ నోటు రాసి ఇచ్చిన మూడేళ్ల లోపు కొంత డబ్బు చెల్లించినట్లయితే మిగతా డబ్బు రాబట్టుకోవడానికి ఆ తేదీ నుండి మరో మూడేళ్ల గడువు లోపుగా దావా వేసుకోవచ్చు. డబ్బు రాబట్టుకోవడానికి విధిగా లాయర్ ద్వారా మాత్రమే నోటీసు పంపించాల్సిన అవసరం లేదు. డబ్బిచ్చిన వ్యక్తి స్వయంగా కూడా రాతపూర్వక నోటీసు పంపవచ్చు. మౌఖికంగా అడిగిన దానికి బలమైన సాక్ష్యం ఉండదు కాబట్టి రాతపూర్వక నోటీసు పంపటం ఉత్తమం. అడిగే వడ్డీ సహేతుకంగా ఉండాలి. చెక్కు ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన అప్పును కూడా ఇదే విధంగా రాబట్టుకోవచ్చు. తిరిగి చెల్లించవలసిన అప్పు చెక్కు రూపేణ ఇస్తే, ఆ చెక్కు బౌన్స్ అయినట్లయితే ముప్పైరోజుల్లో ఆ విషయం తెలియచేస్తూ అప్పు చెల్లించాలని నోటీసు ఇవ్వాలి. నోటీసు ముట్టిన 15రోజుల్లో అప్పు చెల్లించకపోతే మరో నెల లోపుగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్రకారం క్రిమినల్ కేసు వేసుకోవచ్చు. దానితోపాటు చెల్లించిన అప్పు రాబట్టుకోవడానికి వ్యాజ్యం కూడా వేసుకోవచ్చు. ఏళ్లకొద్దీ ఒకరికే ఇల్లు అద్దెకిచ్చినా, ఏళ్ల కొద్ది ఒకరికే భూమిని కౌలుకిచ్చినా, కిరాయిదారు లేదా కౌలుదారు శాశ్వతంగా యజమాని అవుతాడనే అపోహ చాలా మందిలో ఉంది. ఇటువంటి సందర్భంలో యజమానికి ఉన్నటువంటి యాజమాన్య హక్కులపై పూర్తి భరోసా ఉంటుంది. రాజు కంటే మొండి గొప్ప అనే సూక్తి పాటించి కిరాయిదారు లేదా కౌలుదారు మొండికేస్తే దావా వేసుకోవాలనేది వేరు విషయం. ప్రతి వ్యాజ్యానికి వేర్వేరు కాలపరిమితి విధిస్తూ చట్టాలు చేయబడ్డాయి. చట్టం నిర్ణయించిన కాల పరిమితిలోగా వ్యాజ్యం వేయకపోతే శాశ్వతంగా హక్కు కోల్పోయే ప్రమాదముంది. భూమిలో హక్కు నిర్ణయ దావా, అక్రమ స్వాధీనంలో ఉన్న భూస్వాధీన దావా, మోటార్ వాహన ప్రమాదానికి బీమా కంపెనీ నుండి నష్ట పరిహారం కోరేదావా, చికిత్సలో డాక్టర్ల నిర్లక్ష్యానికి పరిహారంకోసం వ్యాజ్యం, భార్యాభర్తల వైవాహిక జీవితానికి సంబంధించిన వ్యాజ్యం ఇలా ప్రతి దానికి కాల పరిమితి విధించబడింది. ఈ విషయాల్లో ప్రజలకు కనీస అవగాహన కల్పించడం కోసమే



దేశంలోని ప్రతిజిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తి తన పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లోని వాడవాడ సందర్శించి, ముందుగా ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక న్యాయవాదులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచులు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో న్యాయసేవాధికార సంస్థలచట్టానికి అనుగుణంగా న్యాయ అవగాహన సదస్సులు విరివిగా నిర్వహించి, ప్రజలకు న్యాయపరమైన విషయాలను తెలియచేయడమే కాకుండా, ఇతర శాఖలలో వారు ఎదుర్కొనే సమస్యలను రాతపూర్వకంగా తీసుకొని, పరిష్కారానికి దోహదపడుతున్నారు. న్యాయమూర్తులు లేదా న్యాయవాదుల కోసం కాకుండా కక్షిదారులను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయబడ్డాయి. అయితే కొన్నిసార్లు పార్లమెంటు, శాసనసభల్లో సరైన చర్చ జరగకుండానే రాత్రికిరాత్రే హడావిడిగా చేసే చట్టాలు కోర్టుల న్యాయసమీక్షలో వీగిపోతున్నాయి. అవసరమైతే చేయబోయే చట్టం ముసాయిదాను నిపుణుల అభిప్రాయం కోరుతూ పబ్లిక్ డొమైన్‌కు విడుదల చేయాలి. బాధితులు చట్టాలు కల్పించిన హక్కును నిర్భయంగా వినియోగించుకున్న నాడే ప్రజల్లో చట్టాలపై అవగాహన ఉన్నట్లు భావించవచ్చు. ఊహాజనితమైన కేసులు వేసే వారి పనిని కోర్టులే దండిస్తాయి. జిల్లా, తాలూకాస్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రొసీడింగ్స్‌తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం, రాజ్యాంగ ఆశయాలు, శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహనఉండాలి. పాఠశాల స్థాయి నుండే విద్యార్థినీ విద్యార్థులను కోర్టు ముందస్తు అనుమతితో అక్కడి కార్యకలాపాలను వీక్షించేందుకు తీసుకెళితే వారితోపాటు ఉపాధ్యాయులకు చట్టం-న్యాయం అనే విషయాలపై కొంత పరిణతి పెరుగుతుంది. ఇదే రీతిన శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తే యువతకు రాజ్యాంగ విలువలు అంటే ఏమిటోతెలుస్తుంది. ఓటేసి తామెన్నుకున్న నాయకుల పనితీరు గ్రహించి భవిష్యత్తులో మంచి ప్రజా నాయకులుగా ఎదిగే ఆస్కారం ఉంది. విద్యార్థినీ విద్యార్థులు, యువత, సామాన్య కక్షిదారులు చట్టాలను లోతుగా అర్థం చేసుకునే రీతిలో కోర్టుల్లో ప్రాంతీయ భాషలకే ప్రాధాన్యతనిచ్చే చర్యలు చేపట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితమే కోర్టు కార్యకలాపాల్లో తెలుగును అమలు చేయాలంటూ విడుదలచేసిన రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు వివిధ కారణాల చేత అమలుకు నోచుకోలేదు. ముందుగా ఆంగ్లంలో ఉన్న చట్టాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేసేచర్యలు యుద్ధప్రాతిపదికనఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. సామాన్యకక్షిదారులే కాకుండా జూనియర్ న్యాయవాదులుకూడా ఆంగ్లంలో ఉన్నటువంటి చట్టాలను గ్రహించుటలో ఇబ్బందిపడుతున్నారనే వాస్తవాన్ని కాదనలేం. పౌరులు ముందుడగు వేయాలంటే ప్రభుత్వాల చేయూత అవసరం. ●

(రచయిత: విశ్రాంత జిల్లా న్యాయమూర్తి)

# పతనం అంచున పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ

శ్రీరామ్

నాడు అఖండ భారతావనిలో భాగమై నేడు 24కోట్ల జనాభాతో ప్రపంచంలో ఐదవ అత్యధిక జనాభా గల దేశం పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి జారుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. ఆసియా ఖండంలో శ్రీలంక అఫ్ఘానిస్థాన్‌ల తర్వాత అత్యంత తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్నిఎదుర్కొంటూ అంతర్జాతీయ సహకారం కోసం పాకిస్థాన్ ఆశగా ఎదురుచూస్తుంది. భారతదేశం కంటే ఒక రోజు ముందుగా బ్రిటిష్ వారు నుండి స్వాతంత్ర్యం పొందిన పాకిస్థాన్ ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కానీ భారత్ మాత్రం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థికవ్యవస్థగా ఎదిగి విశ్వగురువుగా ప్రపంచంలో అడుగులువేస్తూ తన ప్రస్థానాన్ని బలోపేతం చేసుకుంటుంటే పాకిస్థాన్ మాత్రం ఉగ్రవాద స్థావరంగామారి రాజకీయ అస్థిరతతో అవినీతితో దివాలా తీసిన ఆర్థికవ్యవస్థతో దేశ ప్రజలకు కనీస అవసరాలుకూడా కల్పించలేని దేశంగా ఆర్థికసంక్షోభంలోకి కూరుకుపోతున్న ఛాయలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. భారత ఉపఖండంలో శ్రీలంక ఆర్థికసంక్షోభాన్ని మరువక ముందే మరొకదేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని విలవిల్లాడుతున్నట్లుగా కనిపిస్తుంది. రోజురోజుకీ అడుగంటిపోతున్న విదేశీ మారక ద్రవ్యనిల్వలు వేగంగా పతనమవుతున్న పాకిస్థాన్ రూపాయి విలువ హైపర్ ఇన్‌ఫ్లేషన్‌తో ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగి విదేశీ రుణభారంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం దిశగా పయనిస్తుంది. గత యేడాది 16.6 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారక ద్రవ్య నిలువలు ప్రస్తుతం 5.6 బిలియన్ డాలర్లకు చేరుకొని మూడు వారాల దిగుమతులకు మాత్రమే సరిపోయే స్థాయికి విదేశీ మారకద్రవ్య నిల్వలు పడిపోవడంతో గ్యాస్‌పెట్రోలియం ఇంధన వంటనూనెలు లాంటివస్తువులను దిగుమతి చేసుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటుంది. దేశంలో ద్రవ్యోల్బణం 42 శాతానికి చేరుకోవడంతో వంటనూనెలు గోధుమపిండి, నెయ్యి లాంటి నిత్యావసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగిపోతున్నాయి. వంటనూనెలను అత్యవసర వస్తువుల జాబితా నుండి తొలగించారు. ప్రస్తుతం వివిధ వస్తువులపైన ఇచ్చేటటువంటి సబ్సిడీలు తొలగించడం వలన వినియోగ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సబ్సిడీపైన ప్రభుత్వం ఇచ్చేగోధుమపిండి కోసం ప్రజలు పడిగాపులు కాయడమేకాదు మరికొన్ని చోట్ల తొక్కిసలాటలు కూడా జరుగుతున్న ఉదంతాలు పాకిస్థాన్‌లో కనపడుతున్నాయి. పాకిస్థాన్‌లో ఒకవైపు ఆర్థికసంక్షేమం మరొకవైపు ఆహారసంక్షోభం భవిష్యత్తులో తలెత్తే అవకాశం కనబడుతుంది. రష్యా నుండి నాలుగులక్షల 50వేల టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవడంవలన ఆహారసంక్షోభాన్ని అధిగమిస్తామని పాకిస్థాన్ భావిస్తుంది. కానీ రాబోయే రంజాన్ మాసం నాటికి ఆహారకొరత పాకిస్థాన్‌లో మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. డాలర్‌తో పాకిస్థాన్ రూపాయి మారకం విలువ 227 రూపాయలుగా రూపాయి విలువ పడిపోవడం వలన దిగుమతులపై తీవ్రప్రభావం చూపెడుతుంది. ఇంధనం, పెట్రోలు, గ్యాస్ లాంటి కీలకమైన వినియోగ వస్తువులను దిగుమతి చేసుకోవడానికి విదేశీ మారక ద్రవ్యనిల్వలు అడుగంటిపోవడం వలన పాకిస్థాన్ ప్రభుత్వం ఇంధన పొదుపు చర్యలకు ఉపక్రమించింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా రాత్రి ఎనిమినిదిన్నరగంటలకే మార్కెట్ల మూసివేత పది గంటలకే రెస్టారెంట్లు, ఫంక్షన్‌హాల్‌ల మూసివేత లాంటి చర్యలు చేపట్టిందంటే పాకిస్థాన్‌లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. 2021 నాటికి పాకిస్థాన్ అప్పులు29 లక్షల 51వేల కోట్ల రూపాయలకి చేరుకోవడం వలన అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుండి మిత్ర దేశాలనుండి కొత్త అప్పులు పుట్టని స్థితిలోకి పాకిస్థాన్ వెళ్లిపోవడం వలన ప్రస్తుత పరిస్థితి నుండి గట్టెక్కే అన్ని మార్గాలు మూసుకుపోయినట్లుగానే కనబడుతుంది. ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి ద్రవ్యసంస్థలు అప్పు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. పాకిస్థాన్‌లో ఏర్పడిన పౌరప్రభుత్వాలున్నీ సైన్యం చెప్పుచేతల్లో వారి దయాదక్షిణ్యాలపైన ఆధారపడిపనిచేయడం వలనరాజకీయ అస్థిరత మూలంగా పాకిస్థాన్ భారీమూల్యాన్ని చెల్లించుకున్నట్లుగా కనిపిస్తుంది. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి నెట్టబడుతుంటే ప్రధానమంత్రి పదవిని కాపాడుకోవడానికి మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అధికారంలోకి రావడానికి, ప్రస్తుత ప్రధానమంత్రి షాబాష్ షరీఫ్ రాజకీయాలలో మునిగి తేలడం కూడా పాకిస్థాన్ ప్రస్తుత స్థితికి కారణంగానే భావించాలి. పాకిస్థాన్ పాలకుల అవినీతి కూడా పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థని పెద్దఎత్తున దెబ్బతీసింది అనేచెప్పాలి. పాకిస్థాన్ పాలకులు పాకిస్థాన్‌ని ఉగ్రవాదస్థావరంగా మార్చడం అఫ్ఘాన్‌పరిణామాలు ప్రతికూలంగా మారటం, కాశ్మీర్ ఉగ్రవాద ప్రేరిత కార్యకలాపాలకు ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సహాయం చేయడం, భారత్ నుండి భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉంది అనేక అపోహాలతో రక్షణ రంగంపై అవసరానికి మించి బడ్జెట్‌లో ఖర్చు చేయడం, చైనా నుండి పెద్ద ఎత్తున అప్పులు తీసుకోవడంతో పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ తీవ్రసంక్షోభంలోకి నెట్టివేయబడింది అనేచెప్పాలి. ఇప్పటికైనా పాకిస్థాన్ పాలకులు భారత్‌పై తమ గుడ్డి వ్యతిరేకతను పక్కనపెట్టి భారత్‌తో వ్యాపార రక్షణశాంతి ఆర్థికపరమైన దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకుంటే పాకిస్థాన్‌కి అంతర్జాతీయంగా కలిసివచ్చే అంశమే. ఉగ్రవాద కార్యకలాపాలకు స్వస్తి చెప్పి ప్రపంచ ఆర్థికవ్యవస్థతో స్నేహ సంబంధాలు మెరుగుపరచకపోతే పాకిస్థాన్ మరింత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. పాకిస్థాన్ ప్రస్తుతం సంక్షోభంనుండి బయటపడటానికి 30బిలియన్‌డాలర్లు అవసరమవుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తుంది. ●

# బయ్యారం ఉక్కు-విభజన చట్టం ఇచ్చిన హక్కు

గౌని ఐలయ్య

రాష్ట్రమంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 12.1.2023న జిందాల్ యండి సజ్జన్ జిందాల్‌తో సమావేశమై బయ్యారంలో ఉక్కు పరిశ్రమను పెట్టమని ఆ సంస్థను ఆహ్వానించి, కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వం బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టబోమని తెగేసి చెప్పిన తర్వాత కెటిఆర్ స్వయంగా జిందాల్ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మరీ కేంద్రం ముందుకు రానందున మీరైనా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టండని కోరటంతో వారు తెలంగాణ ప్రభుత్వ పనితీరును తెగ పొగిడి సానుకూలంగా స్పందించారు. షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజన చట్టాలను ఉల్లంఘించిన జిందాల్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఎలా పెడుతుంది? పెడితే ఆ పరిశ్రమ వల్ల ఈ ప్రాంత ప్రజలకు, ఆదివాసీలకు, గిరిజనులకు కలిగే లాభమేమిటి? స్పష్టం చేయాల్సిన బాధ్యత కెటిఆర్‌పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. గతంలో బయ్యారం ఉక్కును రక్షణ ప్రైవేట్ స్టీల్స్‌కు కేటాయిస్తే ఈ ప్రాంతప్రజలు పెద్దఎత్తున పోరాటాలు చేశారు. ప్రైవేట్ పరిశ్రమ వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, జాతి సంపదను దోచుకెళతారని తెలంగాణలో పెద్దఎత్తున ఉద్యమాలు పెల్లుబుకటంతో నాటి రోశయ్య ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఆనాడు ఈ ఉద్యమంలో టిఆర్‌ఎస్ పార్టీ కూడా పాల్గొన్నది. ఇదే టిఆర్‌ఎస్ నేడు అధికారంలో ఉండి బయ్యారం ఉక్కును జిందాల్‌కు కట్టబెట్టడానికి పూనుకొంటున్నది. జిందాల్ దేశంలోనే పెద్ద కార్పొరేట్ కంపెనీ. అలాంటి జిందాల్ ప్రైవేట్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెడితే ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీఉండదు. ప్రైవేట్ కంపెనీలో గిరిజనులకు, స్థానికులకు ఉద్యోగాలు లభించవు. రిజర్వేషన్లు అమలుకావు. అసలు ప్రైవేట్ పరిశ్రమలు షెడ్యూల్డ్ ఏరియా అయిన బయ్యారంలో పెట్టడానికి రాజ్యాంగం అంగీకరించదు. జిందాల్‌కిస్తే పరిశ్రమ షెడ్యూల్ ఏరియా అయిన బయ్యారం పరిసరాల్లో ఉండదు. ఇక్కడి ఖనిజాన్ని వారు ఎక్కడోపెట్టే పరిశ్రమకు తరలిస్తారు. దీనివలన ప్రజలకు వీసమెత్తు ప్రయోజనం ఉండదు. ఈ విషయాలన్నీ కెటిఆర్‌కు, బిఆర్‌ఎస్‌పార్టీకి తెలియక కాదు. తెలిసి ఉద్దేశ్యపూర్వకంగానే ప్రైవేట్ వాళ్లను ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ప్రజలు రక్షణ, ఆమోద కంపెనీలను వద్దన్నది జిందాల్‌కు కట్టబెట్టడానికి ఎంతమాత్రం కాదు. అసలు బయ్యారం ఇనుప ఖనిజంలో నాణ్యత లేదని, అందుకే ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకు రావటం లేదని, ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం చెబుతూవచ్చింది. ఈ కారణం వల్లనే బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ పరిశ్రమకు పనికిరాని ఖనిజం జిందాల్‌కెలా పనికొస్తుంది? ఖనిజంలో నాణ్యత ఉండబట్టే లాభాలే ధ్యేయంగా



పనిచేసే కార్పొరేట్ కంపెనీ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకొస్తుందనేది వాస్తవం. బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను పెడతామని 2014 విభజన చట్టంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన బిజెపి ఎనిమిదేళ్లు సాగదీసి ఖనిజంలో నాణ్యత లేనందున బయ్యారంలో ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ పెట్టలేమని తేల్చిచెప్పింది. విశాఖ ఉక్కులాంటి ప్రభుత్వరంగ పరిశ్రమలను తెగనమ్ముతున్న బిజెపి కొత్తగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి సిద్ధంగా లేదని అందరికీ తెలిసిందే. కాని బిఆర్‌ఎస్ పార్టీని పెట్టి దేశవ్యాప్తంగా బిజెపికి ప్రత్యామ్నాయంగా నిలబడతామంటున్న కెసిఆర్ గారు విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంతో పోరాడటానికి పూనుకోలేదు. కనీసం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి ప్రధానితో మాట్లాడే ప్రయత్నం కూడా చేయలేదు. పైపై ప్రకటనలు, రాజకీయ దీక్షలుతప్ప బయ్యారం ఉక్కుపై కెసిఆర్ చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. కేంద్రం ఉక్కు పరిశ్రమపెట్టలేమన్నదే తడవుగా ప్రైవేట్ జిందాల్ కంపెనీకి ఇవ్వచూపడం బిఆర్‌ఎస్ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనం. కెసిఆర్ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో నాలుగులక్షల కోట్ల అప్పులు తెచ్చింది. లక్షాపదివేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, 60వేల కోట్లతో మిషన్ భగీరథలాంటి ప్రజలు అడగని పథకాలను తెచ్చిన ప్రభుత్వం 30వేల కోట్లతో బయ్యారంలో ప్రభుత్వ ఉక్కుపరిశ్రమను పెట్టడం సాధ్యంకానిదేమీ కాదు. ప్రభుత్వ ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అన్నివనరులూ ఇక్కడఉన్నాయి. విశాఖ స్టీల్స్‌కంటే ఎక్కువ లాభాలుగడించే అవకాశాలు, అనుకూలతలున్నాయి. ప్రభుత్వ పరిశ్రమ అయితేనే బయ్యారంలో పెట్టడానికిగాని ఆదివాసీ, గిరిజన, స్థానికులకు, నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి వచ్చిన లాభాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 2015లోనే సెయిల్ ముందుకురాకపోతే జిందాల్‌కిస్తామని కెసిఆర్ చెప్పిన మాటను ఇప్పుడు కెటిఆర్ అమలు చేయనున్నారు. దీనిని తెలంగాణ ప్రజలు ఆమోదించరు. జిందాల్‌కివ్వటం వలన పార్టీకి లాభం ఉండవచ్చు కాని ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇది దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే నిర్ణయం తప్ప వేరుకాదు. బయ్యారం ఉక్కు ఎవరి భిక్షకాదు. సుదీర్ఘపోరాటాలతో విభజన చట్టంలోని 13వక్లాజు ద్వారా సాధించుకొన్న హక్కు. దానిని ప్రభుత్వాలు అమలు చేయకపోతే అందుకోసం పోరాడాలి. నిన్నటిదాకా రాష్ట్ర ప్రభుత్వమే వనరులు సమకూర్చటం లేదని కేంద్రం, కేంద్రమే ముందుకు రావడం లేదని రాష్ట్రం దొంగాట ఆడి ఇప్పుడు ఇద్దరూ ప్రజలనోట్లో మట్టికొట్టి బయ్యారం ఉక్కును కార్పొరేట్‌కు కట్టబెట్ట చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్వతహాగా బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టే పరిస్థితి లేకపోతే వదిలేయండి. భవిష్యత్తులోనైనా ప్రజల ప్రభుత్వ పరిశ్రమకోసం పోరాడి సాధించుకోవడానికి అవకాశం మిగిలి ఉంటుంది. అంతేతప్ప మీ స్వప్రయోజనాల కోసం ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా నిర్ణయం తీసుకకండి. ●

(రచయిత: కన్వీనర్ బయ్యారం ఉక్కుపరిశ్రమ సాధన కమిటీ)

## నేతాజీకి నివాళులు అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



**న్యూఢిల్లీ, జనవరి 23:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని ఇద్దరు నేతలు ట్విట్టర్ వేదికగా నివాళులర్పించారు. ' పరాక్రమ్ దివస్ సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డ నేతాజీకి నివాళులు. ఆయన ధైర్యసాహసాలు, వీర పరాక్రమం, దేశభక్తి ఆదర్శనీయం. నేతాజీ నాయకత్వంలో లక్షలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. ఆయనకు భారతీయులంతా ఎప్పటికీ రుణపడి ఉంటారు అని ద్రౌపది ముర్ము ట్వీట్ చేశారు. పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీకి నివాళులు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన భాగస్వామ్యాన్ని స్మరించుకుందాం. బ్రిటీష్ పాలకులపై నేతాజీ వీరోచిత పోరాటం మరువలేనిది. ఆయన కలలుకన్న భారతాన్ని సాకారం చేసేందుకు కృషి చేస్తున్నాం అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. జనవరి 23, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని కేంద్రం పరాక్రమ్ దివస్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే.



## నౌకాదళంలోకి ఐఎన్ఎస్ వగీర్!

**న్యూఢిల్లీ, జనవరి 23:** భారత నౌకాదళంలోకి మరో జలాంతర్గామి చేరింది. ఐఎన్ఎస్ వగీర్‌ను నౌకాదళానికి అప్పగించే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ పాల్గొన్నారు. ఈ సబ్ మెరైన్‌తో భారతనౌకాదళ సామర్థ్యాలు మెరుగుపడతాయి. దేశ ప్రయోజనాలను ఇది శత్రువులనుంచి కాపాడుతుంది. అంతేకాకుండా సంక్షోభ సమయంలో కీలకమైన నిర్ణయాత్మకమైన ఇంటెలిజెన్స్, నిఘా, పర్యవేక్షణలను అందిస్తుంది' అని నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రాజెక్టు 75 కింద నిర్మించిన ఐదో డీజిల్ ఎలక్ట్రిక్ సబ్‌మెరైన్ ఇది.' వగీర్' అంటే షార్క్ చేప. నిశ్శబ్దంగా, భయం లేకుండా పనిచేయడం దీని ప్రధాన సామర్థ్యం. ఈ పేరును 1973-2001 వరకు వినియోగించిన ఓపాత సబ్‌మెరైన్ నుంచి తీసుకొన్నారు. ఈ కొత్త సబ్ మెరైన్‌ను మాజిగావ్ డాక్ షిప్ బిల్డర్స్ నిర్మించింది. దీని కోసం ఫ్రాన్స్ నుంచి సాంకేతికత భారత్‌కు బదలీఅయింది. ఈ సబ్‌మెరైన్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమ సోనార్లను అమర్చారు. అంతేకాకుండా దీనిపై వైర్ గైడెడ్ టార్పిడోలు కూడాఉన్నాయి. ఈ జలాంతర్గామి నుంచి సబ్ సర్ఫేస్ టూ సర్ఫేస్ క్షిపణులను ప్రయోగించవచ్చు. దీంతో ప్రత్యర్థి నౌకాదళంపై వేగంగా దాడి చేసే సామర్థ్యం లభిస్తుంది. స్పెషల్ ఆపరేషన్ల కోసం శత్రు స్థావరాల్లోకి మెరైన్ కమాండోలను పంపించే సామర్థ్యం ఈ జలాంతర్గామికి ఉంది. సముద్రం మధ్యలో, తీరాలకు అత్యంత సమీపంలో కదూఆ ఐఎన్ఎస్ వగీర్‌ను మోహరించవచ్చు. దేశీయంగా నిర్మించిన అత్యాధునిక సబ్‌మెరైన్లలో ఇదొకటి. దీనిని 2020 నవంబర్‌లోనే ఆవిష్కరించగా, నాటి నుంచి ఫిబ్రవరి 2022 వరకు సముద్రంలో ఆయుధాలు, సోనార్లు సహా వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు.



## ఓ వృద్ధ టీచర్‌ను రోడ్డుపై లాఠీలతో కొట్టిన మహిళా కానిస్టేబుళ్లు

**పాట్నా, జనవరి 23:** బీహార్‌లోని కైమూర్‌లో అమానవీయ ఘటన జరిగింది. ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు 65 ఏళ్ల వృద్ధుడైన ఓ టీచర్‌ని విచక్షణారహితంగా కొట్టారు.నావల్ కిషోర్ పాండే అనే వృద్ధ టీచర్ డిపిఎస్ పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్నారు.పాఠశాలనుంచి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఈఘటన జరిగింది. ఆయన వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. అది పట్టించు కోకుండా పాండే రోడ్డుదాటేందుకు యత్నించారు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ఆయన్ని ఆపేందుకు యత్నించారు.వారిని అతడు పట్టించుకోకుండా ముందుకు వెళ్లేందుకు యత్నించారు. దాంతో, ఆగ్రహానికి గురైన కానిస్టేబుళ్లు ఆయన్ని రోడ్డుమీదే ఆపి లాఠీలతో కొట్టారు. అది గమనించిన ఓవ్యక్తి ఆ ఘటనను వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్టుచేశారు. దాంతో, అది వైరల్ అయింది. ఆ వీడియో చూసిన పోలీస్ అధికారులు ఆ ఇద్దరు కానిస్టేబుళ్లను 3 నెలలపాటు విధుల నుంచి తప్పించారు.

## కేరళలో ఘోర ప్రమాదం ఐదుగురు ఇస్రో ఉద్యోగుల మృతి



**తిరువనంతపురం, జనవరి 23:** కేరళలోని అలప్పుజ జిల్లాలో సోమవారం తెల్ల వారుజామున ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళుతున్న కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు చని పోయారు. మృతులంతా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉద్యోగులని పోలీ సులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను, క్లీనర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వివరించారు. సోమవారం తెల్లవారు జామున బియ్యం బస్తాల లోడ్‌తో ఆంధ్రప్రదేశ్ నుంచి అలప్పుజ వెళుతున్న లారీ ఈ ప్రమాదానికి కారణమైందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన అయిదుగురూ తిరువనంతపురంలోని ఇస్రో క్యాంటీన్ ఉద్యోగులని వివరించారు. అలప్పుజ నుంచి తిరువనంతపురం వెళుతుండగా వాళ్లు ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టిందని వివరించారు. కాగా మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం అలప్పుజ మెడికల్ హాస్పిటల్‌కు తరలించామని, ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతామని పోలీసులు వివరించారు.

# రాహుల్‌తో కాశ్మీరీ పండిట్ల భేటీ

### వారి టౌన్‌షిప్‌ను సందర్శిస్తానని రాహుల్ హామీ




**జమ్ము, జనవరి 23:** జమ్ములో భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కాశ్మీరీ పండిట్ల బృందం కలిసింది. సాంబా జిల్లాలో యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా పండిట్ల ప్రతినిధుల బృందం రాహుల్‌తో భేటీ అయింది. రాహుల్‌తో సమావేశమైన వారిలో కాశ్మీర్ నుంచి వలస వెళ్లిన పండిట్లున్నారు. తమ సమస్యల గురించి వారు రాహుల్‌కు వివరించారు. తమను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడులు జరుపుతున్న అంశం, బాధితులను పరిహారంతో పాటు పలు సమస్యల్ని వారు రాహుల్ దృష్టికి తెచ్చారు. రాహుల్‌ను కలిసిన బృందంలో ఒకరైన సామాజిక కార్యకర్త అమిత్‌కౌల్ మాట్లాడుతూ తాము రాహుల్‌ను జగ్తీ టౌన్‌షిప్‌కు రావాలని కోరామన్నారు. కాశ్మీర్‌నుంచి వలస వెళ్లిన పండిట్ కుటుంబాల కోసం ఆ టౌన్‌షిప్‌ను జమ్మూ, శ్రీనగర్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేశారు.కాశ్మీర్ వెళ్లే క్రమంలో టౌన్‌షిప్‌ను సందర్శిస్తానని రాహుల్ తెలిపారని ఆయన వెల్లడించారు.

యుపిఎ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ప్యాకేజీ కింద ఉద్యోగాలు పొందిన తాము గత ఆరు నెలలుగా నిరసన తెలుపుతున్నామని రాహుల్‌కు వివరించామని కౌల్ తెలిపారు. సమ్మె కారణంతో తమ వేతనాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు. యుపిఎ హయాంలో 2008లో 4000మంది పండిట్లకు వివిధ శాఖల్లో ఉద్యోగాలు కల్పించారు. గతేడాది హింసాత్మక ఘటనల అనంతరం కాశ్మీర్‌లోయలో పని చేస్తున్న వారిలో చాలా మంది ఉద్యోగాలు వదిలేసి వేరేచోట్ల తలదాచు కుంటున్నారు. బుద్గాంజిల్లాలోని ఓ కార్యాలయంలో పని చేస్తున్న రాహుల్‌భట్ అనే పండిట్‌ను ఉగ్రవాదులు గతేడాది మే 12న కాల్చిచంపారు. ఆ తర్వాత మరికొన్ని హింసాత్మక ఘటనలు జరిగాయి. దాంతో,లోయలో పనిచేస్తున్న పండిట్లు తమను వేరేచోటికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యల గురించి పార్లమెంట్‌లోనూ, బయటా ప్రస్తావిస్తానని రాహుల్ హామీ ఇచ్చారని కౌల్ తెలిపారు. తమ సమస్యల గురించి రాహుల్ ఎంతో ఓపికతో విన్నారని రాహుల్‌ను కలిసిన ప్రతినిధుల్లో మరొకరైన జితేంద్ర కచ్రూ తెలిపారు. తమ సామాజికవర్గం సమ స్యల్ని రాహుల్ దృష్టికి తెచ్చినపుడు హృదయ పూర్వకంగా స్పందించారని జితేంద్ర తెలిపారు. బిజెపిపై జితేంద్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ తమ సమ స్యల గురించి ఆలోచించకుండా మత విద్వేషాన్ని వ్యాప్తి చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన విమర్శించారు. కాశ్మీర్‌లో మిలిటెంట్ చర్యలు ప్రారంభం కావడానికి ముందు హిందూ, ముస్లింలం ఎంతో సఖ్య తగా జీవించామని ఆయన గుర్తు చేశారు. తమ సం స్కృతి, వస్త్రధారణ, ఇంటి పేర్లు ఒకే విధంగా ఉం టాయని ఆయన తెలిపారు.

## హిజాబ్ నిషేధం కేసు అత్యవసర విచారణకు సుప్రీం ఓకే



**బెంగళూరు, జనవరి 23:** కర్ణాటకలో హిజాబ్ నిషేధం వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం సోమవారం దీన్ని అత్యవసరం విచారణ జాబితాలో చేర్చింది. అలాగే ఈ కేసు త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కర్ణాటక హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా, పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించాలని కోరారు. కర్ణాటకలోని ప్రభుత్వ కళాశాలల్లో హిజాబ్ కారణంగా చాలా మంది బాలికలు తరగతులకు హాజరు కావడం లేదన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ప్రైవేట్ కాలేజీలకు షిఫ్ట్ అయ్యారని తెలిపారు. తలకు స్కార్ఫ్ ధరించడంపై ఆంక్షలు విధించిన కారణంగా ఒక సంవత్సరం నష్టపోయిన బాలికల ఉదంతాన్ని మీనాక్షి ప్రస్తావించారు. ఫిబ్రవరి 6న ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఆమె తెలిపారు.' చాలా మంది అమ్మాయిలు చదువు మానేయాల్సి వచ్చింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 16న ప్రారంభమవుతున్నాయి. ఇంకో విద్యా సంవత్సరం నష్టపోకుండా ఈ విషయంపై అత్యవసరంగా ఆదేశాలు కావాలి అని మీనాక్షి వాదించారు. వాద నలు విన్న సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ కోర్టు దీనిని పరిశీలించి, అత్య వసర విచారణ జాబితాలో చేరుస్తుందన్నారు. ఈ కేసుకు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని సిజెఐ అన్నారు.

## చూస్తుండగానే బోల్తాపడిన క్రేన్: ముగ్గురు మృతి

**తిరువనంతపురం, జనవరి 23:** తమిళనాడులో ఘోరం జరిగింది. అరక్కోణం సమీపంలో నిర్వహించిన ఓ ఆలయ ఉత్సవాల్లో భక్తులపై క్రేన్ బోల్తా పడడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. మరో 9 మందికి గాయాలయ్యాయి. చెన్నై సమీపంలోని నెమిలిలోని కిల్వీధి గ్రామంలో ద్రౌపతి అమ్మన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు వచ్చారు. మైలేరు ఉత్సవాల్లో భాగంగా స్థానిక గ్రామానికి చెందిన వారు క్రేన్‌పై దేవతా విగ్రహాలను ఊరేగించారు. భక్తులు అందిస్తున్న పూలమాలలను అమ్మవారికి అలంకరించేందుకు 25 అడుగుల ఎత్తైన క్రేన్‌పై ముగ్గురు వ్యక్తులు నిలబడి ఊరేగింపు కొనసాగించారు. అయితే క్రేన్‌పై బరువు ఎక్కువవడంతో క్రేన్ ఒక్కసారిగా బోల్తాపడింది. దీంతో క్రేన్‌పైనున్న ముగ్గురు వ్యక్తులు కిందపడి అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. అయితే ఉత్సవాలను చాలా మంది తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ఇలా క్రేన్ బోల్తా పడుతున్నప్పుడు కూడా విడియో తీశారు. ఈ విడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93, మృతి ఒక్కరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,82,015

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,015కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,346 మంది కోలుకోగా 1934మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,735కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,061కి చేరగా,79,88,517 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,29,451కి చేరింది. అందులో 67,56,656 మంది కోలుకున్నారు.71,572మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,691 చేరింది.అందులో 40,32,231 మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,602కి చేరింది.అందులో 35,56,517 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## దక్షిణాదికి త్వరలో మరో 3 వందే భారత్ రైళ్లు



**న్యూఢిల్లీ, జనవరి 23:** దక్షిణాదికి త్వరలో మరో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాబోతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పటికే రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుపుతోన్న భారతీయ రైల్వే మరో మూడు సెమీ హైస్పీడ్ రైళ్లను పట్టాలెక్కిం చేందుకు ప్రణాళికలు రచిస్తు న్నట్లు అధికారిక వర్గాల పేర్కొం టున్నాయి. ఈ కొత్త రైళ్లు కాచి గూడ నుంచి బెంగళూరు. సికిం ద్రాబాద్ నుంచి తిరుపతి. సికింద్రాబాద్ నుంచి పుణె నగరాల మధ్య సర్వీసులందించనున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశంలో తొలి వందే భారత్ రైలును చెన్నై, బెంగళూరు, మైసూరు మధ్య గతేడాది నవంబర్‌లో ప్రారంభించగా ఇటీవల సంక్రాంతి కానుకగా తెలుగు రాష్ట్రాల మధ్య మరో రైలు సర్వీస్‌ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్, విశాఖప ట్నం మధ్యసర్వీసులు ప్రారం భమైనప్పట్నుంచి ఈ రైలు 100శాతం ఆక్యుపెన్సీతో నడుస్తోం దని అధికారులు చెబుతున్నారు. మరోవైపు కర్ణాటక, తెలంగాణలో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు ఉండటం,వచ్చే ఏడాదిలో ఏపి అసెం బ్లీ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు జరగ నుండటంతో కేంద్రప్రభుత్వం ఆయారాష్ట్రాలపై ప్రత్యేకంగాదృష్టి సారిస్తోంది. దక్షిణాదిపై పట్టుసాధించేందుకు బిజెపిశ్రేణులు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## రాజీనామా చేయాలనుకుంటున్నా.. మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ



**ముంబయి, జనవరి 23:** మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ గవర్నర్ పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు ఇటీవల ప్రధాని మోడీకి చెప్పానని వెల్లడించారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ విషయాన్ని ఆయన పేర్కొన్నారు. దీంతో, 80 యేళ్ల కోశ్యారీ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.' ఇటీవల మోడీ ముంబయి పర్యటనకు వచ్చిన సమయంలో ఆయనతో ఓ విషయాన్ని పంచుకున్నా. అన్ని రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని అనుకుంటున్నట్లు చెప్పాను. నా శేష జీవితాన్ని పుస్తకాలు చదవడం, రాయడం, ఇతర వ్యాపకాలతో గడపాలనుకుంటున్నా. ప్రధాని మోడీ నాపై ఎప్పుడూ అభిమానం చూపిస్తారు. ఈ విషయంలోనూ అలాగే స్పందిస్తారని ఆశిస్తున్నా అని కోశ్యారీ వెల్లడించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోశ్యారీ అనేకసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో ముఖ్యమంత్రిగా తెల్లవారుజామునే ప్రమాణస్వీకారం చేయించడం,మహా వికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన 12మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తిరస్కరించడంలాంటి ఘటనలతో ఆయన వార్తల్లో నిలిచారు. ఇటీవల మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఆ రాష్ట్ర నేతల నుంచి తీవ్ర విమర్శలనెదుర్కొన్నారు. శివాజీని పాతతరం నాయకుడంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆయణ్ని వెంటనే రీకాల్ చేయాలని మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే, ఎన్‌సిపి, కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

## అమెరికాలో కాల్పులు జరిపిన వృద్ధుడు ఆత్మహత్య

### భార్యతో విడాకుల వల్ల మానసిక ఆందోళనతో ఘాతుకం



**లాస్ ఏంజెల్స్, జనవరి 23:** అమెరికాలోని మాంటెరీ పార్క్‌లోని బాల్‌రూమ్ డ్యాన్స్ స్టూడియోలో మారణహోమానికి కారణమని భావిస్తున్న వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. షాట్‌గన్‌తో తనకు తానే కాల్చుకున్నట్లుగా అతడి శరీరంపై గాయం ఉందని పోలీసులు తెలిపారు. అనుమానితుడు చైనా నుంచి వలస వచ్చిన హూ కాన్ ట్రాన్(72)గా గుర్తించారు. ట్రాన్ కాల్పులకు పాల్పడిన తర్వాత కొందరు వ్యక్తులు అతడి ఆయుధాన్ని లాక్కున్నట్లు సమాచారం. అతడు గతంలో ట్రక్కు డ్రైవర్‌గా పని చేశాడు. కాల్పులు జరిపిన డ్యాన్స్ స్టూడియోకు తరచూ వచ్చేవాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అక్కడ అతడి మాజీ భార్యతో కలిసి కాలక్షేపం చేసేవాడని వారు తెలిపారు. అతడు 2006లోనే భార్య నుంచి విడాకులు పొందాడు. ఘటనా స్థలానికి సమీపంలోని సాన్ గాబ్రియేల్‌లో అతడు నివాసం ఉండేవాడు. స్టూడియోలోని వ్యక్తులతో అతడికి పడేది కాదని స్థానికులు తెలిపారు. అతడికి కోపం ఎక్కువని కూడా వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజు మాజీ భార్యను వెతుక్కుంటూ అతడు డ్యాన్స్ స్టూడియోకు వచ్చాడని స్థానిక మీడియా పేర్కొంది. అక్కడ ఆమెను చూడగానే విచ్చలవిడిగా కాల్పులు జరిపినట్లు చెబుతున్నారు. లాస్‌ఏంజెల్స్‌లోని బాల్‌రూం డ్యాన్స్ క్లబ్ వద్ద శనివారం రాత్రి జరిగిన కాల్పుల ఘటనలో 10మంది చనిపోయిన విషయం తెలిసిందే. మెషీన్ గన్‌తో కాల్పులకు పాల్పడ్డది ట్రాన్ అనే వృద్ధుడిగా స్థానిక పోలీసులు గుర్తించారు. భార్యతో విడాకుల అనంతరం మానసికంగా ఆందోళనలో ఉన్న ఆ వృద్ధుడు విచక్షణ కోల్పోవడం వల్లే కాల్పులకు పాల్పడ్డట్టు భావిస్తున్నారు.


## చీకటిలో పాకిస్థాన్

### నేషనల్ గ్రిడ్‌లో భారీ వైఫల్యం



**ఇస్లామాబాద్, జనవరి 23:** తీవ్ర ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్‌కు సోమవారం ఉదయం మరో ఇబ్బంది ఎదురైంది. నేషనల్ గ్రిడ్‌లో భారీ వైఫల్యం చోటు చేసుకోవడంతో పాకిస్థాన్ ప్రజలు కరెంటు కోతలు చవిచూశారు. ఈ మేరకు అక్కడి ఎనర్జీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.' ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం, ఉదయం 7.34 గంటల సమయంలో నేషనల్ గ్రిడ్‌లో వైఫల్యం ఎదురైంది. వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులు ఈ పరిస్థితికి దారితీసింది. ఇదేమీ పెద్ద సంక్షోభం కాదు. వెంటనే పునరుద్ధరణ చర్యలు ప్రారంభమయ్యాయి. కొన్ని గ్రిడ్స్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి' అని తన ప్రకటనలో పేర్కొంది. ప్రధాన నగరాలైన కరాచీ, ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్‌లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించింది. 2021లో కూడా పాకిస్థాన్ ఈ తరహా గ్రిడ్ వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఒకరోజు తర్వాత సాధారణ పరిస్థితికి చేరుకుంది. తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటోన్న పాక్, దేశవ్యాప్తంగా చాలా గంటల పాటు కరెంటు కోతలు విధిస్తోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం తగ్గించేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల పనివేళలను కుదించడంతో పాటు మాల్స్, ఫ్యాక్టరీలు కూడా తొందరగా మూసివేయాలని ఆదేశించింది. రాత్రివేళల్లో వేడుకలపైనా నిషేధం విధించింది. ప్రస్తుతం పాక్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయింది. అక్కడ మూడు వారాల దిగుమతులకు సరిపడా విదేశ మారక ద్రవ్యం మాత్రం మిగిలి ఉంది. కరోనా, ప్రకృతి విపత్తులు ఆ దేశాన్ని కుంగదీశాయి. దాంతో అక్కడ గోధుమ పిండి కోసం తొక్కిసలాట లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

## నేటి నుంచి ఉత్తరభారతంలో భారీ వర్ష సూచన..



**న్యూఢిల్లీ, జనవరి 23:** జనవరి 24 నుంచి ఢిల్లీతోపాటు ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. పర్వతాల్లో మంచు కురిసే అవకాశం ఉందని, పశ్చిమ హిమాలయాల్లో చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.వాతావరణం మేఘావృతమై తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్ రాయ్ తెలిపారు. గత రెండు వారాలుగా కొనసాగుతున్న చలి కొంతమేర తగ్గుముఖం పట్టింది. కానీ ఉత్తరాది నుంచి వీస్తున్న గాలుల కారణంగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో చలితీవ్రత కొనసాగుతోంది. నాసిక్, జల్గావ్, విదర్భలోని కొన్ని జిల్లాల్లో రానున్న రెండు రోజుల పాటు చలి వాతావరణం ఉండే అవకాశం ఉంది. కానీ వాతావరణ శాఖ ఇచ్చిన సూచన ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 2 మధ్య మరఠ్వాడా, విదర్భ, పరిసర ప్రాంతాల్లో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే 25వ తేదీ నుంచి మేఘావృతమైన వాతా వరణం కొనసాగే అవకాశం ఉంది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. ఢిల్లీ సహా ఉత్తర భారతదేశం మొత్తం రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అందువల్ల జనవరి 23 నుంచి మళ్లీ చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశంఉంది. వచ్చేవారంనుంచి ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాం తాల్లో వర్షాలు, కొండప్రాంతాల్లో మంచు కురు స్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

## బ్యాంకు దోచి, ప్లాస్టిక్ సర్జరీ చేసుకుని పరార్

### 25 యేళ్లకు పోలీసులకు చిక్కిన మహిళ




**బీజింగ్, జనవరి 23:** ప్లాస్టిక్ సర్జరీ చేసుకుని, బ్యాంకులో తాను చేసిన దొంగతనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసింది చైనాకు చెందిన మహిళ. తన నేరాన్ని దాచి, కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఆమె చివరకు 25 ఏళ్లకు పోలీసులకు చిక్కింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చైనాకు చెందిన ఆ మహిళ పేరు చెన్ వైల్. 1997లో ఆమె యెకింగ్‌లోని చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంకులో క్లర్క్‌గా విధులు నిర్వర్తించేది. ఆ సమయంలో ఒకరోజు బ్యాంకింగ్‌వ్యవస్థలోని ఒక లోపాన్ని గుర్తించింది. నగదును ఉపసంహరించుకునే ముందు డబ్బు మొత్తాన్ని ఎడిట్ చేసుకునే అవకాశం ఉందని గ్రహించింది. దానిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని యోచన చేసింది. అందుకు తగ్గట్లే తన ఖాతాలో మొత్తం డబ్బును ఎడిట్ చేసి తనకు కావాల్సినంత జతచేసి, దానిని ఉపసంహరించుకోవాలనుకుంది. అందుకు తగ్గట్లే తన ప్రణాళికను అమలుచేసింది. ఆ డబ్బును డ్రా చేసిన వెంటనే ఆసుపత్రికివెళ్లి ప్లాస్టిక్ సర్జరీతో తన రూపురేఖలను మార్చుకుంది. ఆ తర్వాత తన పుట్టింటికి వెళ్లి, వారి కోసం కొంత డబ్బును అక్కడ దాచింది. వారు దానిని డ్రాచేసుకునే విధంగా ఖాతా పుస్తకాలను అక్కడ పెట్టింది. తర్వాత ఆమె ద్వారా ఈ విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు ఇది సరికాదని వారించారు. వారు ఆ సొమ్ము ను బ్యాంకుకు తిరిగి ఇచ్చేశారు కూడా. ఆమె మాత్రం వారి మాట వినకుండా వేరే ప్రావిన్సుకు వెళ్లిపోయింది. అక్కడ పేరు మార్చుకుని, వేరే పెళ్లి చేసుకుంది. ఒక కుమార్తెకు జన్మనిచ్చింది. వ్యాపార వేత్తగానూ ఎదిగింది. అయితే ఆ దొంగతనానికి పాల్ప డక ముందు ఆమెకు వివాహం కావడం గమనార్హం. ఆమెను గుర్తించేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేశారు. 1997 నుంచి వారు దర్యాప్తు కొనసాగిస్తూనే ఉన్నారు. చివరకు ఇటీవల ఆమె పోలీసులకు చిక్కింది. అప్పటివరకు రెండో భర్త, కుమార్తెకు ఆమె గతం తెలియదని తెలుస్తోంది. ప్రస్తుతం అవినీతి, విడాకులు ఇవ్వకుండానే రెండో వివాహం, గుర్తింపు మార్చుకోవడం వంటి నేరాల కింద ఆమెపై కేసులు నమోదు చేశారు.

# మినీజాతర పనులు వేగంగా సాగాలి

- అశ్రద్ధ వహిస్తే బాధ్యత మీదే అవుతుంది
- భక్తుల రద్దీ పెరిగినందున పనులు అందుబాటులోకి రావాలి
- గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



దేవతలకు మొక్కులు సమర్పిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, కలెక్టర్

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతరకు పనులు ప్రొగ్రెస్‌లో ఉండాలని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు ఆఫీసులో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో మినీ జాతరపై సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. మొదటగా ఆయా శాఖల అధికారులు వారు చేపట్టిన పనుల పురోగతిని సమీక్షలో తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ .. ఇప్పటికే మూడు దఫాలుగా జాతరపై సమీక్షలు నిర్వ హించినందున ఆయా శాఖల అధికారులకు సూచించిన అంశాలను తెలిశాయన్నారు.

చేపట్టిన పనులలో అశ్రద్ధ వహిస్తే బాధ్యత మీదే ఉంటుందన్నారు. జాతర సమీపించినందున భక్తుల రద్దీ బాగా పెరిగిందని ట్రాఫిక్ జాం కాకుండా పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పటిష్ట భద్రత చర్యలను తీసుకుంటున్నారన్నారు. మిగతా శాఖల అధికారులు కూడా భక్తులకు తగినట్లుగా పనులను అందుబాటులోకి తేవాలన్నారు. పనుల్లో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని గత యాత్ర సందర్భంగా చేపట్టిన పనుల్లో భాగంగా ఆ రోడ్ల నిర్మాణంలో కొట్టుకుపోవడం జరిగిందని, దీంతో భక్తులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. చేసిన పనులే మళ్ళీ మళ్ళీ మరమ్మత్తులు చేపట్టకుండా నాణ్యతగా ఉంటే బాగుంటుందన్నారు.

పనులు చేపట్టేందుకు గాను నిధులను ముందుగానే మంజూరు చేశారని, ఇందుకోసం జాతర నిధులను శాఖల వారీగా విభజించి కేటాయించడంలో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐటిడిఏ పీవో అంకిత్ బాధ్యతగా పనిచేశారన్నారు. పనుల పురోగతిని సమీక్షలో తెలిపినందున మిగతా మిగిలిన పనులన్ని 25 లోపున ప్రొగ్రెస్‌లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, జంపన్నవాగులో భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలన్నారు. అంతేకాకుండా పనులన్నింటిని ఐటిడిఏ పీవో ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. చేపట్టిన పనులకు ఏడుగురు అదికారులు పర్యవేక్షణ చేస్తారని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీపీఆర్వో రఫిక్, ములుగు జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్, వైస్ చైర్‌పర్స న్ బడే నాగజ్యోతి, ఎండోమెంట్ ఈవో రాజేందర్, పంచాయతీ రాజ్ శాఖ, రోడ్ల భవనాల శాఖ, విద్యుత్ శాఖ అధికారులు కొలుసం నాగేశ్వరరావు, వేణుకుమార్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు రఘువీర్, వెంకటేశ్వర్లు, నవీన్, మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు అలెం అప్పయ్య, స్థానిక వైద్యబృందం, తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ములుగు ఏఎస్పీ కేకన్, పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, సమ్మక్క సారలమ్మ పూజారులు, సర్పంచ్ చిడెం బాబురావు, ఎంపీపీ గొంది వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శులు డీపీవో వెంకయ్య, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఐటిడిఏ ఏవో దామోదర్‌స్వామి, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.





ప్రసంగిస్తున్న పిసిసి మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# దేశవ్యాప్తంగా పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి

## నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని టిపిసిసి పూర్వ అధ్యక్షుడు, నల్లగొండ లోకసభ్యుడు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నేషనల్ యూనియన్ ఆఫ్ ఆర్ఎంఎస్ అండ్ ఎంఎంఎస్ ఎంప్లాయిస్ గ్రూప్-సీ మైల్‌గార్డ్, ఎంటిఎస్ మూడవ ద్వైవార్షిక సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని, ఈ విషయంతో పార్టీ నేత రాహుల్‌గాంధీ కూడా మద్దతు పలికారని, కాంగ్రెస్ పార్టీ ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తు న్నామని, ఉద్యోగుల జీవితాలతో మోదీ సర్కార్ ఆడుకుంటోందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తోందని, ప్రైవేట్ ఆస్తులను విక్రయించడం బాధాకరమన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ప్రభుత్వరంగసంస్థలను అధాని, అంబానిలకు విక్రయిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మనకు ముప్పురాకతప్పదని అన్నారు. నేడు మోదీ, కెసిఆర్‌లు కలిసి ఇద్దరు కలిసి ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు. దేశాన్ని నాశనం చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకండి, మా పార్టీమీకు అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు గొప్ప కల్చర్ ఉంటుందని అన్నారు.

# ప్రమోషన్లకు ముందే స్పౌజ్ టీచర్లను బదలీచేయాలి

## ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** స్పౌజ్ టీచర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బిజేవైఎం నేతలు, కార్యకర్తలు ప్రగతిభవన్ ముట్టడికి యత్నించారు. 317 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రగతిభవన్ వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అరెస్ట్ చేసి పంజాగుట్ట పిఎస్‌కు తరలించారు. అనంతరం గోషామహల్‌కు తరలించారు. కాగా 13జిల్లాల్లో స్పౌజ్



టీచర్ల బద లీలను బ్లాక్ చేయడంపై టీచర్లు ఆందోళనకు దిగారు. టీచర్ల ప్రమోషన్లు, బదలీలకు ముందే తమను బదలీ చేయాలని డిమాండ్ చేస్తు న్నారు. భార్యభర్తలు వేర్వేరు జిల్లాల్లో పని చేయడం వల్ల తమతో పాటు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని అంటున్నారు. అయితే మూడునాలుగురోజులగా టీచర్లు అందోలన కొనసాగిసునతన్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని బిజెపి మండిపడుతుంది. ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునిచ్చింది.

# పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతివ్వండి

## సిఎస్ శాంతికుమారిని కోరిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కాంగ్రెస్ నేతలు కోరారు. సోమవారం సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవిలతో కూడిన బృందం సిఎస్‌ను నకలిసారు. ఈ మేరకు సిఎస్‌కు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ పంజాగుట్టలో పెట్టిన అంబడ్కేర్ విగ్రహాన్ని మున్సిపల్ సిబ్బంది తీసుకుని వెళ్లి పోలీసు స్టేషన్‌లో పెట్టారన్నారు. విగ్రహాన్ని వి.హనుమంతరావుకు ఇవ్వాలంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ పోలీసులు విగ్రహాన్ని అప్పగించలేదన్నారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని పంజాగుట్టలో పెట్టడానికి అనుమతి ఇవ్వాలని సిఎస్‌నుకోరామన్నారు. అంబేడ్కర్‌ని అమానించడం దేశంలోని ప్రతి పౌరుడిని అమానించినట్లే అన్నారు. అంబేడ్కర్‌కి అవమానం చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. పంజాగుట్ట చౌరాస్తాలో ఎక్కడ తొలగించాలని అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్ర హం కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి న రావడం బాధకరం అన్నారు. అంబేడ్కర్ విగ్రహం తీసివేసిన వారిని ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. అంతే ప్రభుత్వం తప్పు ఒప్పుకున్నట్లే అన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తి ప్రభుత్వానికి ఉంటే ఆయన విగ్రహాన్ని పంజగట్టలో పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ పంజగుట్ట వద్ద అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని దళితులు అందరూ కోరుతున్నామన్నారు. పంజా గుట్టలో ఎక్కడ అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించారు, అక్కడ ఏర్పాటు చేసే వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు.

# ప్రైవేటు జూనియర్ కాలేజీల గుర్తింపునకు 25 నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2023-24 విద్యా సంవ త్సరంలో ప్రైవేటు జూనియర్ కాలేజీల గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవ డానికి ఇంటర్ బోర్డు షెడ్యూల్ జారీ చేసింది. గుర్తింపుతోపాటు అదనపు సెక్షన్లకు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని యాజమాన్యాలకు ఇంటర్ బోర్డు సూచించింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో 25 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం లేకుండా ఫిబ్రవరి 21 వరకు అవకాశం ఇవ్వగా.. అపరాధ రుసుంతో మార్చి 31 వరకు దరఖాస్తులను స్వీకరించ నున్నారు. ఇందుకు సంబంధిం చిన పూర్తి షెడ్యూల్‌తోపాటు వివరాలను ఇంటర్ బోర్డు సోమవారం జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు 2023-24 విద్యా సంవత్స రంలో ఇంటర్ బోర్డు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలకు బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సూచించారు. గుర్తింపుతోపాటు ఆయా కాలేజీలు అదనపు సెక్షన్లు కావాలనుకుంటే వాటికి కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెవన్ ప్లస్ 2 సెక్షన్లకు అనుమతి ఉంటుందని తెలిపారు. అదనపు సెక్షన్లకు అదనంగా అకామిడేషన్‌ను చూపించాల్సి ఉంటుంది. గుర్తింపు, అదనపు సెక్షన్ల కోసం కాలేజీల యాజమాన్యాలు ఎఫ్‌డీఆర్, ఆర్‌ఎల్‌డీ ఆఫ్ బిల్డింగ్, ప్లేగ్రౌండ్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్స్‌ను వారు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి సమర్పించాల్సి ఉంటుంది. విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కంటే ముందే ఏప్రిల్ 30న రాష్ట్రంలో ఏ కాలేజీలకు గుర్తింపు ఉందో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలిసేలా డిస్‌ప్లే చేయనున్నట్టు తెలిపారు.

దరఖాస్తులను కేవలం ఆన్‌లైన్‌లోనే ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 21 వరకు స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం రూ. 1000తో ఫిబ్రవరి 28 వరకు, రూ. 5000తో మార్చి 7 వరకు, రూ. 10,000తో మార్చి 14 వరకు, అపరాధ రుసుం రూ. 15,000తో మార్చి 21వరకు, రూ. 20వేల అపరాధ రుసుంతో మార్చి 31 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తనిఖీలకు రూ. 65,000, 5 కాలేజీల కంటే ఎక్కువ ఉంటే రూ. 75000 అలాగే అప్లియేషన్ రూ. 16,000.. 5 కాలేజీల కంటే అదనంగా ఉంటే రూ. 20,000గా నిర్ణయించారు. అలాగే మున్సిపాల్టీలు, నగర పంచా యతీల్లో తనిఖీలకు రూ. 50,000 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 62,500 .. అఫ్లియేషన్ కోసం 14,000 కాగా 5 కాలే జీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 15,000గా నిర్ణయిం చారు. ఇక గ్రామ పంచాయ తీల్లో కాలేజీలు ఉంటే వాటి తనిఖీల కోసం రూ. 20,000.. 5 కాలేజీల కంటే అదనంగా ఉంటే రూ. 25,000 .. అఫ్లియేషన్ కోసం 5,000 కాగా 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 10,000గా నిర్ణయించారు.

> ఫిబ్రవరి 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
> అపరాధ రుసుంతో మార్చి 31 వరకు అవకాశం
> అదనపు సెక్షన్లు, సొసైటీ మార్పు, కాలేజీ పేరు మార్పులకు ఒకేసారి అవకాశం
> షెడ్యూల్ జారీ చేసిన ఇంటర్ బోర్డు





సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# 16 లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించిన కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని బిసి సంక్షేసమంఘం జాతీయ అధ్యక్షులు .ఎంపి ఆర్.కృషణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షత జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కులగణన చేయాలని, పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని, ఫిబ్రవరి 8,9 తేదీల్లో పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అటుకేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉద్యోగఖాళీలు లక్షల్లో ఉంటే ఆయా ప్రభుత్వాలు నామమాత్రంగా భర్తీచేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో 72 ప్రభుత్వ శాఖల్లో 245 ప్రభుత్వరంగ సంస్థల్లో 16లక్షలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ఒక్క రైల్వే శాఖలోనే 3లక్షల 53వేల ఉద్యోగాలు, అలాగే వివిధ బ్యాంకుల్లో లక్ష 30వేలు, రక్షణ సంస్థల్లో 4లక్షలు, ఇలా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఈబిసి సంక్షేమ సంఘం ఏపీ కన్వీనర్‌గా చెన్నకేశవరెడ్డికి నియామకపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, సి.రాజేందర్, అనంతయ్య, రాజ్‌కుమార్, నందగోపాల్, జి.కృష్ణయాదవ్, నిఃల్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు నష్టపరిహారంపై సిఎం స్పష్టత ఇవ్వాలి: ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది పసుపు రైతులకు ఎటువంటి నష్టంపరిహారం ఇస్తున్నారనేది సిఎం కెసిఆర్ స్పష్టత ఇవ్వాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ స్పష్టత చేయాలన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ యేడాది 80శాతం పుపు రైతులు నష్టపోయా రన్నారు. పంట నష్టంపై కేంద్రానికి లేఖ పంపుతారా? పంటనష్ట పరిహారం కట్టిస్తారా అంటూ ప్రశ్నించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి కాళ్ల మొక్కి బాల్కొండలో 10వేల మంది రైతులకు పంట నష్టం ఇప్పించాలన్నారు. రాష్ట్రంలో ఆయూష్మాన్ భారత్ కాగితాలకే పరిమితం అయిందన్నారు. ఎంఐఎస్ పథకం కింద మీరు ప్రతిపాదనలు పంపిస్తే నష్టం పరిహారం ఇచ్చేందుకు కేంద్రం సిద్దంగా ఉందన్నారు. మంత్రి మాటలు బంద్ చేసి రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, ప్రభుత్వ స్పష్టత ఇవ్వాలని డిమాడ్ చేశారు. పసుపుబోర్డు మీ అక్క ఉన్నప్పుడు ఎలా పనిచేసింది, ఇప్పుడు ఎలా పనిచేస్తుందో చూడాలన్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి అక్క కమిషన్ల భయానికే నిజామాబాద్‌కు ఒక్క పరిశ్రమ రావడం లేదన్నారు. 2020-21లో డబుల్ బెడ్ రూం ఇళ్లకు ఒక్క రూపాయికేటాయించడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ ప్రతి సంవత్సరం దావోస్



ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. కెటిఆర్ టూర్‌కు కేటాయించిన బడ్జెట్ కంటే 10రెట్లు ఎక్కువ అయిందన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ అరాచకాలపై త్వరలో చార్జ్‌షీట్

- ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ అరాచకాలపై చార్జ్‌షీట్ విడుదల చేయబోతున్నామని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో కమిటీకి సంబంధించిన సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. బందిపోటుల రాక్షస సమితి మీద త్వరలోనే చార్జ్‌షీట్ వేస్తామన్నారు. ఏ ఒక్క ఎన్ని కల హామిని నెరవేర్చలేదన్నారు. మోసపూరిత పాలన ను ప్రజల ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంన్నారు. పిసిసి సీనియర్ ఉపాధ్య క్షులు నిరంజన్ మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ ఇంటిలో అగంతకుడి ప్రవేశంపై సిఎం కెసిఆర్ ఇప్పటివరకు స్పందించ లేదన్నారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ అరాచకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు మంచి అవకాశం లభించిందన్నారు.

# తొమ్మిదేళ్లు రాష్ట్రాన్ని దోచిన గులాబీ చీడ

## పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తొమ్మిది సంవత్సరాలు గులాబి చీడ రాష్ట్రాన్ని దోచిందన్నారు. ఇంకా వారి ధనదాహం తీరలేదన్నారు. దళితబంధు పేదల పథకమా? బిఆర్ఎస్ నేతలకు కమిషన్ల కోసం పెట్టిన పథకమా? అంటూ ప్రశ్నించారు. ఔనులే ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయదుగా, యధా కచరా తథా బిఆర్ఎస్ నేతలు అన్నారు.

# అల్వాల్‌లో 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణ

- ఆర్టీఐ వివరాలను బహిర్గతం చేసిన ప్రజాగాయకుడు గద్దర్
- పేదలకు పంచేందుకు మరో ఉద్యమం

**హైదరాబాద్ (అల్వాల్), జనవరి 23, ప్రభాతవవార్త:** మా భూములు మాకు పోరాటాన్ని అల్వాల్ నుంచి మరోసారి ప్రారంభిస్తామని ప్రజా గాయకుడు గద్దర్ స్పష్టం చేశారు. అల్వాల్ ప్రాంతంలో సుమారు 300 ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమణలులో ఉన్నట్లు ఆర్టీఏ స్పష్టం చేసిందన్నారు. సోమవారం వెంకటాపురంలలో అల్వాల్ కంటో న్మెంట్ నాయీ బ్రాహ్మణుల సంఘా నికి సలహా దారులుగా గద్దర్‌తో పాటుగా సామాజికవేత్త పరమేశ్వ ర్‌లను నియమించుకున్న నేపథ్యంలో మీడియాతో ముచ్చటించారు. సంఘానికి భవనం కోసం ప్రభుత్వ స్థలం అవసరం అయిన నేపథ్యంలో ఆర్టీఐ దరఖాస్తును సంఘం చేయడం జరిగింది. మండలంలో మూడు వందలు ఎకరాలు ప్రభుత్వ భూము లు ఉన్నట్లు ఆర్టీఐ ద్వారా సమా చారం అందింది.



ఆర్టీఐ వివరాలను తెలియజేస్తున్న గద్దర్

ఈ నేపథ్యంలో గద్దర్ మాట్లాడుతూ వందలు ఎకరాలు పరులు పరంలో ఉండడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు కుల సంఘాలు కార్య కలాపాలు కోసం గజం స్థలం ప్రభుత్వాలు పరంగా రావడం లేద న్నారు. యుఎల్‌సికి చెందిన 200 ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్లు స్ప ష్టంగా ఉందని వివరించారు. భూ దాన్ గ్రీన్‌ఫీల్డ్స్ ప్రభుత్వ భూము లు కాపాడు కోవడానికి స్థానిక ప్రజానీకంతో కలిసి మహోద్యమా నికి రంగం సిద్ధం చేసుకుంటామని గద్దర్ తెలిపారు. ప్రజావసరాలు కోసం భూములు లేని పరిస్థితిని ఆక్రణదారులు కల్పించడం విడ్డూరమన్నారు. న్యాయపరమైన కేసులు పేరుతో యంత్రాంగం విలువైన భూములను కాపాడుకోలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలు ద్వారా ప్రజల అస్తులను కాపాడుకుంటామని తెలిపారు.

# బదలీల్లో జీరో సర్వీసుకు అనుమతి ఇవ్వాలి

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రం లో టీచర్ల బదిలీలలో జిరో సర్వీసుకు అనుమతి ఇవ్వాలని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి, భవిష్యత్తును చక్కదిద్దే గురువులు ప్రగతిభవన్ ముందు పిల్లాపాపలతో ఆర్తనాదాలు చేయాల్సి న దుస్థితిని సిఎం కెసిఆర్ తీసుకుని వచ్చారన్నారు. 317 జిఓను సవరించి న్యాయం చేయాలని ఉపాధ్యాయులు కంట తడిపెడుతున్నా కనిపించడం లేదన్నారు. గడి దాటి బయటకు రావడం లేదన్నారు. 13 జిల్లాలో స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. 2100 మంది భార్యభర్తలకు ఒకేచోట పోస్టింగ్ ఇవ్వాని, స్థానికతను కోల్పోతున్నామని ఆందోళనలో ఉన్న 15వేల మంది టీచర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# దళిత, గిరిజన, బడుగుబలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్: మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజినేపల్లిలో జరిగిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి నేతలు, ప్రజలు వచ్చారన్నారు. నిన్నటి సభకు జనాల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. 2018లోలో మార్కండేయ ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తిచేస్తామని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ చెప్పారన్నారు. ఐదు సంవత్సరాలుగా అవుతున్నా పట్టించుకోలేదన్నారు. దీనిపై మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సందర్శనకు వెళ్లిన నేతల గొంతు మీద కాలు వేసి తొక్కారని, ఈ విషయం రాష్ట్రం అంతటా చూసిందన్నారు. ఈ ఘటనతో సభ్య సమాజం ఉలిక్కిపడిందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల గొంతుగా కాంగ్రెస్ నిలబ డుతుందన్నారు. ప్రజల వన్యప్రాణాలను రక్షించాల్సి న బిఆర్ఎస్ నిందితులను ప్రోత్స హిస్తుందన్నారు. ఆ వ్యక్తిని ఇంత వరకు అరెస్టు చేయలేదన్నారు. ఈ సమావేశం కోసం ఫెక్సీ వేస్తే స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాత్రికి రాత్రే వాటిని చించేశారన్నారు. ఉక్కుపాదంతో దళిత, గిరిజ నులను, పేదలను ఈ ప్రభుత్వం అణచివేస్తుందన్నారు. ఇక జనార్ధన్‌రెడ్డి అక్కడికి వెళ్లడం అపవిత్రం అని స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాలతోనే అక్కడ ఈ అరాచకాలు అన్నారు. దళితులు, గిరిజనుల పక్షాన పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కొట్టుకుపోతాయని, కాంరగెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దళితులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారిపైనే దాడుల చేయడం దారుణమని నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ అన్నారు. ఎమ్మెల్యేలు ఎలా చెప్తే అలా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ఓబిసిలు, మైనార్టీలను మోసం చేసేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నారన్నారు.

# కేంద్ర అభివృద్ధి పథకాలను అడ్డుకుంటున్న కెసిఆర్



రామయ్యను దర్శించుకుంటున్న కేంద్రమంత్రి బిఎల్ వర్మ

## భద్రాద్రి రాముడిని సైతం మోసగించిన ముఖ్యమంత్రి

### కేంద్ర పౌర సరఫరాల శాఖ మంత్రి బి.ఎల్.వర్మ

**భద్రాచలం, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డుకుంటున్నారని, కొన్ని పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేరు చెప్పకుండా తన ఫోటోలు పెట్టుకుని ప్రచారం చేసుకుంటున్నారని భారతదేశ ఈశాన్య ప్రాంత అభివృద్ధి సహకార శాఖ సహాయ మరియు కేంద్రపౌరసరఫరాల శాఖ మంత్రి బి.ఎల్.వర్మ ఆరోపించారు. సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బి.ఎల్.వర్మ దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు వచ్చిన బి.ఎల్.వర్మకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలు వేదమంత్రాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని ధ్వజస్తంభాన్ని దర్శించుకున్న బి.ఎల్.వర్మ అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయాలైన శ్రీభద్రమహర్షి, శ్రీఆంజనేయ, శ్రీలక్ష్మీతాయారమ్మ వారి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మకు శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమొంటోను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాల వితరణ గావించారు. దర్శనం అనంతరం భద్రాచలంలోని శ్రీవెంకటేశ్వర రెసిడెన్సిలో భారతీయ జనతా పార్టీ భద్రాచలం నియోజకవర్గంలోని లోకసభపాస్ యోజన శక్తి కేంద్ర ఇంచార్జ్ సమావేశానికి హాజరయ్యారు. భద్రాచలం నియోజకవర్గ పాలక్ యాప సీతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తన గారడి మాటలతో రాష్ట్ర ప్రజలనే కాదు భద్రాద్రి రాముడిని సైతం మోసం చేశాడని, భద్రాచలం అభివృద్ధికి కేటాయిస్తానన్న రూ.100 కోట్ల హామీ గాలికి వదిలేశాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుండి అమలు అవుతున్న అభివృద్ధి పథకాలను అడ్డుకుంటున్నాడని, కొన్ని ప్రధానమైన కేంద్రం ప్రభుత్వం నుండి అమలు అవుతున్న పథకాలకు కేసీఆర్ ఫోటోలు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ నిధులు మాత్రమే ఖర్చు చేసి అమలు చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నాడని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం పథకం కింద అమలు చేస్తున్నట్లు చెప్పుకున్నాడని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి మోడీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ప్రసాద పథకం కింద ఇస్తానన్న రూ.100 కోట్లలో రూ.50కోట్లు విడుదలచేస్తే ఆ మాట నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో బీజేపీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని జోస్యం చెప్పారు. శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు బూత్ అధ్యక్షులతో వరుస సమావేశాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టం చేయాలన్నారు. అనంతరం గోదావరి వరద బాధిత ప్రాంతంలో పర్యటించారు. భద్రాచలం పట్టణంలోని గోదావరి కరకట్ట సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కరకట్ట సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆ ప్రాంత సమస్యలపై కాలనీ వాసులు కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేశారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

# సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

## బండి సంజయ్ పాదయాత్ర రాష్ట్రంలో హల్‌చల్ సృష్టించింది

### మెదక్‌లో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**మెదక్ అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్థాయి ప్రవాస్ యోజన, శక్తి కేంద్రాల కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ కేంద్రంలో పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ శాఖమంత్రిత్వ శాఖను నూతనంగా ఏర్పాటు చేసి రెండు, మూడు వేల కోట్ల బడ్జెట్ ఉన్న శాఖకు 20 వేల కోట్ల బడ్జెట్ పెంచడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్ర రాష్ట్రంలో హల్‌చలన సృష్టించిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషితో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 5వ స్థానంలో నిలిచిందన్నారు.

# అగ్నిమాపక శాఖ అధికారులతో హోంమంత్రి మహమూద్‌అలీ భేటీ

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు ప్రాంతాలలో వరుసగా చోటుచేసుకుంటున్న వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో హోం మంత్రి మహమూద్ అలీ అగ్నిమాపక శాఖ అధికారులతో సోమవారం భేటీ అయ్యారు. లక్‌డికాపూల్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి హోం శాఖ ముఖ్య కార్యదర్శి జి తేందర్, అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ జంట నగరాలతో పాటు శివార్లలో నిబంధనల కు విరుద్దంగా నిర్మిస్తున్న భవనాలు, సెల్లార్ల వివరాలను తెలుసుకోవాలని, ఇదే సమయంలో వీటిలో వ్యాపారాలు సాగించే వారి వివరాలను కూడా తెలుసుకోవాలని ఆ దేశించారు. ఈ రకమైన నిర్మాణాలు, అందులో సాగుతున్న వ్యాపారాల కట్టడికి ఈ నెల 25వ తేదీన సచివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని, ఇందు లో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌తో పాటు తాను ఇతర విభాగాల అధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ఈ సమావేశంలో పాల్గొన్న అగ్నిమాపక శాఖ అధికారులు జంట నగరాలలో చోటుచేసుకున్న భారీ అగ్ని ప్రమాదాలకు గల కారణాలను హోం మంత్రికి వివరించారు.

# త్వరలోనే తెలంగాణలో కుటుంబ పాలనను అంతమొందిస్తాం

**మొయినాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని, త్వరలోనే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని కుటుంబ పాలనను అంతమొందిస్తామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు, సోమవారం ఆయన చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం పరిధిలో హిమాయత్‌నగర్ రవెన్యూలోగల కంజర్ల మాల్‌లో , జెపి కన్వేషన్ హాల్‌లో పార్లమెంట్‌లోని బిజేపీ పార్టీ నాయకులతో పార్టీ ని పటిష్టం చేయడానికి చేవెళ్ల నియోజకవర్గాలల్లో సమావేశాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులు, తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలిదానాలు చేశారని వారి త్యాగం వల్లే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు, కాని తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ వారి త్యాగాల పూనాదుల పై కూర్చీవేసుకోని కూర్చున్నాడని వారి కుటుంబాలకు, తెలంగాణ ప్రజలకు ఏమిచేయలేదని, టీఆర్ఎస్ పేరుతో కుటుంబ పాలన ఏసింది చాలక ఇప్పుడు బీఆర్ఎస్ తో కోత్త దూఖానం తెరుచాడని అన్నారు, పోరాడి సాధించుకున్న రాష్ట్రానికి కేసిఆర్ ఏంచేశారో చెప్పాలని ఈ సందర్బంగా ఆయన డిమాండ్ చేశారు, ఏమిచేయలేక కుటుంబ పాలనతో రాష్ట్ర ప్రజల రక్తం తాగుతున్నారని త్వరలోనే కుటుంబ పాలనను అంతమోందిస్తామని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ముఖ్యమంత్రి కేసిఆర్ దాచిపెట్టి, రాష్ట్ర పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు, తెలంగాణను కుటుంబ పాలనతో దోచుకుంటున్న కేసిఆర్‌ను త్వరలోనే కుటుంబానికి పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టె రోజులు దగ్గరపడ్డాయిని అన్నారు, కేంద్రంలో దాదపు కేంద్రంలో 70 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వ దేశాన్ని పరిపాలించిందని కాని కాంగ్రెస్ ఈ దేశ ప్రతీష్ఠకు చేసిందేమిలేదని ఎద్దేవచేశారు, పక్కరాష్ట్రం అయిన కర్ణాటకలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మందికి పారీన్ల పదవులు కట్టిపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ దొర పరిపాలన చేస్తున్నాడని, ప్రజాస్వామిక పాలన అనే మాట కేసిఆర్ మర్చిపోయినట్లు ఉన్నాడని అన్నారు, బహుష వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఇది ప్రజాస్వామిక పాలన అని కేసిఆర్‌ను ఒడించి గుర్తుచేస్తారని తెలిపారు. కార్యాక్రమంలో బీజేపి పార్టీ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లారెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, అంజన్ కుమార్, డా.ప్రమేమ్‌రాజ్, మొయినాబాద్ మండల బీజేపి పార్టీ అధనయక్షులు మధుసుదన్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు,

> కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా ప్రచారం చేసుకుంటున్న సిఎం
>
> కెసిఆర్ కుటుంబాన్ని ఇంట్లో కుర్చోబెడుతాం: కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,478పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4002 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,70,738 మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,37,342మంది కోలుకోగా (99.51 శాతం) సోమవారం ఒక్కరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య 25కు చేరింది.సోమవారం జిహెచ్‌ఎంసిపరిధిలో పాజిటీవ్ కేసులు నమోదు కాలేదు.

# స్మితాసబర్వాల్ ఇంట్లో చొరబడిన డిప్యూటీ తహసీల్దార్‌పై వేటు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ పేషీలో కార్యదర్శి హోదాలో వున్న ఐఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ ఇంట్లో అర్ధరాత్రి వేళ అక్రమంగా చొర బడిన మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల విభాగం డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌కుమార్ రెడ్డిని సర్కారు సస్పెండ్ చేసింది. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. గత శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో జూబ్లీహిల్స్ పరిధిలోని ప్లజెంట్ వ్యాలీలోని స్మిత సబర్వాల్ ఇంట్లోకి ఆనంద్‌కుమార్ రెడ్డి చొరబడిన విషయం తెలిసిందే. దీనిపై వెంటనే స్పందించిన స్మిత సబర్వాల్ కేకలు వేయడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమై ఆనంద్‌కుమార్ రెడ్డితో పాటు అతని అనుచరుడు కొత్త బాబును అరెస్టు చేసి శనివారం చంచల్‌గూడ జైలుకు తరలించడం విదితమే. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసు శాఖ విచారణకు ఆదేశించగా ఇదే సమయంలో ఆనంద్‌కుమార్ రెడ్డి, అతని అనుచరుడు కొత్త బాబును కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు పశ్చిమ మండల పోలీసులు నిర్ణయించారు. ఐఎస్ అధికారిణి ఇంట్లో అర్థరాత్రి చొరబడిన కేసులో అరెస్టయి జైలు పాలైన డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్ రెడ్డిపై వేటు వేయాలని సర్కారు ఆదేశించిన నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ హరీష్ ఆదేశాలు జారీ చేశారు.

# బేగంపేట్‌లో రూ. 4 కోట్ల హవాలా నగదు జప్తు

**హైదరాబాద్, (అడ్డగుట్ట) జనవరి 23, ప్రభాతవార్త:** నగరంలోని బేగంపేట్ పరిధిలో సోమవారం సాయంత్రం నాలుగు కోట్ల రూపాయల హవాలా నగదును పోలీసులు జప్తు చేశారు. బేగంపేట్‌లోని ప్రకాష్‌నగర్ బ్రిడ్జి కింద ఒక కారులో నుంచి మరో కారులోని నగదును తరలిస్తున్న క్రమంలో అదే ప్రాంతంలో కొద్ది దూరంలో వాహనాల ను తనిఖీ చేస్తున్న పోలీసులకు దీని గురించి సమాచారం అందడంతో దాడిచేశారు. నాలుగు కోట్ల రూపాయల గురించి సరైన సమాధానం చెప్పలేకపోయారు. దీంతో పోలీసులు ఆ నగదును జప్తుచేసి ఆదాయపు పన్ను శాఖకు అప్పగించ డంతో పాటు కార్లను, వాటిలో వున్న నలుగురిని కూడా ఆ శాఖ అధికారులకు అప్పగించారు.



# కేన్సర్ వ్యాధిపై చేగువేరా కుమార్తెతో వినోద్‌కుమార్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** సోషలిస్టు దేశం క్యూబా నిస్వార్థంగా అల్జీమర్స్ వ్యాధితో పాటు లంగ్ క్యాన్సర్,సర్విక్స్ క్యాన్సర్,ప్రాస్టేట్ క్యాన్సర్ వంటి మహమ్మారి నుంచి ప్రపంచ మానవాళికి విముక్తి కలిగించేందుకు వ్యాక్సిన్‌ను అందించబోతుందని,వ్యాక్సిన్ తయారీ చివరి దశలో ఉందని ప్రపంచ విప్లవయోధులు చేగువేరా కుమార్తె ప్రముఖ పిల్లల డాక్టర్ అలైదా గువేరా తెలిపారు. క్యూబా దేశం నుంచి హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా డాక్టర్ అలైదా గువేరాతో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌తో క్యాన్సర్ మహమ్మారి,ప్రమాదకర వ్యాధుల గురించి మాట్లాడారు. సోషలిస్టు దేశాలు ప్రజల కోసం నిలబడతాయని,అందులో భాగంగానే క్యూబా ప్రపంచ మానవాళికి అండగా నిలిచేందుకు క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అందించబోతుందని వినోద్‌కుమార్ అన్నారు. పెట్టుబడిదారీ దేశాలు ప్రజల అవసరాలతో వ్యాపారం చేస్తాయని,కానీ సోషలిస్టు దేశంగా క్యూబా మాత్రం ప్రజల కోసం నిలబడుతోందని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధితో పాటు ప్రమాదకర వ్యాధులను సమూలంగా తుడిచి పెట్టేందుకు క్యూబా దేశం కంకణం కట్టుకుందని,ఇది గొప్ప విషయం అని పేర్కొన్నారు.

# కొనసాగుతున్న కంటి వెలుగు పరీక్షలు

## 6.22 లక్షల మందికి చికిత్స

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యాక్రమం కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగింది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 2.16 లక్షల మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. కంటి పరీక్షలను నిర్వహించిన వారిలో 49,807 మందికి రీడింగ్ గ్లాసెస్‌లను పంపిణీ చేసినట్టు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 6,22,650 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 2,78,421 మంది పురుషులు ఉండగా.. మహిళలు 3,27,093 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 1,53,061 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. 1,14,657 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. ఈ నెల 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రారంభించారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 3,52,390 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# బోధనాసుపత్రుల్లో 30 మంది రేడియోగ్రఫర్ల నియామకం

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో 30 మంది రేడియోగ్రఫర్స్‌ను నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు కేసు తొలగిపోవడంతో కొత్తగా 30 మందికి రేడియోగ్రఫర్స్‌గా నియామక పత్రాలను అందించారు. వీరి సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు టీచింగ్ హాస్పిటల్స్ లో నియమించింది. డైరక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్ అధ్వర్యంలో రేడియోగ్రఫర్స్ పోస్టుల భర్తీ కోసం 2017లో టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్టు అధికారులు తెలిపారు. అనతరం అర్హులతో కూడిన సెలక్షన్ లిస్టును విడుదల చేయగా.. ఆయా పోస్టుల్లో తమకు వెయిటేజీ కావాలని కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. దీంతో భర్తీ ప్రక్రియ నిలిచిపోయిందని. నియామక ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రక్రియ త్వరగా పూరతయ్యేలా చొరవచూపింది. కేసును కొట్టేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో భర్తీకి మార్గం సుగమం అయిం ది. టీఎస్‌పీఎస్‌సీ సెలక్షన్ లిస్టును విడుదల చేయగానే.. సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించి వారికి పోస్టింగులిస్తూ వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది.

# మహిళా టీచర్లు, చిన్నపిల్లలపై ఇంత దాష్టీకమా?

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** మహిళా టీచర్లు, చిన్నపిల్లలపై సిఎం కెసిఆర్ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మండి పడ్డారు. చిన్నపిల్లలని కూడా చూడకుండా పోలీసులు దారుణంగా ప్రవర్తించారని, అర్ధరాత్రి స్టేషన్‌లో ఉంచడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిస్థితులను చూస్తుంటే సకల జనుల సమ్మె నాటి పరిస్థితులు గుర్తుకొస్తున్నాయన్నారు. ఉద్యోగులు సిఎంకు చుక్కలు చూపించడం ఖాయమన్నారు. లంచం కోసమే 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు ఆపేశారని ఆరోపించారు. 317 జిఓతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే వరకు బిజెపి ఉద్యమిస్తుందన్నారు. సోమవారం బిజెపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎంపి చాడా సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, అధికార ప్రతినిధులు ఎనీన సుభాష్, రాణిరుద్రమ దేవి,జెనవాడే సంగప్ప, భాను ప్రకాష్, వెంకటరమణ, బొమ్మశ్రీరాంలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు 317 జిఓ వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నారన్నారు.

# నాగోబా జాతరలో పోటెత్తిన భక్తులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పేరు పొందిన ఆదివాసీల ఆరాధ్య దైవంగా కొలిచే కేస్లాపూర్ నాగోబా జాతర మూడో రోజు సోవవారం భక్తులతో కిటకిటలాడింది. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కేస్లాపైర్ జనసంద్రాన్ని తలపించింది. మేస్రం వంశీయులు ఆధ్వర్యంలో నాగోబా ఆలయం వునుక ఉన్న భాన్‌దేవత, పెర్సా పేన్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగా భేటింగ్(పరిచయం) అయిన కోడళ్ళు మర్రిచెట్టు వద్ద పురాతన కోనేరు నుంచి నీటిని తీసుకొచ్చి మట్టిగోలలను తయారు చేసి భాన్‌దేవతలుగా పూజించారు. అనంతరం ఆదివాసీ గిరిజనుల సంప్రదాయ వాయిద్యాలు డోల్, పుప్రే, సన్నాయి, కాలికోమ్ వాయిస్తూ మేస్రం వంశీయులు పీఠాధిపతి మేస్రం పటేళ్ళు వెంకట్‌రావ్, చిన్ను పటేల్, బాదిరావ్ పటేల్ ఆధ్వర్యంలో కటోడ హనుమంతు రావ్, మేస్రం కోసేరావులు పెర్సా పేన్(పెద్దదేవుడు)కు వారి సంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించి సహపంక్తి భోజనాలు చేశారు.



మూడోరోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన మేస్రం వంశీయులు

### ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

కేస్లాపూర్ నాగోబా జాతరలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ సహకారంతో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రక్తహీనత, కంటివెలుగు అంశాలపైన విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఇందులో చాకటి రవి, శంకర్, రాథోడ్, మేస్రం మురళి, నగేష్, వెంకట్రావ్, ఆత్రం గోవిందరావు, తదితరులు కళాకారులు, టీంలీడర్లు తదితరులు పాల్గొన్నారు. నాగోబా జాతరలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాలలో నాణ్యత పాటించాలని, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత అన్నారు. జతరలో వెలిసిన హోటళ్లలో తిను బండరాలను పరిశీలించారు.

ఆహార పదార్థాలలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ప్రత్యేక బస్సు లు నడుపుతున్నామని పేర్కొన్నారు.

### నేడు మంత్రుల రాక

మంగళవారం కేస్లాపూర్ నాగోబా జాతర దర్బార్‌కు గిరిజన శాఖమంత్రి సత్యవతి రాథోడ్, దేవాదాయ శాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, దండే విఠల్, ఎమ్మెల్యే రేఖ నాయక్ రానున్నారు. ఇందుకోసం ప్రభుత్వ యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేశారు.

# ఎట్టకేలకు చంచల్‌గూడ జైలుకు రేపిస్టు జవాన్

**హైదరాబాద్, (అడ్డగుట్ట) జనవరి 23, ప్రభాతవార్త:** మిలటరీలో సిపాయిగా గౌరవప్రదమైన ఉద్యోగం చేస్తూ తన వృత్తికే కళంకం తెచ్చిపెట్టే విధంగా ఒక మైనర్ బాలిక పై అత్యాచా రం చేయడంతో పాటు మరో మైనర్ బాలికపై అత్యాచార యత్నం చేసిన కేసుల్లో ముద్దాయిగా తేలి ఫోస్కో కోర్టులో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షకు గురైన సికింద్రాబాద్ బాద్ కంటోన్మెంట్‌కు చెందిన బ్రిజేష్ కుమార్ యాదవ్ (32)ను ఎట్టకేలకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. 2017 డిసెంబర్, 2018 ఫిబ్రవరి నెలల్లో తిరుమల్‌గిరి లో మిలటరీ, పౌర ఆవాసాల సరిహద్దుల్లో జరిగిన ఈ రెండు ఘటనలు అప్పట్లో సంచలనం రేపాయి. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు బ్రిజేష్ కు మార్ యాదవ్ ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. కాగా ఈ కేసుల్లో బెయిలుపై వచ్చిన బ్రిజేష్ కుమార్ యాదవ్ అనంతరం తిరిగి మిలటరీలో తన ఉద్యోగాన్ని పొ ంది నాగాలాండ్ లో పోస్టింగ్ పొందాడు. ప్రస్తుతం అతను అక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. బిహార్‌కు చెందిన బ్రిజేష్ కుమార్ యాదవ్‌పై నమోదైన రెండు కేసులను విచారించిన హాకా భవన్‌లోని పోస్కో కోర్టు ఇతనికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు లక్షల రూపాయల జరిమానా విధిస్తూ ఈ నెల 17వ తేదీన సంచలన తీర్పు వెలువరిం చింది. ఈ తీర్పు వెలువడే సమయంలో బ్రిజేష్ కుమార్ యాదవ్ బిహార్‌లో తన ఇంట్లో సెలవుపై వున్నాడు. తీర్పు వెలువడిన వెంటనే ఈ కేసును వి చారించిన సిసిఎస్ పోలీసులతో పాటు అంతకు ముందు ఈ కేసును విచారించిన తిరుమల్‌గిరి పోలీసులు దీనిపై మిలటరీ అధికారులకు సమాచారం ఇచ్చి బ్రిజేష్‌కుమార్ యాదవ్‌ను వెం టనే తమకు అప్పగించాలని కోరారు. మిలటరీ అధికారులతో పాటు తిరుమల్‌గిరి పోలీసులు బిహార్‌కు వెళ్లి అతన్ని అరెస్టుచేసి ఆదివారం హైదరాబాద్‌కు తరలించారు. సోమవారం ఉదయం అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి పోస్కో కోర్టు ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. హైదరాబాద్‌కు చెం దిన మిలటరీ ఉద్యోగికి ఫోస్కో కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఫోస్కో కోర్టు తీర్పు నేపథ్యంలో అతన్ని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసేందుకు ఢిల్లీలోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్‌కు లేఖ రాశా రు. వారం రోజుల్లో ఈ ఉత్తర్వులు వెలువడే వీలుందని తెలిసింది.

తెలంగాణ ప్రభుత్వం
రహదారుల మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సి.టి.ఎస్. నం.: సి.టి.ఎస్. నం.19 ఈ.ఈ/డి.బి/హెచ్.డి/ 2022-2023, తేది: 18.01.2023, ఎన్ని పనులు: 3 పనులు, పనుల పేర్లు: నిజామాబాద్ జిల్లాలో సబ్ సాయిల్ ఇన్వెస్టిగేషన్ పనులు, ఆర్.అండ్.బి. సర్కిల్ కార్యాలయంలో కొత్త మహిళా మరుగుదొడ్ల నిర్మాణం, అంచనా మొత్తం: రూ.2.95 లక్షలు, వేలం వేయుటకు ప్రారంభ తేది మరియు చివరి తేది: 23.01.2023 నుండి 06.02.2023 వరకు మ.3.30 గం., టెక్నికల్ బిడ్ ప్రారంభ తేది: 06.02.2023న మ.3.30 గం., ప్రైస్ బిడ్ ప్రారంభ తేది: 06.02.2023న సా.4.00 గం. పైన తెలుపబడిన పనులు వివరములు కార్యనిర్వాహక అభియంత (ర.మ.భ) పరిధి, నిజామాబాద్ కార్యాలయములో తేది: 23.01.2023 నుండి 06.02.2023 వరకు సంప్రదించగలరు. సం/- కార్యనిర్వాహక అభియంత (ర.మ.భ) పరిధి, నిజామాబాద్
DIPR.No.3257-DP/CL/Advt/1/2022-23, తేది: 23.01.2023

# హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తున్నది బిఆర్ఎస్: మంత్రి హరీశ్‌రావు

- 121మంది విద్యార్థులకు ఆర్థికసహాయ మంజూరు పత్రాల పంపిణీ



విద్యార్థులకు వివేకానంద విదేశీవిద్యా ఆర్థిక మంజూరు పత్రాలను అందజేస్తున్న టి.హరీష్‌రావు, కె.వి.రమణాచారి, జె.నరసింహారావు, వేణుగోపాలాచారి, సతీష్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 23, ప్రభాతవార్త :** ప్రతీనిత్యం యజ్ఞ, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూధర్మాన్ని నిజంగా పరిరక్షిస్తుంది బ్రాహ్మణులేనని, హిందూధర్మాన్ని ముందుకుతీసుకెళుతున్నారని, మీ సంక్షేమమే ఆలోచించడమంటే హిందూధర్మాన్ని పరిరక్షించడమేనని, ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తుంది ఇదేనని, హిందూధర్మ పరిరక్షణ అనేది పెదాల నుండి కాదు హృదయం, మనస్సులో నుండి రావాలన్న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు... బ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును ఏర్పాటుచేసి ఎన్నో సంక్షేమ అమలుచేస్తున్నది కెసిఆర్ అని, కొందరు నాయకులు, పార్టీలు హిందూధర్మాన్ని రక్షిస్తుంది తామేనని నిజమైన హిందూధర్మ పరిరక్షకులం, వ్యాప్తికి పాటుపడుతున్నామని చెప్పుకుంటూ ధరా ్మన్ని రాజకీయంగా వాడుకొంటున్నారని, వారి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో వీటిని ఎందుకు చేయడంలేదని, ఆ రాష్ట్రాలో ్ల పేదబ్రాహ్మణులు లేరా అన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలోని దేవాలయాల నిధులను గత ప్రభుత్వాలు వాడుకొనేవని, కానీ నేడు ప్రభుత్వ నిధులతో దేవాలయాల పునర్‌నిర్మాణం, జీర్ణావస్థలో ఉన్న ఆలయాల పునరుద్ధరణ, పూజారులకు వేతనాలు, దూపదీన నైవేద్యాలకు నిధులను అందిస్తుందని ఆయన గుర్తుచేశారు.

తెలంగాణ ప్రభుత్వ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సారస్వత పరిషత్తులో పరిషత్తు వివేకానంద విదేశీవిద్యా పథకం కింద ఎంపికైన 121మంది విద్యార్థులకు 24.2కోట్ల ఆర్థిక సహాయ మంజూరు పత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి హరీష్‌రావు, గౌరవ అతిథులు డా. సముద్రాల వేణుగోపాలా చారి, వనం జ్వాలా నరసింహారావు, వి.అనిల్‌కుమార్, పురాణం సతీష్‌కుమార్, వి.మృత్యుంజయశర్మ, సుమలతశర్మ, డా. సువర్ణ సులోచన, దేవిప్రసాద్, అయాచితం శ్రీధర్ తదితరులతో కలిసి వివేకానంద విదేశీవిద్యా పథకం కింద ఎంపికైన 121మంది విద్యార్థులకు ఆర్థిక సహాయ మంజూరు పత్రాలను పంపిణీ చేసి ఎంతగానో అభినందించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కులం, మత, పేదరికం ప్రభుత్వ పథకాలకు అడ్డుకాకూడదని అన్నివర్గాల పేదలకు అన్నిరకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న నాయకుడు కెసిఆర్ ఒక్కరే అన్నారు. డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో వివేకానంద విదేశీవిద్యా పథకం కింది ఈ ఏడాది 121మందకి 24.2కోట్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 617మంది లబ్దిదారులకు 64.24కోట్లు ఖర్చుచేశామని తెలియజేస్తూ సంక్షేమ పరిషత్తు ఇతర సంక్షేమ పథకాల కింద లబ్దిదారులు, వారికందించిన ఆర్థిక ఇతర సదుపాయాలను వివరంగా తెలిపారు. సముద్రాల వేణుగోపాలాచారి, దేవిప్రసాద్, అయాచితం శ్రీధర్, పురాణం సతీష్, నరసింహారావు ప్రసంగించారు.

వార్త మంగళవారం 24, జనవరి 2023

## విక్టరీ వెంకటేష్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

# వెంకీ 75 అనౌన్స్‌మెంట్

ఎఫ్3 బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నవిక్టరీ వెంకటేష్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పై వెంకట్ బోయనపల్లి నిర్మించనున్న హైబడ్జెట్ చిత్రం కోసం హిట్ . ఫ్రాంచైజీ వరుస విజయాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో చేతులు కలపనున్నారు. వెంకటేష్ ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం , నిహారిక ఎంటర్‌టైన్‌మెట్ మంచి ప్రొడక్షన్ నెం2గా రాబోతుంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ శ్యామ్ సింగరాయ్‌తో నిర్మాణంతో విజయవంతంగా అడుగుపెట్టింది.. ప్రొడక్షన్ హౌస్ ఈ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టును భారీస్థాయిలో రూపొందించనుంది..



వెంకటేష్‌తో ఇది అత్యంత భారీ బడ్జెట్ సినిమా కానుంది.. సక్సెస్‌ఫుల్ నుంచి వస్తున్న ఈసినిమాపై సహజంగానే భారీ అంచనాలు ఉన్నాయి.. ప్రీలుక్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో ఏదో పట్టుకున్న సిల్హౌట్ ఇమేజ్ కన్పిస్తు ంది,, అది గన్ కాదు. మరి అదేంటో అనే విషయం ఈనెల 25న తెలుస్తుంది.. భారీ పేలుడు, దట్టమైన పొగతో కూడిన ప్రీలుక్ పోస్టర్ వెంకటేష్ ఇంటెన్స్ రోల్, సినిమా యాక్షన్ జానర్‌ను సూచిస్తుంది. విన్నింగ్ స్క్రిప్టును రాసిన శైలేస్‌కొలను, వెంకటేష్‌నుమునుపెన్నడూ చూడని సరికొత్త పాత్రలోప్రజంట్ చేయనున్నారు..
ఈచిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు నటించనునానరు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేయనున్నారు.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

## విష్ణువిశాల్ మూవీ అనౌన్స్‌మెంట్

డైనమిక్ హీరో విష్ణు విశాల్ వైవిధ్యమైన కథలుఎంచుకుంటూ వరుస విజయాలతో అలరిస్తున్నారు. ఇటీవలే మట్టికుస్తీతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న విష్ణు విశాల్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిల్మ్స్ పతాకంపై సక్సెస్‌ఫుల్ రామ్‌కుమార్ దర్శకత్వంలో తాజాగా కొత్త ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. విష్ణు విశాల్ , రామ్‌కుమార్‌లది సాత్‌బ్రేకింగ్ కాంబినేషన్..మండనుపట్టి, రాత్స సన్ వంటి విజయాల తర్వాత ఈ కలయికలో రూపొందనున్న మూడో చిత్రమిది.. రాత్స సన్ పలు భాషల్లో రీమేక్ అయి దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. విష్ణు విశాల్ ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీతోసహా బ్యాక్‌టుబ్యాక్ కమర్షియల్ హిట్‌లతో తన వైవిధ్యమైన కథల ఎంపిక ద్వారా, నిర్మాతలు



డిస్ట్రిబ్యూటర్లు, ట్రేడ్ సర్కిల్‌లో ప్రస్తుతం మోస్ట్ బ్యాంకబుల్ స్టార్‌గా నిలిచారు.. దర్శకుడు రామ్ కుమార్ మాస్టర్ ఆఫ్ ఆల్ జానరర్స్ గా ప్రశంసలు పొందారు.. తన తొలి చిత్రం ముండానుపట్టి కామెడీ కేపర్ అయితే,, తన రెండోచిత్రం రాత్స సన్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు.. వెన్నులో వణుకుపుట్టించిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. సత్యజ్యోయి ఫిలింస్ తమ గత సినిమాకు పూర్తి భిన్నంగా ఉండే సినిమా కోసం ఈ సాత్‌బ్రేకింగ్ కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది.. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం బిగ్ కాన్వాస్‌పై కామెడీ అంశాలతో కూడిన ఫాంటసీ లవ్ డ్రామా ఆధారంగా అందమైన ఇంటెన్స్, కథంగా ఉంటుంది.. ఈ సక్సెస్‌ఫుల్ కాంబోలో వచ్చిన రెండు సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్ స అవ్వటంతో ఈసినిమాహ్యాట్రిక్ స్పెల్ పూర్తిచేయటం ఖాయం అంటున్నారు. సత్యజ్యోతి ఫిలింస్ టిజి త్యాగరాజన్ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని సింథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ప్లాన్స్, నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ 'వేద'



ప్రస్తుతం శివరాజ్‌కుమార్ చేసిన చిత్రం వేద..ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది.. ఇది ఆయన 125 చిత్రాల మైలురాయిని గుర్తించటమే కాకుండా అతని భార్య గీతా శివ రాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్ అయిన ఆయన హోం బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడ రావటం విశేషం..ఇటీవలే కన్నడలో విడుదలై సంచలనం సృష్టించిన ఈసినిమా త్వరలో తెలుగు రిలీజ్‌కు సిద్ధమవుతుంది. కంచి కామాక్షి , కలకత్తా కాళీ క్రియేషన్స్ ద్వారా ఈసినిమా తెలుగులోరిలీజ్ కానుంది.. దీనికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా చిత్రం కన్నడలో డిసెంబర్ 23న విడుదలైంది.. శివన్న, ఘనని లక్ష్మణ్ , అదితి సాగర్,శ్వేత చంగప్ప, ఉమాశ్రీ , తదితరులు నటించారు.

## 'చిత్తం మహారాణి' కి అనూహ్య స్పందన



ఇతరభాషల్లో హిట్ అయిన సినిమాను తెలుగుప్రేక్షకులకు అందిస్తున్న ఆహా ఫ్లాట్‌ఫామ్‌లో కొన్ని అపుడపుడు అరు దైన చిత్రాలు వస్తుంటాయి.. అచ్చం అలాంటి సినిమానే సుకుమార్ శిష్యుడు ఆకుల కాశీవిశ్వనాథ్ తెర కెక్కించినచిత్రం మహారాణి. ఈసినిమా నుంచి విడుదలైన టీజర్, పోస్టర్స్, సాంగ్స్ కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా టీజర్‌ను మాస్ కా దాస్ విశ్వక్‌సేన్‌చేతులమీదుగా విడుదల చేశారు. ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ రొమాంటిక్ జోనర్‌గా తెరకెక్కిన ఈసినిమాలో యజుర్వేద్ గుర్రం, రచన ఇందర్‌హీరోహీరోయిన్లుగానటించారు.. చిత్తం మహారాణికి ఇపుడుఅద్భుతమైన స ్పందన లభిస్తోంది.. ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సాన, సుధీర్ వరమ లాంటి పలువురు సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రేక్షక దేవుళ్లందరికీ కృతజ్ఞతలు: బాలకృష్ణ



గాడ్ ఆఫ్ మాసస్, నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన చిత్రం వీరసింహారెడ్డి.. ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు.. తాజాగా ఈచిత్రం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ముందుకు తనకు జన్మనిచ్చిన తండ్రి ఎన్టీఆర్‌కు శతజయంతి అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. దర్శకుడు గోపీచంద్‌మలినేని వచ్చినపుడు చెన్నకేశవరెడ్డి గుర్తొస్తుందని చెప్పానని అన్నారు. తెలుగు సినిమా ప్రేక్షకులతోపాటు సినిమా అభిమానులు వీరసింహారెడ్డి అద్భుతంగా ఉందని ప్రశంసించారన్నారు.. వీరసింహారెడ్డి లార్జన్ దెన్ లైఫ్ మూవీ అన్నారు.. తొడగొట్టి చెబుతున్నా.. వీరసింహారెడ్డిలో సీమ వాసన కన్పించిందన్నారు. రామజోగయ్యశాస్త్రి అదుభతమైన సాహిత్యంఅందించారని, సాయిమాధవ్ బుర్రా పదునైన మాటలు రాశారన్నారు. ఇన్నిరకాల పాత్రలుచేశానంటే అది నా అదృష్టం అన్నారు.. ఇంకా కుర్రాడిలా ఉండటానికి నా రహస్యం అదే అన్నారు.. సినిమా, నా హాస్పిటల్ హిందూపురం నియోజకవర్గం గురించి తప్పా నాకుమరో ఆలోచన లేదని అన్నారు. అన్నివిభా గాలు చక్కగా పనిచేశాయన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ కు సినిమా అంటే ప్యాషన్ అన్నారు..అందరి హీరోలతో సినిమాలుచేస్తున్నారని అన్నారు.. మా వెన్నుతట్టి ఇంకా ఇలాంటి మంచిసినిమాలు ఇవ్వండి అంటూ మమ్మల్ని ప్రోత్స హిస్తున్న ప్రేక్షకదేవుళ్లందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు అని అన్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేనిమాట్లాడుతూ, బాలకృష్ణ గారితో వీరసింహారెడ్డి సినిమా చేసిన అవకాశం రావటం నా అదృష్టం అని అన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఇంత గొప్పసినిమాను ఇచ్చిన బాలకృష్ణగారికి, దర్శకుడు గోపీచంద్‌గారికి కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో తమన్ , విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, హనీరోజ్, అనిల్‌రావిపూడి, హరీశ్‌శంకర్, హను రాఘవపూడి , శివ నిర్వాణ మాట్లాడారు.




నైట్రోస్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్యక్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహించారు.. ఇందులో శ్రీకాంత్, తమిళ హీరో భరత్ ప్రధానపాత్రల్లో నటించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా మహేష్ మీడియాతో మాట్లాడారు.

**హంట్ సినిమా ఎలా మొదలైంది?**

ముందు భవ్య క్రియేషన్‌స సంస్థలో సినిమాచేయటం ఫిక్స్ అయ్యింది. వాళ్లకునేను కథలుచెబుతున్నాను.. తొలుత ఓ ప్రేమకథ అనుకున్నాం.. కానీ స్క్రిప్టు స్టేజీలోనే పక్కన పెట్టేశాం..తర్వాత స్పై థ్రిల్లర్ అనుకున్నాం.. అది కంప్లీట్ యాక్షన్‌ఫిల్మ్.. హీరోలకు కథలు చెబుతున్న సమయంలో

## సుధీర్‌బాబు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే సినిమా



అనుకోకుండా ఓ రోజు హంట్ ఐడియా చెప్పా. స్పై థ్రిల్లర్ కంటేముందు కథ రాశా... స్క్రిప్టు రెడీగా ఉండటంతో వెంటనే స్టార్ట్ చేయొచ్చని,సుధీర్‌బాబు అయితే బావుంటుందని చెప్పారు.. ఆయనకు కథ చెప్పా... రెండు రోజుల్లో సినిమా ఓకే అయ్యింది..

**హంట్ కథకు స్ఫూర్తి ఏమైనా ఉందా?**

హీరోకి మెమరీ లాస్ అనేది కొన్నిసినిమాల్లోచూశారు. గతంమర్చిపోవటానికి ముందు, వెనుక ఏం జరిగింది? అనేది డ్రామా.. మా హంట్ సినిమాలో ఆ డ్రామా కంప్లీట్ డిఫరెంట్ ,కొత్తగాఉంటుంది.. చాలా మంది హాలీవుడ్‌సినిమాలు , బార్న్ అల్టిమేటమ్ అనిచెబుతారు.. హీరో గతం మర్చిపోయి, తెలుసుకునే ప్రాసెస్ చాలా సినిమాల్లో ఉంది..

**మెమరీ లాస్ అంటేచాలా మంది ఫన్నీగా ఆలోచిస్తారు. మీరుయాఓన్ ఎలా కనెక్ట్‌చేశారు?**

హీరో మిస్టర్ సాల్వ్ చేయాల్సివస్తే.. సిట్యువేషన్ స సీరియస్ అవుతాయి.. దూఆర్‌డై సిట్యువేషన్ ఎదురైనపుడు డ్రామాలో సీరియస్ సన్నివేశాలు వస్తాయి. మేం ఓ కొత్త పాయింట్ చెబుతున్నాం.. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడు , క్లైమాక్స్ చూసి ఎంజాయ్ చేస్తాడు.. అప్పటి వరకు పడిన టెన్షన్‌కు సరిపడా శాటిస్‌ఫా క్షన్ ఉంటుంది..

**హీరో సుధీర్‌బాబు మీకు ఎలాంటి సపోర్ట్ ఇచ్చారు?**

ఆయన వెరీ కమిటెడ్ పర్సన్ మనస్ఫూర్తిగా చెబుతున్నా.. సుధీర్‌బాబు నిజాయితీగా ఉంటారు. నాకు ఈ విధంగా అన్పిస్తుంది..ఫైనల్ డెసిషన్ నీదే.. అని మనసులో ఉన్నదిచెప్పేస్తారు.. టైమ్, డిసిప్లిన్ అయితే నెక్స్ట్‌లెవల్‌లో ..ఈ కథలో హీరోయిన్ లేదు.. అదొక రిస్క్ ఎలిమెంట్ .కమర్షియల్‌సినిమాలుచేసే హీరోలు కొన్ని కొన్ని ఆలోచిస్తారు. ఆయన అటువంటివి అన్నీ పక్కనపెట్టి నాకు ఎంతో సపోర్ట్ చేశారు..

**సినిమాలో ఒక్కటే పాట ఉన్నట్టుంది కదా?**

అవును.. ఉన్న ఒక్కపాట కూడ న్యూఇయర్ పార్టీసాంగ్ తరహాలో ఉంటుంది. పాటలు పెడితే డైవర్షన్ అవుతారేమో అన్పించింది.. ఈ రోజుల్లో పాటలు కూడా అవసరం లేదనిపిస్తుంది.. ఖైదీ కథంతా రాత్రిలోజరుగుతుంది.. ఒక్క లేడీ క్యారెక్టర్ కన్పించదు.. విలన స, డ్రగ్స్, లారీ ఓ చోట నుంచి మరో చోటకు వెళ్లటం అంతే కదా.. అయినా ప్రేక్షకులు ఆదరించారు.. విక్రమ్ చూడండి.. ఆ సినిమాలో కూడ హీరోయిన్ లేదు.. నిడివి 2.50 గంటలు . ప్రేక్షకులు చూశారు. ఆ సినిమాలు కాన్ఫిడెన్స్ ఇచ్చాయి..

**ప్రేమిస్తే...ఫేమ్ భరత్‌చాలా రోజుల తర్వాత తెలుగుప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. ఆయన్ని తీసుకోవటానికి కారణం ఏంటి?**

సినిమాలో ఆయనది చాలా ఇంపార్టెంట్ రోల్. భరత్ కంటేముందు కొంత మంది తెలుగు నటులను కూడ పరిశీలించాం.. అయితేసుధీర్‌బాబు,భరత్ కాంబినేషన్‌కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయన తమిళంలో వరుసగాసినిమాలుచేస్తున్నారు. ఆయనకు కథ బాగా నచ్చింది.ఆసమయంలో తెలుగుసినిమా చేయాలిన బలంగా ఉన్నారు.

**సీనియర్ హీరో శ్రీకాంత్‌ను తీసుకోవటానికి కారణం?**

సినిమాలోసుధీర్‌బాబుకు ఒక మార్గదర్శి లాంటి రోల్ ఉంది.. హీరోకి సలహాలు ఇస్తూ..మోరల్ సపోర్ట్ ఇచ్చే క్యారెక్టర్ ఉంటుంది.. ఆ పాత్ర ఎవరు చేస్తే బావుంటుంది? అన్పించినపుడు శ్రీకాంతగారు గుర్తొచ్చారు.. ఆయన్ని స్క్రీన్‌పైచూస్తే బావుంటుంది. లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్ కోసం తీసుకున్నా.. ఆయన్ని ఇపుడు ఓల్డ్ ఏజ్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు.. అలా కాకుండా మంచిగా, 40ఇయర్స్ ప్లస్ ఏజ్‌లోచూపించాను.

**మేకర్స్‌నుంచి ఎలాంటి సపోర్ట్ లభించింది?**

నేను తేజగారి వద్ద డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో చేశా. నా తొలి చిత్రం భవ్యక్రియేషన్‌సలోనే... అప్పటి నుంచి ఆనంద ప్రసాద్‌గారు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అన్నే రవిగారితో నాతో సినిమాచేయాలని ఫిక్స్ అయిపోయారు. హిట్ దర్శకుడిని చూసుకున్నట్టు చూసుకున్నారు. హీరో ఎవరనే డిస్కషన్ మాత్రమే జరిగేది.. వాళ్ల వల్లే హంట్ వచ్చింది.. దర్శకుడిగా నా తొలి సినిమా బాక్సాఫీసు వద్ద ఫెయిల్యూర్ అయినా సరే ఇంత భారీ తారాగణం ,నిర్మాణ వ్యయంతో సినిమా తీశానంటే ఆనంద ప్రసాద్‌గారు,రవిగారే కారణం, వాళ్ల వల్లే ఈ రోజు నేను ఇలా నిలబడగలిగా..

## కృష్ణగారిచ్చిన ధైర్యంతో 'హంట్' చేశా: సుధీర్‌బాబు

నైట్రోస్టార్ సుధీర్‌బాబు తాజాగా నటిస్తున్నచిత్రం హంట్.. ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. శ్రీకాంత్, భరత్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహేష్ దర్శకత్వం వహించారు. ఈనెల 26న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా సోమవారం హీరో సుధీర్‌బాబు మీడియాతో మాట్లాడారు. కృష్ణగారు మనల్ని వదిలివెళ్లిన తర్వాత విడుదల అవుతున్న నా తొలిచిత్రమిదని అన్నారు. ఇది నా తొలి ప్రెస్‌మీట్ అన్నారు. ఆయన లేకపోవటం నాకు వెలితి అన్నారు. సినిమా విడుదలయ్యాక మార్నింగ్‌షో తర్వాత కృష్ణ గారి నుంచి నాకు ఒక ఫోన్ వచ్చేది.. ఇపుడు నేను అది మిస్ అవుతున్నా అన్నారు.. కృష్ణగారు వేలతారల్లో ఒక్కరిగా వెలిగిన సూర్యుడు



అన్నారు..ఆయన ఒక కాగడాను వెలిగించి వెళ్లారన్నారు.. ఇపుడు దాన్నిపట్టుకుని నడవాల్సి న బాధ్యత మాకుటుంబానిది అన్నారు. మన అందరిదీ అన్నారు. కృష్ణగారు మృతిచెందటానికి 20 రోజుల ముందు సినిమా ఏదైనా చూస్తారా? అని ఆయన్ని అడిగితే నేను ఎవరిసినిమాలు చూడను.. మహేష్, సుధీర్‌సినిమాలు మాత్రమే చూస్తానని అనుకుంటున్నా..అని చెప్పారన్నారు. వందల సినిమాలు చేసిన సూపర్‌స్టార్ నాసినిమాలు చూడాలని ఎంచుకోవటం కంటే ఏం కావాలిజజ ఎంత దూరం వెళతానో నాకే తెలియదు అన్నారు.. ఈ ప్రయాణం మామయ్యగారికి అంకితం అన్నారు.. జన్మజన్మలు ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు. కృష్ణగారు నాకు జ్ఞాపకాలు మాత్రమే ఇచ్చివెళ్లలేదని, ఆయనలో ధైర్యాన్ని కూడ ఇచ్చి వెళ్లారన్నారు.. ఆయన ఎవరూ చేయని ప్రయోగాలు చేశారని, ఆ ధైర్యంతోనే హంట్ సినిమా చేశానన్నారు. భవ్య క్రియేషన్స్ అధినేత చిత్ర నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, ఈనెల 26న మా సంస్థలోనిర్మించిన హంట్‌ను ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. ఇంగ్లీష్ టైటిల్‌తో వస్తున్న తెలుగు చిత్రమిది అన్నారు.. కార్యక్రమంలో సీనియర్ హీరో శ్రీకాంత్, భరత్, నటుడు గోపరాజు రమణ, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అన్నేరవి, నటి మౌనికా రెడ్డి తదితరులు మాట్లాడారు.

## నిర్మాత సూర్యనారాయణకు ఘననివాళి

ప్రముఖ నిర్మాత ఎ.సూర్యనారాయణ అనారోగ్యంతో కన్నుమూశారు.. సీనియర్ ఎన్టీఆర్ నటించిన అడివిరాముడు వంటి బ్లాక్‌బస్టర్ సినిమాకు సూరయనారాయణగారు నిర్మాతగా వ్యవహరించారు.. సూర్యనారాయణ సంతాప సభను సోమవారం ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్మాతలమండలి , ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంతాప సభను ప్రముఖ నిర్మాతలు సి.కల్యాణ్‌గారు కెఎస్ రామారావు, ప్రసన్నకుమార్‌తో పాటు దామోదర్‌ప్రసాద్, భరద్వాజ తమ్మారెడ్డి,నిర్మాత వహీం,



శివరామ్‌కృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా సూర్యనారాయణకు ఘనంగా నివాళులర్పించారు.. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, సూర్యనారాయణతో ఉన్న అనుబంధం 30ఏళ్లు కొనసాగిందని అన్నారు. ఇవాళ నేను ఈస్థాయిలో ఉన్నానంటే అది ఆయన పెట్టి బిక్షే అన్నారు.. కెఎస్ రామారావు మాట్లాడుతూ, 70వ దశకంలో చలనచిత్ర పరిశ్రమ ముఖ్యు లు అందరూ మన మధ్య నిష్క్రమించటం చాలా దురదృష్టకరమని అన్నారు. ఎన్టీఆర్ నటించిన అడివిరాముడు తెలుగు ఇండస్ట్రీకే అతిముఖ్యమైన సినిమా అని, అలాంటి సినిమాను సూర్యనారాయణగారు నిర్మించారని అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఫిల్మ్‌ఛాంబర్‌కు ఉన్నప్రతి ఇటుకలో సూర్యనారాయణగారి భాగస్వామ్యం ఉందన్నారు. ఛాంబర్ కోసం ఆయన ఎంతోకష్టపడ్డారన్నారు..

## హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌కు సహయజమానిగా విజయ్ దేవరకొండ

యువ హీరో విజయ్ దేవరకొండ ఇపుడు దేశంలో అగ్రగామి ప్రొఫెషనల్‌టీమ్‌ల్లో ఒకటైన హైదరాబాద్ బ్లాక్ హాక్‌కు సహయజమానిగా మారారు. తెలుగు రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తున్న ఒకే ఒక్క టీమం ఇది.. దీనికి విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు.. లీగ్ మ్యాచ్‌లకు



ఆయన ప్రచారం చేయటంతోపాటు అంతర్జాతీయంగా వీక్షకుల ముందుకు విభిన్నంగా ఈ టీమ్‌ను ప్రదర్శించనున్నారు. ఈసందర్భగా జరిగిన కార్యక్రమంలో బ్లాక్‌హాక్స్ ముఖ్య యజమాని అభిషేక్ రెడ్డి కనకాల, విజయ్ దేవరకొండ తదితరులు మాట్లాడారు.

## సంతానం హీరోగా కొత్త చిత్రం

గూఢచారి వంటి బ్లాక్‌బస్టర్ చిత్రంతో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పలు విజయాలను అందుకుంది.. తెలుగు ఇండస్ట్రీలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా నిలిచింది.. తమిళచిత్ర రంగంలోకి అడుగుపెట్టి అక్కడ కూడ తనదైన ముద్ర వేసుకుంది. ఇపుడు వడక్కుపట్టి రామస్వామి పేరుతో తమిళంలో మూడో చిత్రానికి శ్రీకారం చుట్టింది.. ఈచిత్రం కోసం డిక్కిలోన తో బ్లాక్‌బస్టర్ జోడీగా పేరుతెచ్చుకున నటుడు సంతానం, దర్శకుడు కార్తీక్ యోగితో చేతులు కలపటం విశేషం. పీపుల్ మీడియాఫ్యాక్టరీ క్రియేటివ్ ప్రొడ్యూసర్ వి.శ్రీనటరాజ్ మాట్లాడారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో



టీజీ విశ్వప్రసాద్, కోప్రొడ్యూసర్ వివేక్ కూచిభొట్ల వంటి దూరదృష్టిగల నిర్మాతలు ఉన్నారన్నారు. నటుడు సంతానంతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.అనుకోకుండా ఆయననటించిన డిక్కిలోన సినిమాచూసి చిత్ర దర్శకుడు కార్తీక్ యోగిని కలిశామన్నారు. ఆయన ఒక అద్భుతమైన కథ చెప్పారన్నారు. పీరియాడిక్,కామెడీ డ్రామాగా తెరకెక్కనున్న వడకుపట్టి రామస్వామి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరిస్తుందని మేం బలంగా నమ్ముతున్నామని అన్నారు. ఈచిత్రానికి సంబంధించి పేరుతో కూడిన ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన నిర్మాతలు పూజాకార్యక్రామలతో ఈచిత్రం షూటింగ్ ఈనెల 24న ప్రారంభం కానుందని తెలిపారు. ఈఏడాది సమ్మర్‌కు ఈచిత్రాన్నివిడుదల చేయటానికి ప్లాన్‌చేస్తున్నారు.

# నమిలి తింటున్నారా?



చాలా మంది ఏదో అర్జంటు పని ఉందన్నట్టు చాలా వేగంగా, తక్కువ సమయంలోనే భోజనం చేస్తుంటారు. దీనికి నిజంగానే తగినంత సమయం లేకపోవడం ఓ కారణమైతే వేగంగా తినే అలవాటు కూడా ఇలా చేయడానికి మరో కారణం అయి ఉండచ్చు. అయితే ఇలా చేయడం మన ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమమకపోవడమే కాకుండా ఇతర సమస్యలకు సైతం కారణమవుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో ఆహారాన్ని పూర్తిగా నమిలి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి? అలా చేయకపోతే.. మనం ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది? తెలుసుకుందాం

**బరువు పెరగదు....** మనం ఎంత తక్కువ సమయంలో ఆహారాన్ని తినడం పూర్తి చేస్తే అంత ఎక్కువగా బరువు పెరిగే అవకాశాలుంటాయి. అందుకే బరువు తగ్గాలనుకొనేవారికి నిపుణులు ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినమని సూచిస్తుంటారు. వేగంగా, నమలకుండా తినేయడం వల్ల సరిపడినంత ఆహారం తిన్నామన్న భావన కలగదు. దీంతో మనకు తెలియకుండానే ఎక్కువ తినేస్తాం. ఫలితంగా శరీర బరువు కూడా పెరిగిపోతుంది. అదే నిదానంగా.. ఆహారాన్ని బాగా నమిలి మింగడం ద్వారా అదనంగా ఆహారాన్ని తీసుకునే వీలుండదు. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా తక్కువే.



**పోషకాలందుతాయి....** ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల అది పూర్తిగా జీర్ణమై దానిలోని పోషకాలన్నీ శరీరానికి సక్రమంగా అందుతాయి. మన లాలాజలంలో ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. చాలా వేగంగా ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. చాలా వేగంగా ఆహారాన్ని తీసుకొనేటప్పుడు దాన్ని సరిగ్గా నమిలే వీలుండదు. దీంతో అది జీర్ణమవడానికి చాలా ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఆహారం పూర్తిగా జీర్ణం కాకపోవచ్చు కూడా. దీని కారణంగా శరీరానికి పోషకాలు సరిగ్గా అందవు. అలాగే ఇలాంటి సరిగ్గా నమలని ఆహారం కారణంగా జీర్ణాశయంలో హానికరక బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల కడుపుబ్బరంగా అనిపించడం, నొప్పి రావడం, మలబద్ధకం సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఆహారాన్ని బాగా నమిలి మింగడం మంచిది.

**దంతాలకు మేలు...** మనం ఆహారాన్ని ఎంత ఎక్కువగా నమిలితే మన దంతాలకు అంత ఎక్కువగా మేలు జరుగుతుందంటున్నారు నిపుణులు. నమలడం వల్ల దవడలకు మంచి వ్యాయామం దొరుకుతుంది. ఆహారాన్ని నమిలేటప్పుడు వెలువడే లాలాజలం దంతాలకు హాని చేసే బ్యాక్టీరియాను నాశనం చేసి దంతక్షయాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నమలడం వల్ల ఆహారం రుచిని ఆస్వాదించడానికి సైతం వీలు కలుగుతుంది.

**ఎంత సమయం నమలాలి?** మనం తీసుకొనే ఆహారాన్ని బట్టి ఎంతసేపు నమలాలనే విషయం ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు వంటి వాటిని ఐదు నుంచి పదిసార్లు నమిలితే సరిపోతుంది. అదే చికెన్, మటన్ వంటి వాటినైతే.. మరికాస్త ఎక్కువ సమయం నమలాల్సి ఉంటుంది. అలాగే ఆహారాన్ని నమిలే విధానం కూడా ముఖ్యమే. నెమ్మదిగా.. ఆహారం పూర్తిగా ద్రవరూపం లోకి మారేంత వరకూ నమలాలి. దాన్ని పూర్తిగా మింగిన తర్వాతే ఆ తర్వాత ముద్ద తినడం ప్రారంభించాలి. నమలడం వల్ల ఎన్ని ప్రయోజనాలో.. మరి మీరూ ఈసారి నుంచి హడావిడిగా కాకుండా నెమ్మదిగా నములుతూ ఆహారాన్ని తీసుకోండి. ❑

# లక్క బొమ్మల తయారీలో శిక్షణ ఉపాధి..



ప్రేమ, పెళ్లి.. ముత్యాల్యాంటి ముగ్గురు పిల్లలు జీవితం సంతోషంగా సాగిపోతుందనుకునేలోగా.. కట్టుకున్నవాడి మోసం కళ్లకు కట్టింది. పుట్టెడు దుఃఖంలోనూ పుట్టింటివారికి భారం కాకూడదనుకున్న ఆమె లక్కబొమ్మల తయారీతో జీవితాన్ని నిలబెట్టుకుంది. మరికొందరికి శిక్షణనిచ్చి ఉపాధీ కల్పిస్తోంది. ఆమే షేక్ సలీమ.

'మనకు కావలసిన దానికోసం శ్రమించకుండా పోగొట్టుకున్న దానికోసం బాధపడుతూ కూర్చోవడం మూర్ఖత్వం అవుతుందని త్వరగానే అర్థం చేసుకున్నా. మాది సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం వీరన్నగూడెం. నాన్న లక్కబొమ్మలు తయారు చేస్తారు. అమ్మ తనకు సాయం చేసేది. అక్క హరియాణాలో స్థిరపడింది. ఓసారి తనని చూడటానికి వెళ్లినప్పుడే అతడితో పరిచయం. ప్రేమించానన్నాడు. పెళ్లీ చేసుకున్నాడు. ఒకరితర్వాత ఒకరుగా ముగ్గురు పిల్లలు. హాయిగానే సాగింది మా జీవితం. మరి ఏమైందో ఏమో ఓ రోజు పుట్టింటికి వెళ్లి రమ్మంటూ పిల్లలతో సహా నన్ను రైలెక్కించాడు. ఇక్కడికి వచ్చాక ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. అతడి ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నించినా జాడ లేదు. ఆ తర్వాతే అర్థమైంది అతడు నన్ను మోసం చేశాడని, ఆ విషయాన్ని జీర్ణించులేకపోయేదాన్ని. ముగ్గురు పిల్లల భవిష్యత్తు ఏంటో తెలియక.. వెక్కి వెక్కి ఏడేదాన్ని. చివరికి నాకు నేనే సర్దిచెప్పుకున్నా.. నా ముగ్గురు పిల్లల్ని పెంచి.. ఉన్నతస్థాయిలో నిలబెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నా.

ఉద్యోగం చేసి సంపాదిద్దామంటే చదువుకోలేదు. కూలికి వెళ్తే వచ్చే డబ్బులు పోషణకు సరిపోయేవి కావు. నాన్న మీద ఆధారపడలేను. అందుకే లక్క బొమ్మలు తయారుచేసి అమ్మాలనుకున్నా. నాన్న దగ్గరే మొదట నేర్చుకున్నా. కొన్ని ఆధునిక మెలకువలూ, మార్కెటింగ్ నైపుణ్యాలూ అలవరచుకోవడానికి వీరన్నగూడెంలో ప్రభుత్వ హ్యాండీ క్రాఫ్ట్స్ సంస్థలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా.

**యాభైవేల రుణంతో....** నేర్చుకున్నంత కాలం కొత్త ప్రయోగాలెన్నో చేసేదాన్ని, వాటిని చూసి వారంతా అబ్బురపడేవారు. శిక్షణ పూర్తయ్యాక మొదట ఇంట్లోనే చేతి పనిముట్లతో బొమ్మలు తయారీ మొదలుపెట్టా. మంచి ఆదరణే లభించేది. స్వయం సహాయక సంఘంలో చేరడంతో అక్కడ రూ.50వేల రుణం అందింది. ఆ డబ్బుతో వీటి తయారీకి అవసరమైన యంత్రాలను కొనుగోలు చేశా. నా పనితనం చూసిన హ్యాండీ క్రాఫ్ట్స్ సంస్థ ఎక్కడ ప్రదర్శనలు జరిగినా ఓ స్టాల్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. నేను తయారు చేసిన వాటిల్లో గృహాలంకరణ వస్తువులూ, ఆటవస్తువుల వంటివి ఇట్టే అమ్ముడుపోయేవి. నోటిద్వారా ప్రచారం జరిగి.. ఇతర ప్రాంతాల నుంచీ ఆర్డర్లు మొదలయ్యాయి.



దాంతో మరికొంతమంది మహిళలకు కూడా ఉపాధి కల్పించాలని భావించి శిక్షణ ఇవ్వడం ప్రారంభించా. ఈ విషయం తెలుసుకున్న ఐకెపి అధికారులు ఇతర గ్రామాల స్త్రీలకూ సైతం శిక్షణ ఇవ్వాల్సిందిగా కోరారు. అలా ఇప్పటివరకు సుమారు వంద మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకు న్నారు. ఇప్పుడు ఆర్థికంగా కాస్త నిలదొక్కుకోగలిగా. పిల్లలకు మంచి చదువులు చెప్పిస్తున్నా. ఇబ్బందుల్లో ఉన్న ఆడవాళ్లకు నా వంతు సాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటా. ఇంతకంటే సంతృప్తి ఏముంటుంది చెప్పండి. ❑

# అత్యవసర నిధి అవసరం

ఎవరికైనా కష్టం వచ్చిందని తెలిసినప్పుడు ఆ కష్టం మనకి పొరపాటున కూడా రాదనుకుంటాం. కానీ అది నిజం కాదు. కష్టాలకి మనం అతీతులమేం కాదు. అందుకే ఓ ఆర్నెల్లు మనం ఉద్యోగానికి వెళ్లకపోయినా ఫర్వాలేదు అనుకొనేంత అత్యవసర నిధిని ఎప్పుడు దగ్గర పెట్టుకోవాలి.

- ఊరు వెళ్లానుకుంటున్నా, ఇంట్లో చిన్నవేడుక ఉన్నా అనేక రకాలుగా సంసిద్ధంగా ఉంటాం. ఇలా కాకపోతే ఇలా అనుకుంటాం. కానీ ఇదే రకమైన ఆర్థికపరమైన ప్రణాళిక డబ్బుని ఖర్చు పెట్టే ప్రతి విషయంలోనూ ఉండాలి. అప్పుడే వారికి ఆర్థిక స్వేచ్ఛ దొరుకుతుందంటారు నిపుణులు.



- 'ఆర్థికంగా మన కుటుంబానికున్న భరోసా ఏంటి?' అనే విషయంలో భార్యాభర్తల మధ్య ఎప్పుడూ ఒక చర్చ నడవాలంటారు నిపుణులు. అప్పుడే ఆర్థిక సవాళ్లను సులభంగా దాటగలరని చెబుతారు.
- సంపాదించడం మాత్రమే కాదు.. పన్నులు, క్రెడిట్‌స్కోర్, మనకు తెలియకుండా పడే హిడెన్ ఛార్జెస్ వంటి వాటిని రాకెట్ సైన్స్ అనుకోకుండా అవగాహన పెంచు కుంటే వృథా ఖర్చుని నియంత్రించుకోగలు గుతాం. ధైర్యంగా ఆర్థిక నిర్ణయాలూ తీసుకోగలుగుతాం. ❑

# అప్పుడప్పుడే మేకప్



కొంత మంది తరచూ మేకప్ వాడతారు. ఇంకొందరు పండగలూ వేడుకల్లో మాత్రమే ముఖానికి కాస్త మేకప్ అద్దుకుంటారు. వీరికి అలవాటు తక్కువ కాబట్టి, సరిగ్గా చేసుకోకపోతే ముఖం కళ తప్పొచ్చు. అలా కాకూడదంటే.. ఈ జాగ్రత్తలు పాటించండి.

- సరైన ఫౌండేషన్‌ని ఎంచుకోవాలి. అయితే కొన్ని కొనేముందు నేరుగా ముఖానికి రాసుకోకూడదు. ముందుగా కొద్దిగా తీసుకుని దవడ కింది భాగంలో రాసుకుని సహజ వెలుతురులో నిల్చోవాలి. అప్పుడే అది మీ చర్మానికి నప్పుతుందో లేదో తెలుస్తుంది. మీ చర్మరంగులో కలిసిపోతే సరే.. ప్యాచ్‌లు ప్యాచ్‌లుగా కనిపిస్తుంటే మాత్రం మీకు నప్పనట్లేదని అర్థం.
- మేకప్ వేసుకునేప్పుడు ముందు తప్పనిసరిగా మాయిశ్చరైజర్ రాసుకోవాలి. అలానే.. వేసుకునే మేకప్ ఛాయ ఎప్పుడూ మన చర్మ రంగుకంటే తక్కువగా ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా కన్సీలర్ ఎంపికలో ఈ విషయం మరిచిపోవద్దు. పగటి పూట వేసుకుంటుంటే మేకప్ కాస్త తక్కువగానే ఉండాలి.
- మేకప్ వేసుకోవడంలో ఫౌండేషన్ బ్రష్‌కీ ప్రాధాన్యం ఎక్కువే. కొందరు మేకప్ ఆర్టిస్టులు వేళ్లతో రాసేస్తుంటారు. దానివల్ల ఫౌండేషన్ చక్కగా పరచుకుంటుం దనేది వారి భావన కావొచ్చు. కానీ దానికంటే మంచి ఫౌండేషన్ బ్రష్‌ని ఉపయోగించడం ప్రయోజనకరం. లేదంటే ముఖమంతా ప్యాచ్‌లు ప్యాచ్‌లుగా కనిపించే ప్రమాదం కూడా ఉంది.
- బ్రష్‌ని ఉపయోగించడం వల్ల అలంకరణ సరిగా రావడం లేదనుకున్నప్పుడు స్పాంజ్‌ని వాడి చూడండి. ఇలా చేయడం వల్ల సన్నగా ఉండే గీతలు సైతం కనిపించవు. మేకప్ ప్రారంభించడానికి ముందు తప్పని సరిగా ఎస్‌పిఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్‌ని ఎంచుకోండి. అలానే కనీసం పది నిమిషాల ముందు దాన్ని రాసుకోవడం వల్ల మేకప్ చక్కగా పరచుకుంటుంది. ❑

# ఆరోగ్యాన్ని అందించే మెంతి



పప్పే అయినా, పచ్చడి చేసుకున్నా.. చక్కని రుచితో పాటు.. ఆరోగ్యాన్నీ అందించే ఆకుకూరల్లో మెంతి ఒకటి. మరి దాని ప్రయోజనాలేంటో చూద్దామా?

- అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బందిపడే వారు క్రమం తప్పక మెంతి కూరను తీసుకోవడం మంచిదంటున్నాయి పలు అధ్యయనాలు. అధిక రక్తపోటూ, గుండె సంబంధిత సమస్యలనూ ఇందులోని పోషకాలు అదుపులో ఉంచుతాయి.
- బరువు తగ్గించడంలో మెంతికూర ఎంతో ఉపకారి. ఇందులో ఉండే పీచు.. ఆహారాన్ని సక్రమంగా జీర్ణం చేయడంలో సహకరిస్తుంది. అతిగా తినే అలవాటునీ తగ్గిస్తుంది. ఈ రెండూ బరువు పెరగకుండా చేస్తాయి. మెంతిలో విటమిన్ సి,ఎ, బీటా కెరోటిన్ వంటివి ఎక్కువ మోతాదులో లభిస్తాయి. ఇవి.. ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.
- నెలసరి క్రమ తప్పుతోంటే..కొన్నాళ్లు రోజూ మెంతికూ తీసుకోమటున్నాయి కొన్ని అధ్యయనాలు. తల్లిపాలనూ వృద్ధి చేస్తాయట. ఇందులో ఎక్కువ మోతాదులో క్యాల్షియం, మెగ్నీషియం, కొద్ది మోతాదులో డి లభిస్తాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

## చెలి చిట్కా

కర్టెన్ రాడ్ కొంచెం తుప్పు పట్టినా కర్టెన్లు వేలాడదీసే హుక్కులు తేలిగ్గా కదలవు. దానికి అప్పుడప్పుడూ కాస్త ఫర్నిచర్ పాలిష్ రాస్తూ ఉండాలి.



# భారతంలో భీష్ముడు

పురాణ ప్రసిద్ధ చరిత్రలలో అగ్రభాగాన నిలిచే మహాభారతంలో కౌరవులు, పాండవులు, ధృతరాష్ట్ర పాండురాజుల పుత్రులైన మహాశత్రువులుగా, పరస్పర స్పర్థలతో మహాభారత యుద్ధానికి కారకులైన కురువంశజ్ఞులు. వీరిలో కౌరవ పక్షాన, నిలబడి కురుక్షేత్ర భీకరపోరాటం వరకూ, వారికి అండగా ఉండి కురువృద్ధ శ్రేష్ఠుడిగా భారత కావ్యంలో పేరొందిన మహాయోధుడు భీష్ముడి వృత్తాంతం అత్యంత ఆసక్తిదాయకంగా ఉంటుంది. శాపకారణంగా అష్టవసువులు గంగ గర్భాన, శంతన మహారాజుకి జన్మించగా, వారిలో ఒకడైన ఆఖరి సంతానమే భీష్ముడు. మొదట దేవవ్రతుడు అయిన ఆయన తరువాత గాంగేయుడై, తల్లిగంగ చేతిలో పెరిగి తిరిగి శంతనుడి చెంతకు చేరిన వెనుక ఒక కథ ఉంది. బ్రహ్మసమక్షంలో మహాభిషుడు, గంగాదేవిని చూచిన సన్నివేశంలో బ్రహ్మవారిని భూలోకంలో పుట్టేలా శపించాడు. గంగ పెట్టిన నిబంధనలలో తను ఏంచేసినా, శంతనుడు ప్రశించరాదనే షరతుకులోబడి, ఆయన అన్నిటికీ తలవంచాడు. పుట్టిన ఏడుగురు పిల్లను నీటిలో వేసిఅంతమొదించడం చూసిన శంతనుడు ఆ తర్వాత ఎనిమిదవ పసికందును నీటిపాలు చేయవలదని గంగను వారించడంతో ఆమె కోపించి, ఆయనను వదలివెళ్లిపోతుంది. బాలుడిని కొంత కాలం తన వద్ద పెంచి పెద్ద చేసిన సకల విద్యాసారం గతుడిగా తీర్చిదిద్ది శంతనుడికి అప్పగించివేస్తుంది. గంగాదేవి తండ్రి శతనుడు వేటకై యమునా నదీతీరానికి వచ్చి పడవ నడిపే సత్యవతిని చూచి, పెళ్ళాడగోరే ప్రయత్నంలో ఆమె తండ్రి దాశరాజు తన కూతురికి జన్మించబోయే పుత్రుడికే రాజ్యపట్టంకట్టాలనే నిబంధన పెట్టగా తండ్రి అభీష్టసిద్ధికై, భీష్ముడు తనకు చెందవలసిన రాజ్యాన్ని, సంతానమే వద్దని, వివాహాన్ని త్యజించి పితృభక్తితో, సత్యవతికి శంతనుడికి పరిణయంగావిస్తాడు. ఈనేపథ్యంలో దేవవ్రతుడు గాంగేయుడు శాంతనయుడు ఆయిన ఆయన అన్ని భోగాలను వదిలివేసి ప్రజల సముఖంలో నిండు సభలో భీషణ ప్రతిజ్ఞ చేసి భీషుడుగా చిరయశస్సు పొంది, అసమర్థులైన, సత్యవతీ, శతనుల సంతానమైన విచ్చిరతవీర్యుడు, చిత్రాంగదుల బాధ్యతను చేపట్టి రాజ్యపాలనలో తోడ్పడిన భీష్ముడు తండ్రి సంతసించి ఇచ్చిన స్వచ్ఛంద మరణ వరాన్ని పొందిన ధన్యజీవి. కశీరాజు పుత్రిక అంబ, తనను స్వయంవరంలో అపహరించి, సాళ్వరాజును పెళ్లాడదలచిన తనన్ను తన తమ్ముడికి ఇచ్చి వివాహం చేయదలచిన భీష్ముడిపై పగబూని ఆయనను యుద్ధంలో వధిస్తానని శపథంపట్టి మహాభారత యుద్ధంలో శిఖండిగా పాండువులకు తోడ్పడి భీష్ముడిచే అస్త్ర సాన్యసంగావించింది. ఆ తర్వాత అంపశయపై ఉత్తరాయణపుణ్యకాలం వరకూ వేచియుండి, ఏకాదశి రోజు అశువులు బాసిన, రోజే భీష్మ ఏకాదశిగా యుగచరిత్ర సృష్టించిన కీర్తిమంతుడు భీష్ముడు ఒక పితృభక్తి పరాయణుడు, త్యాగమూర్తి, భాతృప్రేమకు పరాకాష్ఠ, తల్లి ఆదేశాలకు కట్టుబడి, రాజుకాని రాజుగా, కౌరవులకు పక్కన ఉంటూ, ధర్మనిరతికి బద్ధుడై, మహాభారత సంగ్రామంలో త్రికాల రుద్రుడై భీకరయుద్ధం సలిపిన భీష్ముచరిత్ర చరితార్థం. భీష్మ ఏకాదశిరోజు ఆయనను స్మరించే వారికి పుణ్యప్రాప్తి జన్మధన్యం అవుతుంది. భారతంలో భీష్మ పర్వం ఒక పండుగ.

-యం.వి. రమణకుమారి

ఆధ్యాత్మికం

# ఆ పదవిలో నెగ్గగలమా ?

అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలూ ఉద్యోగాలూ అందుకుంటున్నా.. పై పదవులు చేపట్టాల్సి వచ్చినప్పుడు మాత్రం వెనకడుగు వేస్తుంటారు. ఇందుకు ఆ పదవిలో నెగ్గగలమా అన్న భయంతో పాటూ సమయాన్ని సమన్వయం చేసుకోలేమేమో అన్న సందేహమే కారణం అంటారు కెరియర్ నిపుణులు. ఈ ఇబ్బందుల్ని అధిగవించడానికి కొన్ని చిట్కాలు చెబుతున్నారు. అవేంటంటే...



**భయాన్ని వదిలేయాలి...** ఏ పని చేసినా ఏమవుతుందో? ఎలా చేయగలనో అన్న భయాన్ని వదిలేయాలి. ఉద్యోగపరంగా ఎదురైన సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించడంలో మెదడును చురుకుగా ఉంచుకోవాలి. సరైన సమయానికి నిర్ణయాలు తీసుకోగలగాలి. ఆలోచనల్లో స్పష్టత, చక్కటి ప్రణాళిక ఉంటే.. ఎంతటి పని అయినా సులువవుతుంది. ఇందుకోసం మీరున్న రంగం గురించీ, ఇందులో వచ్చే మార్పులూ, కొత్త సాంకేతికత.. మార్కెట్ ఒడుదొడుకులూ అన్నీ గమనించుకోండి. కావలసినంత సమాచారం మీ దగ్గర ఉంటే మీరు ప్రతి అడుగూ సరిగానే పడుతుంది.

**నాయకత్వ లక్షణాలు...** ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేయాలంటే మొదట కావాల్సిన అర్హతే నాయకత్వ లక్షణం కింది ఉద్యోగులను సమన్వయం చేస్తూ, పని పూర్తిచేయించాల్సిన బాధ్యత ఉండాలి. ఇందుకు అవసరమైన చొరవ మీ నుంచే మొదలవ్వాలి. ముందు ఎదుటి వారు చెప్పేది వినే ఓపిక కావాలి. మీరు చెప్పాలనుకున్నది స్థిరంగా చెప్పే స్థైర్యమూ ఉండాలి. ఇవన్నీ మీకు పరిస్థితులపై పట్టుని కల్పిస్తాయి. నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.

**సమయం మీ చేతుల్లో...** మహిళలు కుటుంబ బంధాలూ, ఆఫీసు పని ఒత్తిళ్లలో నలిగిపోతుంటారు. రెండింటికీ న్యాయం చేయాలని తహతహలాడుతూ ఆందోళనకు గురవుతుంటారు. తీరా.. అవకాశాలు దక్కినప్పుడు వెనక్కి తగ్గుతుంటారు. మీరలా చేయొద్దు. కుటుంబ, ఆఫీసు బాధ్యతల్ని విడివిడిగానే చూడండి. దేని సమయాన్ని దానికే కేటాయించు కోండి. కెరియర్‌లో ఎదగాలన్న ఆలోచన ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల సహకారం తీసుకోవడానికీ, తోడుగా నిలబడతామనే హామీని పొందడానికీ వెనుకాడొద్దు. ఆపై ఎవరి పనులు వారు చేసుకునేలా.. బాధ్యతల్ని పంచండి. అప్పుడే మీకు సమయం చిక్కుతుంది. వచ్చిన అవకాశాల్ని సమర్థంగా ఉపయోగించుకోగలుగుతారు. ❑

## వరల్డ్ కప్ టైంలో ఆ తప్పు రిపీట్ చేయొద్దు

### మాజీ లెజెండ్ గవాస్కర్ వార్నింగ్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో వన్డే వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో బిసిసిఐకి మాజీ లెజెండ్ వార్నింగ్ ఇచ్చాడు. గత వన్డే వరల్డ్‌కప్‌లో చేసిన పొరపాటు ఈ సారి చేయొద్దని గట్టిగానే చెప్పాడు. గత వరల్డ్ కప్ టైంలో అనవసర గణాంకాలు చూసి సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వారికి చోటిస్తే జరిగిన నష్టం గుర్తు చేసుకోవాలన్నాడు. ఈ వ్యాఖ్యలు చేసింది మరెవరో కాదు. టీమిండియా మాజీ లెజెండ్ సునీల్ గవాస్కర్. ఏ జట్టు అయినా వరల్డ్ కప్ వంటి టోర్నీలో రాణించాలంటే సెలక్షన్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సరైన జట్టును ఎంపిక చేయకపోతే అది జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుంది.



ఇదే విషయంపై మాట్లాడిన గవాస్కర్. మన మీడియా వాళ్లు వెళ్లి విదేశీ నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోతే చాలు. వాళ్లు తమ తమ దేశాలకు అనుకూలంగానే అభిప్రాయాలు చెప్తారు. చివరి వన్డే వరల్డ్ కప్‌లో అదే జరిగింది కదా. ఆ యేడాది ఐపిఎల్‌లో ఆడాడని కొత్త కుర్రాడి పేరును విదేశీ నిపుణులు గట్టిగా పుష్ చేశారు. చివరకు సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వాడిని ఎంపిక చేశారు. అతను కూడా ఆడింది తక్కువే అని గవాస్కర్ చెప్పాడు. భారత జట్టుకు ఆడగలిగే సత్తా లేని ఆటగాళ్ల గురించి మరీ ఎక్కువగా పదే పదే చూపించడం వల్ల కలిగే లాభం ఉండదని, సదరు ఆటగాడి వల్ల నిజంగా విలువైన ఆటగాడి అవకాశాలు దెబ్బతింటాయని అన్నాడు. గవాస్కర్ ఎవరి పేరూ చెప్పకపోయినా అతను ఎవరి గురించి అన్నాడో అందరికీ అర్థమైపోయింది.

గత వన్డే వరల్డ్‌కప్‌లో నాలుగు స్థానంలో అంబటిరాయుడును ఆడించాలని టీం మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. దాదాపు ఏడాది పాటు అతన్ని ఆ స్థానంలో ఆడించింది కూడా. కానీ చివర్లో జట్టును ప్రకటించినప్పుడు అతనికి అవకాశం దక్కలేదు. ఐపిఎల్‌లో ఫర్వాలేదనిపించిన విజయ్ శంకర్‌ను ఎంపి చేశారు. అతనో 3డి ప్లేయర్ అంటూ సెలెక్టర్లు కామెండ్ చేయడం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది. ఆల్‌రౌండర్ అయిన అతను భారత్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో కేవలం 58 పరుగులు చేసి రెండంటే రెండు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత కాలికి గాయం అవడంతో ఇక ఏ మ్యాచ్ ఆడలేదు. ఇప్పుడు కూడా సెటెక్టర్లు అలాంటి పొరపాటే చేస్తే జట్టుకు తీవ్రమైన నష్టం తప్పదని సునీల్ గవాస్కర్ గుర్తుచేశాడు.




### అత్యుత్తమ టీ20 జట్టుని ప్రకటించిన ఐసిసి

## భారత్ నుంచి ముగ్గురి ఎంపిక

**దుబాయ్:** గతేడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బెస్ట్ ఎలెవన్‌ను ఎంపిక చేసింది. 2022లో బ్యాట్, బంతితోపాటు ఆల్‌రౌండర్ ప్రదర్శన కనబరిచిన బెస్ట్ ప్లేయర్‌లకు ఈ టీమ్‌లో అవకాశం ఇచ్చింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు ఆటగాళ్లు ఈ అత్యుత్తమ జట్టులో చోటు దక్కించుకున్నారు. విశ్వవిజేతగా నిలిచిన ఇంగ్లండ్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఎంపికవగా రన్నరప్ పాకిస్థాన్ నుంచి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపికయ్యారు. శ్రీలంక, న్యూజిలాండ్, జింబాబ్వే, ఐర్లాండ్‌ల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది దారుణంగా విఫలమైన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఈ జట్టులో చోటు దక్కలేదు. భారత్ నుంచి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈజట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆసియాకప్ 2022తో పాటు టీ20 ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి పరుగుల మోత మోగించిన విషయం తెలిసిందే. ఆసియాకప్‌లో అయిదు ఇన్నింగ్స్‌ల్లో 276 పరుగులు చేసిన విరాట్ కోహ్లి సెంచరీలనిరీక్షణకు కూడా తెరదించాడు. ఇక టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై 82 నాటౌట్‌తో అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ మొత్తం 296 పరుగులతో హయ్యెస్ట్ రన్నర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగుహాఫ్ సెంచరీలున్నాయి. గతేడాది టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. నెంబర్ టీ20 బ్యాటర్‌గా నిలిచాడు. అసాధారణ బ్యాటింగ్‌తో ఒకే క్యాలండర్ ఇయర్‌లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 1164 రన్స్‌తో గతేడాది అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇందులో 2 సెంచరీలతో పాటు 9 హాఫ్ సెంచరీలున్నాయి. స్ట్రైక్‌రేట్ 187.43గా ఉండటం విశేషం. టీ20 ప్రపంచకప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. 189.68 స్ట్రైక్‌రేట్‌తో 239 రన్స్ చేశాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించి పునరాగమనం చేసిన హార్దిక్ పాండ్యా దుమ్మురేపాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటాడు. గతేడాది 607 పరుగులు చేయడంతో పాటు 20 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి ఆడిన అసాధారణ ఇన్నింగ్స్‌కు మరో ఎండ్‌లో పాండ్యానే సహకారం అందించాడు. ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో 33 బంతుల్లో 63 పరుగులు చేసాడు. కానీ భారత్‌కు అనుకూల ఫలితం దక్కలేదు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో ఎంపిక చేసిన జట్టులో ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ కెప్టెన్ కమ్ ఓపెనర్, వికెట్‌కీపర్‌గా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. మరో ఓపెనర్‌గా పాక్ ప్లేయర్ మహమ్మద్ రిజ్వాన్ ఎంపికవ్వగా 3,4 స్థానాలను కోహ్లి, సూర్య కైవసం చేసుకున్నారు. న్యూజిలాండ్ విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ ఫిలిప్స్ అయిదో స్థానంలో ఎంపికవ్వగా జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా ఆరో స్థానంలో చోటు దక్కించుకున్నాడు. ఏడో స్థానంలో హార్దిక్ పాండ్యా, 8వ స్థానంలో సామ్‌కరణ్ పేస్ ఆల్‌రౌండర్లుగా ఎంపికయ్యారు. 9వ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా, హారీస్‌రౌఫ్, జోష్ లిటిల్‌లు ప్రధాన పేసర్లుగా చోటు దక్కించుకున్నారు. జోస్ బట్లర్, మహమ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, గ్లేన్ ఫిలిప్స్, సికిందర్‌రాజా, హార్దిక్ పాండ్యా, సామ్‌కరన్, వానిందు హసరంగా, హారీస్ రౌఫ్, జోష్ లిటిల్‌లు ఉన్నారు.

## మేరీకోమ్ కమిటీకే రెజ్లింగ్ సమాఖ్య బాధ్యతలు



**న్యూఢిల్లీ:** మహిళా రెజ్లర్లపై వేధింపుల ఆరోపణల విషయంలో కీలక నిర్ణయం వెలువడింది. లైంగిక వేధింపుల ఆరోపణలను నిగ్గు తేల్చేందుకు కేంద్రం పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రముఖ బాక్సర్, రాజ్యసభ మాజీ సభ్యురాలు మేరికోమ్ నేతృత్వంలో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఇకనుంచి నెల రోజుల భారత రెజ్లింగ్ సమాఖ్య రోజువారి వ్యవహారాలను ఈ కమిటీ చూసుకుంటుంది. అధ్యక్షుడితో పాటు సమాఖ్యపై వివిధ ఆరోపణలు చేస్తూ దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 3రోజుల పాటు ధర్నా చేయడం సంచలనంగా మారింది. క్రీడల మంత్రితో జరిపిన చర్చల అనంతరం రెజ్లర్లు ఆందోళన విరమించారు. ఇదిలా ఉంటే భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్వహించతలపెట్టిన అత్యవసర సర్వసభ్య మండలి సమావేశం రద్దయింది. విచారణ ముగిసేంతవరకు సమాఖ్య కార్యకలాపాలను కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ నిషేధించిన సంగతి తెలిసిందే. విచారణ ముగిసేంతవరకు ఈ వ్యవహారాలకు దూరంగా ఉండాలని భూషణ్‌ను ఆదేశించింది. కానీ యూపిలోని నందిని నగర్‌లో రెజ్లింగ్ పోటీలకు అతను హాజరు కావడం గమనార్హం. ఇదిలా ఉంటే ఈ ఆరోపణలపై దర్యాప్తుజరిపేందుకు భారతఒలింపిక్ అసోసియేషన్ ఏడుగురు సభ్యులతో ఇదివరకే కమిటీని ఏర్పాటు చేసింది.ఇందులో మేరీకోమ్‌తో పాటు డోలిబెనర్జీ, అలక్ నంద, అశోక్, యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## రిషబ్ పంత్ కోలుకోవాలని క్రికెటర్ల పూజలు



**ఉజ్జయిని:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీమిండియా క్రికెటర్ రిషబ్‌పంత్ కోసం తోటి ఆటగాళ్లు సూర్యకుమార్‌యాదవ్, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ పూజలు చేశారు. పంత్ త్వరగా కోలుకోవాలని మధ్యప్రదేశ్‌లోని ప్రఖ్యాత ఉజ్జయిని ఆలయంలో వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యూజిలాండ్‌తో మూడో వన్డే నిమిత్తం టీమిండియా జట్టు మధ్యప్రదేశ్ చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుఝామున సూర్యకుమార్, కుల్‌దీప్, సుందర్‌తో పాటు భారత క్రికెట్ జట్టు స్టాఫ్ ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. పరమశివుడికి భస్మా హారతి సమర్పించారు.

ఈ సందర్భంగా సూర్యకుమార్ మాట్లాడుతూ రిషబ్‌పంత్ త్వరగా కోలుకోవాలని మేం ఆ భగవంతుడిని ప్రార్థించాం. అతడు జట్టులోకి తిరిగిరావడం టీమిండియాకు చాలా ముఖ్యం అని తెలిపారు. ఇక న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను ఇప్పటికే తాము గెలుచుకున్నామని, మూడో వన్డేలో గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని ఆశిస్తున్నట్లు స్కై చెప్పాడు. ఇండోర్ వేదికగా భారత్, కివీస్ మధ్య మంగళవారం చివరి వన్డే జరగనుంది. గతేడాది డిసెంబరు 30న రిషబ్‌పంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడు.



## సచిన్, కోహ్లి ఎవరు గొప్ప?

### 'యార్కర్'లా కపిల్‌దేవ్ స్పందన

**న్యూఢిల్లీ:** బ్రాడ్‌మన్, సచిన్‌లలో ఎవరు గొప్ప బ్యాట్స్‌మన్? దశాబ్దం కిందటి వరకు ఎక్కువగా వినిపించిన ప్రశ్న ఇది. సచిన్, కోహ్లిలలో ఎవరు బెస్ట్ బ్యాటర్? ఇది ఇప్పుడు తరచూ ఎదురవుతున్న ప్రశ్న. గల్ఫ్ న్యూస్‌తో ఇంటర్వ్యూ సందర్భంగా టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్‌కు ఇదే ప్రశ్న ఎదురైంది. అసలే యార్కర్లు సంధించిన వెటరన్ కదా టిపికల్ కపిల్ నుంచి సమాధానం కూడా యార్కర్‌లానే వచ్చింది. మీరు ఒకరు లేదా ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేయలేరు. 11 మంది కలిస్తేనే జట్టు. అందుకే ఒక్క ఆటగాడి గురించే ప్రత్యేకంగా చెప్పలేం. నాకు సొంతంగా ఇష్టాలు, అయిష్టాలు ఉండవచ్చు. ప్రతి తరం మెరుగవుతూనే ఉంటుంది. మా కాలంలో సునీల్ గవాస్కర్, తర్వాత రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, వీరేందర్ సెహ్వాగ్. ప్రస్తుత తరంలో రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి ఉన్నారు. తర్వాతి తరంలో మనం మరింత మంది అత్యుత్తమ ఆటగాళ్లను చూస్తాం. వారి నుంచి మంచి ప్రదర్శనను వీక్షిస్తాం అని ఈ క్రికెట్ లెజెండ్ చెప్పుకొచ్చారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 23:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,876.01 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 319.90 పాయింట్లు పుంజుకొని 60,941.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా చివరికి 90.90 పాయింట్లు పెరిగి 18,118.55 పాయింట్ల వద్ద ముగిసింది. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐసిఐసిఐబ్యాంకు త్రైమాసిక ఫలితాలు కూడా అంచనాలకు అనుగుణంగా ఉండడంతో కంపెనీ షేరు సోమవారం ఉదయం ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి 0.15శాతం పుంజుకొని రూ.872.05 వద్ద నిలిచింది. ఎస్ బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో 12శాతానికిపైగా నష్టపోయింది. చివరికి 8.10 శాతం క్షీణించి రూ.18.15 వద్ద నిలిచింది. ఇటీవల ప్రకటించిన పర్సిస్టెంట్ సిస్టమ్స్ ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంతో ఈ షేరు సోమవారం ర్యాలీ చేసింది. గత మూడు రోజుల్లో 15శాతానికి పైగా పెరిగి 9 నెలల గరిష్టానికి చేరింది.



## సహారా చీఫ్ సహా 22 మందిపై మరో కేసు!

**ముంబై, జనవరి 23:** సహారా కంపెనీలో జరిగిన కుంభకోణం చాలా మంది జీవితాల్లో చీకటిని నింపింది. అది జరిగి యేళ్లు గడుస్తున్నా, ప్రజలు వాటి నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. మరి కొందరైతే ప్రాణహానితో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సహారా ఇండియా కంపెనీ చీఫ్ సుబ్రతా రాయ్ ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు మరిన్ని ఇబ్బందులు పెరుగుతున్నాయి. గతంలో సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు సెబి నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా రూ.6.48 కోట్లను డిపాజిట్ చేయాలని అందులో ఆదేశించింది. దీనిని మరువక ముందే కంపెనీ యాజమాన్యంతో పాటు 22 మందిపై తాజాగా మరో కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సుబ్రతా రాయ్‌తో సహా 22 మందిపై ఒక మహిళ కేసు నమోదు చేసింది. ఆర్తీ అగర్వాల్ రాయ్ అనే మహిళ విజయ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈమె గతంలో కంపెనీ సీనియర్ మోటివేటర్‌గా సహారా గ్రూప్‌లో పనిచేసింది. ఆ సమయంలో మొత్తం 2.5 కోట్ల రూపాయను డిపాజిట్ చేయించింది. సహారా స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసిన ఈ డబ్బు తిరిగి రాకపోవడంతో ఆర్తి యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేసింది. తెలిసిన వారు, కుటుంబ సభ్యులను సహారాలో పెట్టుబడులు పెట్టేలా ఆర్తీ అప్పట్లో ఒప్పించింది. పిల్లల చదువులు, కూతురి పెళ్లి, సొంతింటి కల అంటూ అనేక చిన్నచిన్న లక్ష్యాల కోసం ఇందులో పొదుపు చేసిన డబ్బు తిరిగి రాకపోవడంతో ఇన్వెస్ట్ చేసిన వారు ఆర్తీ కుటుంబంపై బెదిరింపులకు దిగారు. తమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించాలంటూ వారు ఆమెపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో కుటుంబానికి బెదిరింపులు పెరిగాయి. తనకు ప్రాణహాని ఉందంటూ సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు కంపెనీ యజమాని సహా 22 మందిపై 13 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.




## రికార్డు సృష్టించిన విస్తారా ఎయిర్‌వేస్

**ముంబై, జనవరి 23:** విస్తారా తన వ్యాపార ప్రస్థానాన్ని భారత దేశంలో ప్రారంభించిన తర్వాత సోమవారం అతిపెద్ద ప్రకటన చేసింది. డిజిసిఎ గణాంకాల ప్రకారం అక్టోబరు–డిసెంబర్ త్రైమాసికంలో విస్తారా 33.06 లక్షల మంది ప్రయాణికులతో 9.2శాతం మార్కెట్ వాటాను సంపాదించింది. అలా కంపెనీ తన బిలియన్ డాలర్ల ఆదాయ మార్కును అధిగమించింది. దీంతో కంపెనీ తన ప్రస్థానం మొదలుపెట్టిన తర్వాత డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో లాభాలను ఆర్జించింది. గణనీయమైన నెట్‌వర్క్, ఫ్లీట్ విస్తరణతో పాటు గత కొన్ని నెలలుగా స్థిరమైన వృద్ధితో సంస్థ ముందుకు సాగుతోందని సిఇఒ వినోద్ కన్నన్ తెలిపారు. ఆర్థిక పనితీరు పరంగా 2022 విస్తారాకు అద్భుతమైన సంవత్సరమని ఆయన తెలిపారు. విస్తారా తన అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను 2022లో 180శాతానికి పైగా పెంచుకుంది. కొత్త అంతర్జాతీయ, దేశీయ రూట్లలో సేవలను విస్తరించి నెట్‌వర్క్‌ను మరింతగా పెంచుకుంది. తొలిసారి లాభాలను నమోదు చేసిన కంపెనీ రానున్న కాలానికి మరిన్ని పెద్ద గోల్స్ పెట్టుకుంది. ప్రస్తుం ఈ విజయంతో కంపెనీ తన తర్వాత ఫేజ్ గ్రోత్ జర్నీని ప్రారంభిస్తుందని కంపెనీ భావిస్తోంది. అయితే మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలను సాధించామని వెల్లడించిన విస్తారా, ఎంత లాభాన్ని ఆర్జించిందనే సంఖ్యలను మాత్రం విడుదల చేయలేదు. ఈ ఫలితాలు మార్కెట్‌వర్గాల్లో సంతోషాన్ని నింపుతున్నాయి.



## 15వేల కోట్ల ఎఫ్‌పిఐ నిధులు వెనక్కి

**ముంబై, జనవరి 23:** ప్రస్తుత నెలలో విదేశీ పెట్టుబడిదారులు ఇప్పటి వరకూ రూ.15,236 కోట్ల విలువైన నిధులను భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. చైనా మార్కెట్లలో సానుకూల పరిణామాలు చోటు చేసుకోవడం, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లనుందనే సంకేతాల మధ్య విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు నిధులను వెనక్కి తీసుకున్నారు. అయితే గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో తిరిగి నిధులను పెట్టుబడిగా పెట్టడం కొంత ఊరట నిచ్చే అంశం. గత నెలలో ఎఫ్‌పిఐలు రూ.11,119 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెలలో అమ్మకాలు ఉన్నప్పటికీ అంతకు ముందు నవంబర్ నెలలో వెనక్కి వెళ్లిన రూ.36 వేల కోట్లతో పోలిస్తే



నిధుల ఉపసంహరణ తగ్గిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, అంతర్జాతీయంగా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచడం, ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, సరఫరా సమస్యల కారణంగా 2022లో భారత ఈక్విటీల నుంచి ఎఫ్‌పిఐలు రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను ఉపసంహరించుకున్నారు.

## హ్యుండాయ్ నుంచి కొత్త వెర్షన్ 'ఆరా'

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశీయ రెండవ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన కాంపాక్ట్ సెడాన్ మోడల్ 'ఆరా' సరికొత్త వెర్షన్‌ను సోమవారం మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభం ధర రూ.6.29 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. అప్‌డెట్ వెర్షన్ కారులో కంపెనీ 30కిపైగా భద్రతా ఫీచర్లను అమర్చామని చెబుతోంది. అందులో స్టాండర్డ్‌గా నాలుగు ఎయిర్‌బ్యాగులు ఉంటాయని, వినియోగదారులు అవసరమనుకుంటే 6 ఎయిర్ బ్యాగులను అమర్చుకోవచ్చని కంపెనీ తెలిపింది. ఈ బడ్జెట్ ధరలో ఇతర కార్ల కంటే అత్యంత మెరుగైన సామర్థ్యాన్ని ఆరా మోడల్ కలిగి ఉంది. ఇది పెట్రోల్‌తో పాటు సిఎన్‌జి ట్రిమ్‌లలో అందుబాటులో ఉంది. ఇదివరకు ఉన్న డీజిల్ వేరియంట్లను నిలిపివేస్తున్నట్లు కూడా సంస్థ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో సెడాన్ విభాగంలో ఆరా మోడల్‌కు మారుతీ సుజుకి డిజైర్, హోండా అమేజ్, టాటా టిగోర్‌లు పోటీనిస్తున్నాయి. హ్యుండాయ్ ఆరా 2023 వెర్షన్ కావాలనుకుంటే వినియోగదారులు రూ.11వేలు చెల్లించి ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని, ఇందులో ఐదు వేరియంట్లు అందుబాటులో ఉన్నట్లు కంపెనీ వివరించింది. కొత్త వెర్షన్‌లో కారు ముందు భాగాన్ని రీడిజైన్, ఫ్రంట్ బంపర్ డిజైన్ అప్‌డేట్ చేశారు. భద్రతాపరంగా టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్‌మెంట్, హిల్‌స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఆటోమెటిక్ హెడ్‌ల్యాంప్‌లను అందించినట్లు కంపెనీ పేర్కొంది.



## వాణిజ్యం

### చైనాకు ఆపిల్ ఝలక్!

**చైనా, జనవరి 23:** దిగ్గజ మొబైల్స్, తయారీ సంస్థ ఆపిల్, చైనాకు గుడ్‌బై చెప్పనుందా? ఐఫోన్స్ తయారీ హబ్‌గా భారత్‌వైపు చూస్తోందా అంటే అవుననే అంటున్నారు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్. ప్రస్తుతం దేశంలో ఆపిల్ ఉత్పత్తుల తయారీ 5–7శాతంగా ఉంది. దీన్ని 25 శాతానికి పెంచాలని అనుకుంటోంది ఆపిల్ కంపెనీ. సోమవారం జరిగిన వాణిజ్య సదస్సులో ఈ విషయాన్ని వెల్లడించారు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్. పోటీ ప్రపంచంలో తయారీ రంగానికి భారత్ గమ్యస్థానమన్నారు పీయూష్. కాలిఫోర్నియాకు చెందిన ఆపిల్ 2017లో విస్ట్రాన్ ద్వారా, ఆ తర్వాత ఫాక్స్‌కాన్‌తో కలిసి దేశంలో ఐఫోన్స్‌ను తయారు చేస్తోంది. ఇటీవలే దేశీయంగా తయారైన 14 సిరీస్ ఐఫోన్స్‌కు విడుదల చేసింది. ఇన్నాళ్లు ఆపిల్ సంస్థకు అతిపెద్దతయారీ కేంద్రంగా ఉంది చైనా. అయితే కరోనా విజృంభణ, ఆంక్షలు, లాక్‌డౌన్స్ బీజింగ్– వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు వంటి కారణాలతో చైనాకు గుడ్‌బై చెప్పాలకుంటోంది ఆపిల్ సంస్థ. 2025 నాటికి చైనా వెలుపల 25శాతం ఉత్పత్తులను తయారుచేయాలని ఆపిల్ సంస్థ నిర్ణయించుకున్నట్లు ఆర్థిక విశేషకులు జెపి మోర్గాన్ వెల్లడించారు. ప్రస్తుతం ఇది 5శాతంగా ఉంది.

### 47% తగ్గిన ఫిన్‌టెక్ స్టార్టప్‌ల పెట్టుబడులు

**ముంబై, జనవరి 23:** భారత్‌లోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు 2022లో మొత్తం రూ.45.75 వేల కోట్లు అంటే 5.65 బిలియన్ డాలర్లు సేకరించాయి. ఇది 2021తో పోలిస్తే నిధులు 47శాతం పడిపోయాయి. సంఖ్యాపరంగా గతేడాది మొత్తం 390 ఒప్పందాలు జరగ్గా, అంతకుముందు యేడాది కంటే 29శాతం క్షీణించాయి. ప్రముఖ మార్కెట్ పరిశోధన సంస్థ ట్రాక్షన్ తాజా నివేదిక ప్రకారం, ఇప్పటి వరకు దేశంలో 9,154 ఫిన్‌టెక్ కంపెనీలు ఉండగా, ఇది గత రెండేళ్ల కాలంలో రూ.1.34 లక్షల కోట్ల విలువైన నిధులను సేకరించాయి. అలాగే ఫిన్‌టెక్ రంగంలో మొత్తం 36 కంపెనీలు ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చాయి. గతేడాది క్షీణతకు ప్రధానంగా చివరి దశలో నిధుల సేకరణ తగ్గిపోవడమే కారణమని నివేదిక తెలిపింది. 2021లో చివరి దశలో 67.21 వేల కోట్ల రూపాయలు రాగా, గతేడాది ఏకంగా 56 శాతం పడిపోయి రూ.29,96 వేల కోట్లు మాత్రమే వచ్చాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.